తెలంగాణ రాష్ట్ర విద్యామండలి

ఇంటర్మీడియట్

**ప్రథమ సంవత్సరం**

# ప్రాథమిక అభ్యసన దీపిక

## (Basic Learning Material)

విద్యా సంవత్సరం: 2021-2022

# చరిత్ర



తెలంగాణ రాష్ట్ర విద్యామండలి
ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం

# చరిత్ర

## మొదటి సంవత్సరం

(తెలుగు మీడియం)

## ప్రాథమిక అభ్యసన దీపిక
## (BASIC LEARNING MATERIAL)

విద్యా సంవత్సరం
**2021-2022**

## Coordinating Committee


**Sri Syed Omer Jaleel, IAS**
Commissioner, Intermediate Education &
Secretary, Telangana State Board of Intermediate Education
Hyderabad

**Dr. Md. Abdul Khaliq**
Controller of Examinations
Telangana State Board of Intermediate Education


## Educational Research and Training Wing


**Ramana Rao Vudithyala**
Reader

**Mahendar Kumar Taduri**
Assistant Professor

**Vasundhara Devi Kanjarla**
Assistant Professor


## Learning Material Contributors


**Gudipati Lakshmaiah**
M.A., M.Phil., B.Ed., (Ph.D)
JL in History, Govt. Jr. College,
Neruducherla, Suryapet Dist.

**B. Vijaya Nirmala**
M.A., (M.Phil.)
JL in History, Govt. Jr. College,
Hanumakonda, Hanumakonda Dist.

**Maddemadugu Saidulu**
M.A., B.Ed., SLET (Ph.D)
JL in History, Govt. Jr. College,
Suryapet, Suryapet Dist.

**P. Anand Kumar**
M.A., B.Ed., (Ph.D)
JL in History, S.V.G.R. Govt. Jr. College,
Ramachandrapuram, Sangareddy Dist.

# ప్రవేశిక

సమస్త ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తూ ఉన్న కరోనా మహమ్మారి మన జీవితంలోని ప్రతి రంగాన్ని ప్రభావితం చేసింది. విద్యారంగం కూడా దానికి అతీతమేమీ కాదు. భౌతికంగా తరగతులను పూర్తిగా నిర్వహించడానికి వీలుకాని పరిస్థితుల్లో, తెలంగాణా ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యాశాఖ దూరదర్శన్ పాఠాల ద్వారా విద్యను మారుమూల ప్రాంతాలకు సైతం అందించింది. కరోనా మహమ్మారి వల్ల తలెత్తిన ఈ సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యాశాఖ బోధనకూ మరియు పరీక్షలకూ కేవలం 70% సిలబస్ ను మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం ద్వారా విద్యార్థులపై పాఠ్యప్రణాళికా భారాన్ని తగ్గించింది. విద్యార్థుల సౌకర్యార్థం వార్షిక పరీక్షల ప్రశ్నాపత్రాలలో గణనీయంగా ఛాయిస్‌ను పెంచింది.

విద్యార్థులు పరీక్షల భయాన్ని, ఒత్తిడిని తట్టుకుని ఇంత తక్కువ సమయంలో వార్షిక పరీక్షలకు విజయవంతంగా ఎదుర్కోవడానికి తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా శాఖ "ప్రాథమిక అభ్యసన దీపిక" (Basic Learning Material) ను రూపొందించింది. ఇది విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనే ఒక కరదీపికగా పనిచేస్తుంది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఈ అభ్యసన దీపిక సమగ్రమైనది కాదు. అదెంత మాత్రమూ పాఠ్య పుస్తకానికి ప్రత్యామ్నాయం కాదు. నిజం చెప్పాలంటే ఇది విద్యార్థులు తమ వార్షిక పరీక్షలలో రాయాల్సిన సమాధానాలలోని అత్యావశ్యకమైన సోపానాలను అందించి వాటి ఆధారంగా తమ తమ సమాధానాలను మరింత మెరుగ్గా మార్చుకోవడానికి తోడ్పడుతుంది. మీరు మీ పాఠ్య పుస్తకాలను క్షుణ్ణంగా చదివిన తర్వాత ఈ అభ్యసన దీపికను చదివితే అప్పుడది పాఠ్య పుస్తకాల నుండి, ఉపాధ్యాయుల నుండి మీరు నేర్చుకున్న భావనలను, విషయాలను బలోపేతం చేయడంలో తోడ్పడుతుంది. అతి తక్కువ వ్యవధిలో ఈ అభ్యసన దీపికను మీ ముందుంచడంలో అహర్నిశలూ శ్రమించిన ERTW బృందాన్ని, విషయ నిపుణుల బృందాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

ఈ అభ్యసన దీపికను మరింత సుసంపన్నం చేయడంలోనూ, ఏ అంశంలోనైనా ఒక్క లోపం కూడా లేకుండా ఈ దీపికను తీర్చిదిద్దడంలోను విద్యావ్యవస్థతో ముడిపడివున్న అందరి నుండీ సూచనలను, సలహాలను కోరుకొంటున్నాను.

ఈ అభ్యసన దీపికల్ని మన వెబ్‌సైట్ www.tsbie.cgg.gov.in ద్వారా పొందవచ్చు.

**కమీషనర్ & సెక్రెటరీ**

ఇంటర్మీడియట్ విద్యాశాఖ, తెలంగాణ

# CONTENTS


| | | | |
|---|---|---|---|
| అధ్యాయం | - 1 | చరిత్ర - భౌగోళిక పరిస్థితులు | **1** |
| అధ్యాయం | - 2 | సింధూ నాగరికత - వేద సంస్కృతి | **4** |
| అధ్యాయం | - 3 | ప్రాచీన భారతదేశంలో సామాజిక మత సంస్కరణ ఉద్యమాలు | **9** |
| అధ్యాయం | - 4 | మౌర్య సామ్రాజ్యం - అవతరణ | **12** |
| అధ్యాయం | - 5 | గుప్తుల యుగం | **18** |
| అధ్యాయం | - 6 | రాజపుత్రుల యుగం | **24** |
| అధ్యాయం | - 7 | దక్షిణ భారతదేశ రాజ్యాలు | **27** |
| అధ్యాయం | - 8 | ఢిల్లీ సుల్తానుల యుగం | **31** |
| అధ్యాయం | - 9 | మొగలుల యుగం | **35** |
| అధ్యాయం | - 10 | మరాఠాల విజృంభణ ప్రాంతీయ రాజ్యాలు | **43** |
| అధ్యాయం | - 11 | యూరోపియన్ల రాక | **46** |
| అధ్యాయం | - 12 | బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాట్లు | **48** |
| అధ్యాయం | - 13 | భారతదేశంలో సాంఘిక, మత సంస్కరణోద్యమాలు | **53** |
| అధ్యాయం | - 14 | జాతీయ ఉద్యమం - తొలి దశ | **57** |
| అధ్యాయం | - 15 | జాతీయ ఉద్యమం - మలి దశ | **62** |

అధ్యాయం **1**

# చరిత్ర - భౌగోళిక పరిస్థితులు

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. చరిత్ర రచనాశాస్త్రం గురించి వ్రాయండి.**

జ. చరిత్ర రచన గురించి తెలిపే శాస్త్రమే రచనా శాస్త్రం. అంటే ఇది చారిత్రక ఆలోచనల చరిత్ర. చరిత్ర ఏ విధంగా రాయబడింది అనే విషయాన్ని ఇది తెలియచేస్తుంది. చరిత్రకారుడు ఆ విషయాన్ని ఎందుకు ఎన్నుకొన్నాడు అనే విషయం ఇందులో దాగి ఉంటుంది.

**2. చరిత్ర పరిధి గురించి వ్రాయండి.**

జ. క్రీ.శ. 18వ శతాబ్దం ప్రారంభం వరకు గల సంఘటనలను వివరించేందుకే చరిత్ర పరిమితమై ఉండేది. అయితే నేడు కాలం ప్రాంతాలను ఆధారంగా చేసుకొని మానవుని కార్యక్రమాలను అధ్యయనం చేయడం వల్ల చరిత్ర పరిధి విస్తృతమైంది. మానవ ఆవిర్భావం నుంచి నేటి దాకా దీని పరిధి విస్తరించి ఉంది.

**3. హిమాలయాలు గురించి వ్రాయండి.**

జ. హిమాలయ పర్వత శ్రేణి పశ్చిమాన ఆఫ్ఘనిస్తాన్ నుంచి తూర్పున మయన్మార్ (బర్మా) వరకు వ్యాపించి ఉంది. దాదాపు 2400 కి.మీ. పొడవు 300 కి.మీ. వెడల్పులో ఇవి ఉత్తరాన పెట్టని గోడవలె ఉన్నాయి. వీటి విస్తీర్ణం దాదాపు ఐదు లక్షల చదరపు కిలోమీటర్లు. ఎవరెస్టు లేదా గౌరీశంకర్ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శిఖరం.

**4. ఎపిగ్రఫి గురించి వివరించండి. శాసనాలు గురించి వ్రాయండి.**

జ. పురావస్తు ఆధారాల్లో అత్యంత విశ్వసనీయమైనవి మరియు ముఖ్యమైనవి శాసనాలు. ఇవి చరిత్రకు సంబంధించిన వాస్తవాలను అందిస్తాయి. శాసనాల అధ్యయనాన్ని ఎపిగ్రఫి అని అంటారు. శాసనాలను రాళ్లపైన, స్తంభాలపైన, భవనాల గోడలపై, దేవాలయ గోడల పైనా గమనించవచ్చు.

**5. "న్యుమిస్‌మాటిక్స్" (నాణేలు) గురించి వ్రాయండి.**

జ. చారిత్రక ఆధారాల్లో నాణేలు ముఖ్యమైనవి. నాణేలను అధ్యయనం చేసే శాస్త్రాన్ని "న్యూమిస్మాటిక్స్" అని అంటారు. నాణేలను సాధారణంగా బంగారు, వెండి, కంచు, మిశ్రమ లోహాలతో తయారు చేస్తారు. నాణేలపై అనేక రకాలైన బొమ్మలు, దేవతా ప్రతిమలు, రాజుల ప్రతిమలు, వారి పేర్లు, తేదీలను కూడా ముద్రించేవారు.

**6. జీవిత చరిత్రలు గురించి వ్రాయండి.**

జ. గురువుల, రాజుల జీవిత చరిత్రలను గురించి సాహిత్యం, మనకు ప్రాచీన కాలంలో చాలా కనిపిస్తుంది. వాటిలో ముఖ్యమైనవి అశ్వఘోషుడు రచించిన "బుద్ధ చరితం", బాణభట్టు రచించిన "హర్ష చరితం", ముంజరాజు రచించిన "గౌడవహో".

**7. "భారత పురావస్తుశాఖ" గురించి వ్రాయండి.**

జ. భారతదేశంలో పురావస్తు పరిశోధనకు, జాతీయ స్మారక భవనాల పరిరక్షణకు, సంరక్షణకు భారత పురావస్తు శాఖ (ASI) బాధ్యత వహిస్తుంది. దీన్ని 1861లో అలెగ్జాండర్ కన్నింగ్‌హామ్ ఏర్పరిచాడు. ఆయనే ఈ సంస్థకు మొట్టమొదటి డైరక్టర్ జనరల్‌గా పనిచేశాడు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. చరిత్ర భౌగోళిక లక్షణాలను చర్చించండి?**

జ. చరిత్రకూ భూగోళ విజ్ఞానానికి అత్యంత సన్నిహిత సంబంధం ఉంది. ఒక దేశ చరిత్రను క్షుణ్ణంగా అర్థం చేసుకోవడానికి ఆ దేశ భౌగోళిక స్వరూపం తెలుసుకోవడం అవసరం. భారతదేశం భౌగోళిక వైవిధ్యం కలిగిన పురాతన భూభాగం. ఎన్నో నాగరికతలు, సామ్రాజ్యాలు ఈ భూభాగంలో ఏర్పడి అంతరించిపోయినప్పటికి, ఒక అవిచ్ఛిన్న సంస్కృతి నేటి వరకు కొనసాగుతూనే ఉంది. ప్రాచీన కాలంలో భారతదేశాన్ని 'భారతవర్షం'గా పిలిచేవారు.

1. **భౌగోళిక పరిస్థితులు:** భారత ఉపఖండానికి భౌగోళిక పరిస్థితులు సహజ రక్షణను కల్పిస్తున్నాయి. ఉత్తరాన హిమాలయ పర్వతశ్రేణి, తూర్పు వైపు బంగాళాఖాతం, దక్షిణం వైపు హిందూమహాసముద్రం, పడమటి వైపు అరేబియా సముద్రం సహజమైన ఎల్లలుగా ఉన్నాయి. దేశంలోని పర్వతాలు, మైదానాలు, పీఠభూములు, తీర ప్రాంతాలు దేశ చరిత్ర గతిని నిర్ణయించడంలో కీలక పాత్ర పోషించాయి.
2. **హిమాలయ పర్వతశ్రేణి:** హిమాలయ పర్వతశ్రేణి పశ్చిమాన ఆఫ్ఘనిస్తాన్ నుంచి తూర్పున మయన్మార్ (బర్మా) వరకు వ్యాపించి ఉంది. దాదాపు 2400 కి.మీ. పొడవు, 300 కి.మీ. ఎత్తులో ఇవి ఉత్తరాన పెట్టని గోడ వలే ఉన్నాయి. వీటి విస్తీర్ణం దాదాపు ఐదు లక్షల చదరపు కి.మీ. ఎవరెస్టు లేదా గౌరీశంకర్ ప్రపంచలోనే అత్యంత ఎత్తైన శిఖరం.
3. **పీఠభూములు:** దేశంలోని పీఠభూములను మాళ్వా, చోటానాగపూర్, దక్కన్ పీఠభూమికి మూడు వైపులా సముద్రం ఆవరించి ఉండటం వల్ల ఇది దీపకల్పంగా ఏర్పడింది.
4. **మైదానాలు:** మైదానాల్లో గంగా-సింధూ మైదానాలు ముఖ్యమైనవి. హిమాలయాలనుంచి ప్రవహించే జీవనదులు తీసుకొచ్చిన ఒండ్రుమట్టితో ఈ సారవంతమైన మైదానాలు ఏర్పడ్డాయి. సింధు, గంగ, వాటి ఉపనదుల పరీవాహక ప్రాంతాలు ఈ మైదానాల్లో అంతర్భాగాలు.

 **ముగింపు:** భరతుని భూమిగా, దేశ ప్రజలను భాతర సంతతిగా అభివర్ణించారు. భారతదేశాన్ని పురాణాల్లో జంబూద్వీపం అనేవారు. ఈ దేశానికి "ఇండియా" అనేది మరొక పేరు. సింధూ నది ప్రవహిస్తున్న దేశం కాబట్టి దీన్ని సింధూదేశంగా గ్రీకులు, పారశీకులు వ్యవహరించారు.

**2. ప్రాచీన భారతదేశ చరిత్ర పునర్నిర్మాణానికి పురావస్తు ఆధారాలు ఏవిధంగా దోహదపతాయో చర్చించండి?**

జ. ప్రాచీన కాలపు అవశేషాలను గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని పురాతత్త్వశాస్త్రం అని అంటారు. ఇది ప్రాచీన భారతదేశ చరిత్ర నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తోంది. తవ్వకాల అన్వేషణలో లభించిన శిథిలాలు, అవశేషాలు,

కట్టడాలు (వాస్తు), శిల్పాలు, చిత్రాలు, శాసనాలు, నాణేలు, మట్టి పాత్రలను పురావస్తు ఆధారాలుగా పేర్కొంటారు.

1. **భౌతిక అవశేషాలు:** భౌతిక అవశేషాలలో భాగంగా వివిధ రకాలైన మానవ, జంతు, అవశేషాలు, రాతి, ఎముక పరికరాలు, ఇనుము, మృణ్మయ పాత్రలు, భవన శిథిలాలు ఉంటాయి. సింధులోయ, నర్మదాలోయ, కృష్ణ, గోదావరి తీరప్రాంతాల్లో మధ్య భారతదేశంలోని జోహేల్‌పూర్, బళ్ళారి, చోటానాగపూర్, అస్సాం, పాండిచ్చేరి పరిసర ప్రాంతాల్లో వాటిని కనుక్కోగలినారు.
2. **కట్టడాలు:** భారతదేశ ప్రాచీన కాలం నుంచి వాస్తు సంపదకు పెట్టింది పేరు. దీన్ని హిందూ, బౌద్ధ, జైన, ఇండో–ఇస్లామిక్ ఆధునిక వాస్తుగా పేర్కొనవచ్చు. ఈ కట్టడాలు ప్రాచీన, మధ్య, ఆధునిక కాలాలకు సంబంధించినవి. ఉపయోగించిన విధానాన్ని బట్టి వాస్తును మతపరమైన, లౌకికమైన, వాసుగా కూడా గుర్తించవచ్చు.
3. **శిల్పాలు:** సింధులోయ నాగరికత కాలం నుంచి నేటి వరకు మనకు అనేక రకాలైన శిల్పాలు లభ్యమయ్యాయి. వీటిని వివిధ రకాలైన పదార్థాలతో తయారుచేశారు. శిల్పాల తయారీ విధానం, లక్షణాలు, అకాల పరిస్థితులను ప్రతిబింబిస్తాయి.
4. **మట్టిపాత్రలు:** మట్టి పాత్రలు కూడా తవ్వకాల్లో సింధులోయ నాగరికత నుంచి నేటివరకు లభ్యమౌతున్నాయి. వీటిని అనేక రకాల మట్టితో చేసినట్లు తెలుస్తున్నది. కాల్చని మట్టి పాత్రలతోపాటు కాల్చిన మట్టి పాత్రలు కూడా తవ్వకాల్లో లభించాయి. వీటిపై మెరుగులు పెట్టేవారు. కొన్ని రకాలైన మట్టిపాత్రలపై బొమ్మలను కూడా చిత్రించారు.
5. **చిత్రాలు:** మొదటి నుంచి భారతదేశంలో చిత్రకళ ప్రాముఖ్యతను సంతరించుకుంది. ప్రాక్ చరిత్రకు సంబంధించిన ప్రాక్ చారిత్రక చిత్రాలు, (Pre-Historic Paintings) మనకు లభించాయి. అలాగే క్రీ.పూ. రెండో శతాబ్దం నుంచి నేటి వరకు అనేక ప్రదేశాల్లో కుడ్య చిత్రాలు, లఘుచిత్రాలు, వస్త్రంపై చిత్రాలు మొదలైనవి లభ్యమయ్యాయి.

**3. చరిత్ర, దాని ప్రాముఖ్యతను గూర్చి రాయండి.**

జ. చరిత్ర సామాజిక శాస్త్రాలకు తల్లి లాంటిది. చరిత్ర అంటే రాజ్యాలు, రాజవంశాలకు చెందిన సంఘటనలు, తేదీల వర్ణన మాత్రమేకాదు. అంతకన్నా సమాజం, మానవ పరిణామ గ్రమాన్ని తీర్చిదిద్దిన అన్నీ అంశాలను సమగ్రంగా వివరించేదే చరిత్ర. దీని అధ్యయనం అంటే లక్షల సంవత్సరాల మానవుల గత చిహ్నాలను తెలుసుకోవడమే. ప్రజలు ఎక్కడ, ఎప్పుడు, ఏవిధంగా తమ సంస్కృతులను అభివృద్ధి పరచుకున్నారనే విషయాన్ని చరిత్ర తెలియచేస్తుంది. అనేక కారణాల దృష్ట్యా చరిత్ర అధ్యయనం అనేది ప్రాముఖ్యత కలిగిన అంశంగా చెప్పవచ్చు. ప్రస్తుత మన సాంస్కృతిక మూలాలను చరిత్ర తెలియచేస్తుంది. ఆలోచించడం, అర్థం చేసుకోవడం, పరిశోధనా వైఖరిని అలవరుచుకోవడం లాంటి జీవన నైపుణ్యాలను చరిత్ర మనకు అందిస్తుంది.

హిస్టరీ (చరిత్ర) అనే పదం 'హిస్టోరియా' అనే గ్రీకు పదం నుంచి పుట్టింది. హిస్టోరియా అంటే పరిశోధించడం, అన్వేషించడం (సత్యాన్ని వెలికితీసేందుకు చేపట్టే విచారణ) అని అర్థం. చరిత్రకు సంబంధించి అందరికీ ఆమోదయోగ్యమైన నిర్వచనం ఇంతవరకు లేదు. చరిత్రకారులు వివిధ కోణాల్లో చరిత్రను నిర్వచించారు. కాలక్రమంలో ప్రసిద్ధ చరిత్రకారులు చరిత్ర గురించి చెప్పిన కొన్ని నిర్వచనాలను మనం గమనించవచ్చు. చరిత్ర పితామహుడైన హెరోడోటస్ (క్రీపూ 483–430) – "గతంలో మానవుడు పొందిన వైఫల్యాలను గురించి కాకుండా మానవుడి వివిధ చర్యలను తెలిపేదే చరిత్ర" అని పేర్కొన్నాడు. "కోరికలు, ఆశలు నెరవేర్చుకొనే క్రమంలో మానవులు చేసే కార్యకలాపాలే చరిత్ర" అని కారల్‌మార్క్స్ పేర్కొన్నాడు.

*****

అధ్యాయం **2**

# సింధూ నాగరికత - వేద సంస్కృతి

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. మహాస్నానవాటిక గురించి వ్రాయండి.**

జ. మొహంజోదారోలోని నిర్మాణాల్లో 'మహాస్నానవాటిక' ప్రధానమైంది. ఇది కోటలోపల ఉంది. ఇది గొప్ప నిర్మాణ కౌశల్యానికి నిదర్శనం. ఇది 11.88 × 7.01 మీటర్ల పొడవు, వెడల్పులను 2.4 మీటర్ల లోతును కలిగి ఉంది. కొలనుకు చుట్టూ మెట్ల మార్గం ఉంది. స్నానవాటిక అడుగు భాగం కాల్చిన ఇటుకలతో నిర్మించబడింది.

**2. సింధూ-ముద్రికలు గురించి వ్రాయండి.**

జ. సింధూ ప్రజలు వివిధ రకాలైన ముద్రికలను వాడేవారు. సుమారు రెండు వేల ముద్రికలు వివిధ ప్రాంతాల్లో తవ్వకాల్లో లభించాయి. ఇవి చతురస్రాకారంలో ఉన్న ఈ ముద్రికల పైన వివిధ రకాల జంతువుల బొమ్మలతో పాటు హరప్పా లిపి గుర్తులు కూడా ఉన్నాయి. కొమ్ములున్న శిరోవేష్ఠనం ధరించిన పురుష దేవత ఉన్న ఒక ముద్రిక ప్రధానమైంది. ఏనుగు, పులి, ఖడ్గమృగం, గేదె అనే నాలుగు జంతువులు చుట్టూ కలిగిఉంది.

**3. శాసనాలు గురించి వ్రాయండి.**

జ. శాసన ఆధారాలు చరిత్ర నిర్మాణానికి ప్రధానమైన ఆధారాలు. భారతీయ రాజులు, మతాధికారులు, ముఖ్యమైన వారికి భూములు, ధనం కానుకలుగా ఇచ్చారు. వీరు ఈ విషయాలను రాయి, రాగి రేకుల మీద చెక్కించారు. అవి ప్రాచీన చరిత్రకు ముఖ్యమైన ఆధారాలు.

**4. సభ, సమితి గురించి వ్రాయండి.**

జ. వేదకాలం నాటి ఆర్యులు రాజ్యాలవలె కాకుండా తెగలుగా ఏర్పడ్డారు. తెగ నాయకుణ్ణి 'రాజన్' అని పిలిచేవారు. రాజు స్వేచ్ఛను సభ, సమితి అనే ప్రజాసభలు అడ్డుకొనేవి. ఈ రెండు సభలు ప్రజాపాలనా బాధ్యతను స్వీకరించాయి. సభల అనుమతి లేకుండా రాజన్ అధికారాన్ని స్వీకరించే వీలులేదు. సభలో తెగలోని ఉన్నత వర్గాల వారు సభ్యులుకాగా, సమితిలో సామాన్య ప్రజలు సభ్యులుగా ఉండేవారు.

**5. కుల వ్యవస్థ గురించి వ్రాయండి.**

జ. మలివేద కాలంలో కుల వ్యవస్థ పటిష్టమైంది. సమాజం బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు అనే నాలుగు కులాలుగా విభజింపబడింది.

**6. వేదాలు గురించి వ్రాయండి.**

జ. "వేద" అనే పదం జ్ఞానం అని అర్థం ఇచ్చే విద్ నుంచి ఆవిర్భవించింది. మరోరకంగా 'వేదం' అనే పదానికి గొప్పజ్ఞానం అని అధర్వణవేదం అర్థం చెప్పబడింది. వేదాలు నాలుగు – ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణవేదం.

**7. లోథాల్ గురించి వ్రాయండి.**

జ. లోథాల్‌లో ముఖ్యమైన నిర్మాణంగా నౌకాశ్రయంను గుర్తించారు. చాలా మంది పండితులు ఈ కృత్రిమ నిర్మాణాన్ని నౌకాశ్రయంగా భావించారు. సింధూ నాగరికతలో లోథాల్ ఒక ప్రముఖ వ్యాపార కేంద్రంగా భావిస్తున్నారు.

**8. ఇతి హాసాలు గురించి వ్రాయండి.**

జ. ఇతిహాసాలైన రామాయణ, మహాభారతాలు మలివేద ఆర్యుల కాలంనాటి రాజ్య విస్తరణ, భౌగోళిక, సాంఘిక, ఆర్థిక, మత పరిస్థితులను తెలియచేస్తాయి.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. హరప్పా మత జీవితంలోని ప్రధాన లక్షణాలను రాయండి.**

జ. హరప్పా కాలంనాటి మత విశ్వాసాలు ఆచారాలు తెలుసుకొనేందుకు కేవలం ఆ కాలంలో లభ్యమైన ముద్రికలు, టెర్రాకోట బొమ్మలు మాత్రం ఉపయోగపడుతూ ఉన్నాయి. టెర్రాకోట బొమ్మల్లో స్త్రీలకు సంబంధించిన బొమ్మలు విస్తారంగా లభించాయి. వీటిలో కొన్ని వివిధ రకాలైన ఆభరణాలను ధరించి ఉండగా, మరికొన్ని శిరోవేష్ఠనం' కలిగిఉన్నాయి. వీటిని అమ్మతల్లిగా భావిస్తున్నారు.

**"అమ్మతల్లి" స్త్రీ దేవత :** ఒక స్త్రీ శరీరం నుంచి వృక్షం వెలువడినట్లుగా ఉన్న విగ్రహం ఒకటి బయటపడింది. బహుశా ఈ విగ్రహం భూదేవికి ప్రతిరూపం అయి ఉంటుందని చెప్పవచ్చు. హరప్పా సంస్కృతిలోని వివిధ ప్రాంతాల్లో పురుష, స్త్రీ టెర్రాకోట బొమ్మలు అనేకం లభించాయి. పురుషుల బొమ్మలకంటే స్త్రీల బొమ్మలు అధికంగా ఉండటం "అమ్మతల్లి" ఆరాధనకు నిదర్శనంగా చెప్పబడుతుంది. .

**పశుపతి (పురుష దేవుడు) :** హరప్పా నాగరికతలో పశుపతిని పూజించేవారు. చాలామంది చరిత్రకారులు లింగాలను పూజించినట్లు పేర్కొన్నారు. ఇది తరువాత కాలంలో శివుడిని పూజించేందుకు దారితీసినట్లు చెప్పవచ్చు. ముద్రికల్లో పురుష దేవత బొమ్మలు కూడా బయటపడ్డాయి. ఈ దేవుడికి కొమ్ములు ఉన్న మూడు తలలు ఉన్నాయి. ఒక కాలిపై మరొక కాలును వేసుకొని యోగ ముద్రలో ఆశీనుడై ఉన్న విగ్రహం చుట్టూ ఏనుగు, పులి, ఖడ్గమృగం, గేదె జంతువులు ఉన్నాయి. పాదాల వద్ద రెండు జింకలు ఉన్నాయి. ఈ విగ్రహాన్ని "పశుపతి" దేవుడుగా గుర్తించారు.

**2. హరప్పా నాగరికత ఏ విధంగా పతనమైందో (పతనానాకి కారణాలు) వివరించండి?**

జ. సింధూ నాగరికత పతనం అయిన తీరు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. పతనానికి అనేకమంది చరిత్రకారులు అనేక కారణాలు పేర్కొన్నారు. సింధూ నాగరికత క్రీ.పూ. 4,000–1,750 వరకు ఉంది.

**సింధూ నాగరికత పతనానికి కారణాలు :**

1. క్రీ.శ. 1953వ సంవత్సరంలో సర్ మార్టిమన్ వీలర్ హరప్పా నాగరికత పతనానికి ఆర్యుల దండయాత్రలే కారణం అని పేర్కొన్నారు.
2. అనేకమంది చరిత్రకారులు కరువువల్ల, ఈజిప్ట్, మెసపటోమియాల్లో వ్యాపార సంబంధాలు దెబ్బతినడం వల్ల సింధూనాగరికత పతనమైనట్లు పేర్కొన్నారు.
3. సింధూ ప్రజలు అంటువ్యాధుల వలన మరణించారు. అందువలన సింధూనాగరికత పతనమయింది.
4. విదేశీ దాడుల వలన సింధూనాగరికత పతనమయింది.
5. వీటికితోడు నూతన వ్యక్తులు వలస రావడం, అడవులు నశించడం, వరదలు, నదులు ప్రవాహ దిశను మార్చుకోవడం వంటి కారణాలవల్ల సింధులోయ నాగరికత పతనమైంది.

**3. తొలి వేదకాలం నాటి రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులను వివరించండి.**

జ. వేదకాలం నాటి ఆర్యులు రాజ్యాల వలె కాకుండా తెగలుగా ఏర్పడ్డారు. తెగ నాయకుణ్ణి "రాజన్" అని పిలిచేవారు. రాజు స్వేచ్ఛను సభ, సమితి అనే ప్రజా సభలు అడ్డుకొనేవి. ఈ రెండు సభలు ప్రజాపాలనా బాధ్యతను స్వీకరించి, సభల అనుమతి లేకుండా రాజన్ అధికారాన్ని స్వీకరించే వీలులేదు. A.L. భాష్యం పేర్కొన్నట్లు సభలో ఆ ఉన్నత వర్గాల వారు సభ్యులుకాగా, సమితిలో సామాన్య ప్రజలు సభ్యులుగా ఉండేవారు.

**తొలి వేదం కాలంనాటి ఆర్థిక వ్యవస్థ :** పట్టణ నాగరికత అభివృద్ధి చెందకపోయినా, రాయి లేదా ఇటుకలతో నిర్మాణాలు చేయకపోయినా ఆర్యులు సాంకేతికంగా అభివృద్ధి చెందారు. ఋగ్వేదం కంచులోహ పనివారు, వడ్రంగి రథాలను తయారు చేసే వారిని ప్రశంసించింది. ఆర్యుల ఆర్థిక వ్యవస్థ వ్యవసాయం, పశువుల పాలనతో కూడిన సంయుక్త వ్యవస్థ ఆర్థిక వ్యవస్థలో పశువులు ప్రధాన పాత్ర పోషించాయి. ఋగ్వేద యుద్ధాన్ని ఆవుల అన్వేషణగా పేర్కొంది.

**తొలివేద కాలంనాటి సమాజం :** వేదకాలం నాటి సమాజంలో పితృస్వామ్య వ్యవస్థ అమల్లో ఉండేది. కుటుంబ పెద్దను గృహపతి దంపతి అనేవారు. సమాజంలో ఏక భార్యత్వం అమల్లో ఉండేది, కానీ ఉన్నత వర్గాల్లో బహు భార్యత్వం కూడా ఉండేది. అపల, విశ్వవర, ఘోష, లోపాముద్ర మొదలైన కవయిత్రులు ఋగ్వేద కాలంలో ఉండేవారు. స్త్రీలకు ప్రజా సభలైన సభ, సమితిల్లో సభ్యత్వం ఉండేది. బాల్య వివాహాలు సతీసహగమనం వంటివి ఋగ్వేద కాలంలో అమల్లో లేవు.

**వర్ణ వ్యవస్థ :** 'వర్ణ' అనే పదం మానవుల రంగుకు సంబంధించి ఉపయోగించేవారు. నాలుగవ వర్ణం అయిన శూద్రులు ఋగ్వేద కాలం చివర్లో ఏర్పడ్డారు. శూద్రులను గురించి ఋగ్వేదంలోని పదవ అధ్యాయంలో ప్రస్తావించబడింది. బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు.

**ఋగ్వేద దేవతలు :** పరస్పరం యుద్ధాల్లో మునిగిపోయిన ఋగ్వేద ఆర్యులు ఇంద్రుడిని పూజించారు. ఇంద్రుడి యుద్ధ దేవతగా, వాతావరణ దేవతగా పూజించారు. మానవులకు, దేవతలకు వారధిగా అగ్ని దేవుడిని పూజించేవారు. వృక్షాలు, మూలికలతో తయారు చేయబడిన 'సోమ' అనే పానీయాన్ని పూజలు, ఉత్సవాల సమయంలో ఉపయోగించేవారు. అధితి, పృథ్వీ, ఉషస్ వంటివారు ఋగ్వేదంలో పేర్కొనబడిన ప్రధాన స్త్రీ దేవతలు.

**4. సింధు లిపిని వివరించండి.**

జ. సింధూ ప్రజలు లిపిని ఉపయోగించారు. వీరి లిపిని సాధారణంగా ముద్రికలపైనా, కొన్ని రాగి పరికరాలపై, కుండలపై, కొన్ని ఆభరణాలపై మరియు గుర్తింపు బోర్డుల (Signboards) పై గుర్తించారు. ముద్రికలపై కొన్ని పదాలు లేదా చిహ్నాలు ఉన్నాయి. అయితే ఈ లిపిని ఇంతవరకు ఎవరూ పరిష్కరించలేదు. ఆ దిశగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. చరిత్రకారులు లిపిలో భాగంగా 375 నుంచి 410 వరకు గల వివిధ రకాల చిహ్నాలను గుర్తించడం జరిగింది. ఇవి అక్షరాల సమన్వితం కాకుండా బొమ్మల రూపంలో లేదా సంకేతాల రూపంలో ఉన్నాయి. కొన్ని ముద్రికల్లో వాటిని కుడి వైపు నుండి ఎడమకు రాస్తే, మరికొన్నింటిలో ఎడమ నుంచి కుడి వైపుకు రాయడం జరిగింది. బహుశా ఈ ముద్రికలను వ్యాపార అవసరాల కోసం ఉపయోగించి ఉండొచ్చు. ప్రముఖ భారతీయ పురావస్తు శాస్త్రవేత్త ఎస్.ఆర్.రావు సింధూ లిపికి బ్రాహ్మీ లిపికి సంబంధం ఉందని అభిప్రాయపడ్డారు. హరప్పా లిపిని ద్రవిడ లిపి అనీ, ప్రోటో ద్రవిడ లిపి అని కొందరు పండితులు, సంస్కృతమని మరికొందరు, సుమేరియన్ లిపి అని ఇంకొందరు అభిప్రాయపడ్డారు. అయితే ఇవేవీ సంతృప్తికరమైన అభిప్రాయాలు కావు. సింధూ లిపిని చదవలేకపోవడం వల్ల వారు సాహిత్యానికి చేసిన సేవను, వారి ఆలోచనలు, నమ్మకాలను తెలుసుకోలేకపోతున్నాం.

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. సింధూ నాగరికత ముఖ్య లక్షణాలు రాయండి.**

జ. **సింధు నాగరికత:** సింధూ నాగరికత లేదా హరప్పా నాగరికత భారతదేశంలోని తొలి నాగరికత. ఈ నాగరికతకు సంబంధించిన ఆధారాలు మొదటగా 1921 వ సంవత్సరంలో హరప్పా వద్ద బయల్పడినాయి. తవ్వకాలు మొదటగా హరప్పా వద్ద జరిగాయి. కావున దీనిని "హరప్పా" నాగరికత అని పిలుస్తారు.

**భౌగోళిక విస్తరణ:** పురావస్తు శాస్త్రవేత్తల హరప్పా, మొహంజోదారో నగరాలే కాకుండా ఈ నాగరికతకు చెందిన కొన్ని వందల చిన్న, పెద్ద పట్టణాలను తవ్వకాలు ద్వారా వెలికితీసారు. వీటిలో పంజాబ్, హర్యానా, రాజస్తాన్, జమ్మూ కాశ్మీర్, గుజరాత్, పాకిస్తానాలో సింధూ, బెలూచిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ విస్తరించి వున్నాయి.

**కాల నిర్ణయం:** సింధూ నాగరికత కాలనిర్ణయంపై పురావస్తు శాస్త్రజ్ఞులు వివిధ రకాల అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ నాగరికత క్రీ.పూ. 2500 నుంచి క్రీ.పూ. 1750 మధ్యకాలంలో విరాజిల్లిందని మార్టిమర్ వీలర్ అభిప్రాయ పడగా, ఈ నాగరికత క్రీ.పూ. 2300 నుంచి క్రీ.పూ. 1700 మధ్యకాలంనాటిదిగా నిర్ధారించారు.

**సింధూ లిపి:** సింధూ ప్రజలు లిపిని ఉపయోగించారు. వీరి లిపిని సాధారణంగా ముద్రికలపైనా, కొన్ని రాగి పరికరాలపై, కుండలపై, కొన్ని ఆభరణాలపై మరియు గుర్తింపు బోర్డులపై గుర్తించారు. ముద్రికలపై కొన్ని పదాలు లేదా చిహ్నాలున్నాయి. ఈ లిపిని ఇంతవరకు ఎవరూ పరిష్కరించలేదు.

**ముద్రికలు:** హరప్పా ప్రజలు వివిధ రకాలైన ముద్రికలను వాడినారు. సుమారు 2000 ముద్రికలు వివిధ ప్రాంతాలలో త్రవ్వకాల్లో లభ్యమయ్యాయి. ఇవి సాధారణంగా చతురస్రాకారంలో ఉండి, స్టియటైట్‌లో తయారుచేయబడ్డాయి. ఈ ముద్రికలపైనా వివిధ రకాల జంతు బొమ్మలతోపాటు సింధూ లిపి గుర్తులున్నాయి.

**పట్టణ ప్రణాళిక:** పురావస్తు ఆధారాలు ప్రత్యేకించి కట్టణ శిథిలాలు సింధూ నాగరికతకు సంబంధించిన ఎన్నో విషయాలను వెలుగులోకి తెచ్చాయి. నగరాలు, పట్టణాలు అభివృద్ధి చెందడమనేది హరప్పా నాగరికతలోని

ప్రధానాంశం. మిగులు వ్యవసాయ ఉత్పత్తుల వల్లనే నగరీకరణ సాధ్యమైనది. సింధూ నాగరికత మొదటి పట్టణ నాగరికత.

**కోటప్రాంతం:** హరప్పా, మొహంజోదారోలోని కట్టడాలు పెద్దగా, ఆకర్షణీయంగా ఉన్నాయి. వారి నగర ప్రణాళిక ద్వారా, నాటి నగర జీవితాన్ని గురించి కచ్చితమైన అభిప్రాయాలు ఏర్పరచుకొనేందుకు వీలవుతుంది. హరప్పా, మొహంజోదారో నగరాల్లోని ప్రధాన వీధులు ఉత్తరం నుంచి దక్షిణానికి వాటికి అనుబంధంగా ఉపవీధులను తూర్పునుంచి పడమరకు నిర్మించారు. మొహంజోదారో, హరప్పా నగరాల్లో ఒక క్రమపద్ధతిలో గల గ్రిడ్ పద్ధతిలో రహదారులను నిర్మించారు.

**మురుగునీటి కాలువలు:** హరప్పా నాగరికత నగర ప్రత్యేకత మురుగు నీటి కాలువల నిర్మాణం. హరప్పా సంస్కృతిలోని అన్ని నగరాలు, పట్టణాల్లో చిన్న, పెద్ద గృహాలు, ప్రహరీలు, స్నానపు గదులు కలిగివుండేవి. ఇంట్లో ఉపయోగించిన మురుగు నీరు వీధుల్లో రహదారి పక్కన ఉన్న మురుగు కాలువలకు చేరేది. ఇవి భూగర్భ మురుగు కాలువలు. వీటి మధ్యలో అక్కడక్కడా శుభ్రపరిచేందుకు మనిషి దూరేందుకు వీలుగా రంధ్రాలు ఉండేవి. వీటిపైన మూతలను ఏర్పాటు చేశారు. వీటిని హరప్పా వాసులు పరిశుభ్రత విషయంలో గొప్ప పరిణతి కలవారని చెప్పవచ్చు.

**మహాస్నానవాటిక:** మొహంజోదారోలోని నిర్మాణాల్లో "మహాస్నానవాటిక" ప్రధానమైనది. ఇది కోట లోపల ఉంది. ఇది గొప్ప నిర్మాణ కౌశల్యానికి నిదర్శనం. ఇది 11.88 × 7.01 మీటర్ల పొడవు, వెడల్పులను మరియు 2.4 మీ. లోతును కలిగివుంది. కొలనుచుట్టూ మెట్ల మార్గం ఉంది. చుట్టూ దుస్తులు మార్చుకొనేందుకు గదులున్నాయి. స్నానవాటిక అడుగు భాగం కాల్చిన ఇటుకలతో నిర్మించబడింది.

**ధాన్యాగారాలు:** మొహంజోదారోలో 45.71 మీ. × 15.23 మీ. వెడల్పు కలిగిన అతిపెద్ద నిర్మాణం కలిగిన ధాన్యాగారం ఉంది. హరప్పా కోటలో "6" ధాన్యాగారాలున్నాయి. ధాన్యాగారాలకు దక్షిణాన ధాన్యాన్ని మార్పిడి చేసేందుకు గుండ్ర ఇటుక వేదికలతో కూడిన కళ్ళాలున్నాయి.

*****

అధ్యాయం **3**

# ప్రాచీన భారతదేశంలో సామాజిక మత సంస్కరణ ఉద్యమాలు

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. త్రి రత్నాలు వ్రాయుము.**

జ. త్రి రత్నాలు – సమ్యక్ దర్శనం, సమ్యక్ జ్ఞానం, సమ్యక్ చరిత్ర అనేవి త్రి రత్నాలు.

**2. సల్లేఖన వ్రతం గురించి రాయండి.**

జ. జైనమత కఠోర దీక్షలో సల్లేఖన వ్రతం ముఖ్యమైనది. జైనమతం స్వీకరించినవారు ఈ సల్లేఖన వ్రతం పాటించి చనిపోయారు. దీని అర్థం క్రమక్రమంగా అన్న, పానీయాలు వదిలివేసి శరీరాన్ని శుష్కంపజేసుకొని మరణించడం. దీనిని మౌర్య వంశ స్థాపకుడు చంద్రగుప్త మౌర్యుడు పాటించి మరణించాడు.

**3. అజవీకులు గురించి రాయండి.**

జ. మక్కలి గోసలి దీని ప్రచారకుడు. ఇతడు నగ్నంగా తిరుగుతూ, తాగుతూ ఉండేవాడు. ఇతని విపరీత ధోరణి వల్ల ప్రజలు ఎక్కువగా చేరలేదు. 'ఏదీ మానవుడి చేతిలో లేదు జరగాల్సింది జరిగి తీరుతుంది' అని ఈ శాఖవారి నమ్మకం. ఇతడు ఆత్మ ముందే నిర్ణయించబడి పునర్జన్మలలో చేరుతూ ఉంటుంది అని పేర్కొన్నాడు. వీరు ఒక సన్యాస వర్గంగా ఏర్పడి తమ మత ప్రచారం చేశారు. మక్కలి గోసలి గురువు పురాణ కశ్యపుడు.

**4. తీర్థంకరులు గురించి రాయండి.**

జ. జైనమత ప్రబోధకులను "తీర్థంకరులు" అంటారు. మొదటి తీర్థంకరుడు 'ఋషభనాథుడు', 23వ తీర్థంకరుడు పార్శ్వనాథుడు, 24వ తీర్థంకరుడు వర్ధమాన మహావీరుడు క్షత్రియ వర్గానికి చెందినవారు. జైనమతంలో తీర్థంకరుడు అంటే మత 'గురువు'.

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. భారతదేశంలో నూతన మత ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులను రాయండి.**

జ. క్రీ.పూ. 6వ శతాబ్దంలో భారతదేశంలో ఏర్పడిన విభిన్న మతాల్లో జైన మతం, బౌద్ధ మతం, అజీవకులు, చార్వాకులు ముఖ్యమైనవి. ఈ మతాలు ఏర్పడడానికి విభిన్న పరిస్థితులు దోహదపడ్డాయి. అవి

**(1) మత పరిస్థితులు**

పవిత్రమైన, సామాన్య మతారాధనకు బదులుగా, సంక్లిష్టత మరియు బలులతో కూడుకొన్న వైదిక సంప్రదాయాలను సాధారణ ప్రజానికం ఆమోదించలేదు. పైగా ఇవి ఖర్చుతో కూడుకొన్నవి. మూఢవిశ్వాసాలు మరియు మంత్రాలు

ప్రజలను అయోమయానికి గురిచేశాయి. ఉపనిషత్తులు లాంటివి జ్ఞాన మార్గాన్ని బోధించినా, అవి పూర్తి వేదాంత ధోరణిలో ఉండి, అవి అంత సులభంగా అందరికీ అర్థం కాలేదు. సులభంగా, సంగ్రహంగా అర్థమయి అందరికీ మోక్షాన్ని ప్రసాదించే వాటి కోసం ప్రజలు ఎదురుచూసారు. ఇలాంటి పరిస్థితుల్లో బుద్ధుడు మరియు మహావీరుని బోధనలు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాయి.

**(2) సామాజిక పరిస్థితులు**

సమాజం నాలుగు కులాలతో విభాజితమైంది. ఈ చాతుర్వర్ణ వ్యవస్థలో బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు నిబిడీకృతమై ఉన్నారు. చండాలురు లేదా అంటరానివారిని గురించి కొన్ని ప్రస్తావనలున్నాయి. సమాజంలో బ్రాహ్మణులు తమ ఆధిక్యతను నెలకొల్పుకున్నారు. వైదిక మతం, కర్మకాండలకు వారు ప్రముఖ కర్తలుగా పరిగణించుకొన్నారు. యాగాలు, కర్మకాండలను నిర్వహించడంతో బాటు, వీరు పాలకులకు 'పురోహితులు' లేదా మత సలహాదార్లుగా కూడా పనిచేశారు. నూతన వ్యవసాయిక ఆర్థిక వ్యవస్థ ఫలితంగా ఉద్భవించిన నూతన సామాజిక వర్గాలవల్ల సాంప్రదాయిక సామాజిక విభాగాలు, ఉద్దేశించిన రీతిలో పనిచేయలేదు. మొట్టమొదటగా, పట్టణ ప్రాంతంలో వృద్ధి చెందుతున్న వర్తక వర్గాలు, వారి కోరికలను సాంప్రదాయిక వ్యవస్థలో కోల్పోవల్సి వచ్చింది. పల్లెల్లోనూ, అదేవిధంగా పట్టణాల్లోనూ, వైశ్యులు మారుతున్న ఆర్థిక లక్షణాలవల్ల అధికంగా లాభం పొందినప్పటికీ, వీరికి మూడో వర్ణ స్థానం కేటాయించడం జరిగింది. పర్యవసానంగా, క్షత్రియులు, బ్రాహ్మణుల ఆధిక్యతను ప్రతిఘటించారు. వైశ్యులు తమ సామాజిక హోదా ఔన్నత్యం కోసం ఆరాటపడసాగారు.

**స్త్రీలు**

స్త్రీ స్థానానికి సంబంధించినంత వరకు, వైదిక యుగంలో ఉన్నత స్థానాన్ని ఆమె అధిష్టించినట్లు కనిపించదు. వారు సర్వదా తమ పురుషులపై ఆధారపడేవారు. అయితే, వారు కుటుంబంలో గౌరవప్రదమైన స్థానాన్ని పొందారు.

**(3) ఆర్థిక పరిస్థితులు : వ్యవసాయం**

వ్యవసాయం ప్రజల ముఖ్యవృత్తి. అందువల్ల, నాటి భారతీయులు అధిక సంఖ్యలో గ్రామాల్లో నివసించేవారు. పానిక సమాజం, సాగు నీటి కాలువలను, తూములను ఏర్పాటు చేసేది. కర్షకులు, ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, ఒంటెలు, గాడిదలు, పందులు, కుక్కలు, ఇత్యాది జంతువులపై ఆధారపడేవారు. వరి ముఖ్య ఆహారపంట. వివిధ రకాలైన ధాన్యాలు, చెరకు, పండ్లు, కూరగాయలు, పూలను పండించేవారు.

గ్రామాల్లో భూమిని కలిగి ఉండడమనే విషయం, సంపద గణనలో ముఖ్యమైన పరిమాణంగా మారింది. బౌద్ధ సాహిత్యంలో అధిక భూభాగానికి యాజమాన్యం వహించిన సమూహాలను, 'గహపతు'లని పిల్చేవారు. వీరే, ప్రధానంగా కర్షక యాజమాన్యులు. ధనిక గహపతుల అభివృద్ధి, అంతకు పూర్వం నెలకొన్న రక్త సంబంధం, సమానత్వమనే ఆ ఆదర్శాలను విచ్ఛిన్నం చేసింది. అందువల్ల, అనేక ఆర్థిక అసమానతలు తలెత్తాయి. సుమారు క్రీ.పూ. ఆరో శతాబ్ది మధ్య భాగంలో మగధ రాజ్యం, దాని పరిసర ప్రాంతంలోని ప్రజల ఆర్థిక జీవనం అంతకు పూర్వంకన్నా, విస్తృతంగా ఇనుమును వాడటంవల్ల, మార్పుకులోనైంది. ఇనుప పరికరాలను వ్యవసాయం ఉపయోగించడంవల్ల, రైతులు అదనపు ఫలసాయాన్ని, మిగులును పొందగలిగారు.

**పన్నులు**

నాటి ప్రభుత్వానికి ముఖ్య ఆదాయం భూమిశిస్తు నుంచి లభించేది. 'భాగ' లేదా రాజు వాటా అనేది, పండించిన పంటలో 1/6 వంతు ఉండేది. 'బలి' అనే పన్ను ద్వారా కూడా, కొంత ఆదాయాన్ని సమీకరించేవారు. తెగ ప్రజల ప్రాణం, ఆస్తిని కాపాడే బాధ్యతను నెరవేర్చడం కోసం, రాజు, లేదా 'రాజన్' ఆ తెగ సభ్యుల నుంచి విధిగా వసూలు చేసే పనే 'బలి'.

**చేతి వృత్తులు**

చేతి వృత్తులు, కళల్లో పనివారి సామర్థ్యం, ప్రత్యేకత కనిపిస్తాయి. రాగి, ఇనుము, రాయి, మట్టితో, పనిముట్లు, పాత్రలు తయారయ్యేవి. వివిధ రకాల బట్టలను, నూలు, నార, ఉన్ని, పట్టు, జనుముతో తయారు చేసేవారు. వెదురు పనివారు, కుమ్మరి, రథకారులు, వడ్రంగి, దంతపు పనివారు, మాలాకారులు ఆదిగా గల చేతి వృత్తులవారున్నారు. వీరి ఉనికి, వస్తూత్పత్తిలో పెరుగుతున్న ప్రత్యేకతను మనకు తెలియచేస్తుంది.

**వ్యాపారం**

మలి వేదకాలంలో లోహనాణేల ఉపయోగం, వర్తకానికి ప్రోత్సాహాన్నిచ్చింది. వ్యవసాయోత్పత్తుల పెరుగుదల వర్తక వాణిజ్యాభివృద్ధికి దారితీసింది. దేశీయ, విదేశీయ వ్యాపారం అభివృద్ధి చెందింది. విదేశాలతో వర్తకం, పట్టు, మస్లిన్, కవచాలు, కంబళ్ళు, అలంకార వస్తువులు, పరిమళ ద్రవ్యాలు, దంతం, బంగారం, వెండి ఆభరణాలు, ఇత్యాది వస్తువుల్లో జరిగేది. వర్తకం నగరీకరణను వేగవంతం చేసింది. అనేక పట్టణాలు, నగరాలు వెలిశాయి. వర్తకులు శివారు పన్నును, ఇతర పన్నులను చెల్లించేవారు. ల

**శ్రేణులు**

కళాకారులు, చేతివృత్తులవారు, తరచుగా శ్రేణులుగా ఏర్పడేవారు. తరవాతి కాలపు బౌద్ధ గ్రంథాలు 18 శ్రేణుల ఉనికిని ప్రస్తావించాయి. ప్రతి పట్టణంలో ఒక శ్రేణి ఒక భాగంలో ఏర్పాటు కావడంవల్ల పరిశ్రమల, వృత్తుల స్థానికీకరణకు దారితీసింది. శ్రేణి అధిపతి (జ్యేష్ఠక – Jeshtaka) దాని అధ్యక్షత వహించేవాడు. కొన్ని సమయాల్లో సెట్టిలు' (Settis) అధ్యక్షత వహించేవారు. ఈ విధంగా పట్టణాల్లో చేతివృత్తులవారు, సెట్టిలు ముఖ్యమైన సామాజిక వర్గాలుగా ఏర్పడ్డం కనిపిస్తుంది.

*****

అధ్యాయం **4**

# మౌర్య సామ్రాజ్యం - అవతరణ

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. కౌటిల్యుని అర్థశాస్త్రం గురించి వ్రాయండి.**

జ. అర్థశాస్త్ర రచయిత కౌటిల్యుడు. ఇతడు చంద్రగుప్త మౌర్యుని ప్రధానమంత్రి. మౌర్యుల చరిత్రను తెలుసుకొనుటకు గల ఆధారములలో 'అర్థశాస్త్రము' ప్రముఖమైనది. అర్థశాస్త్రమనగా ఆర్థికశాస్త్రము కాదు. ఇది రాజనీతి శాస్త్రము. ఇందు చక్రవర్తి యొక్క విధులు, సైనిక విధానము, దండనీతి మొదలగు అంశములు పేర్కొనబడెను. "చెరువులో గల చేపలు నీరు త్రాగకుండా ఎట్లు ఉండలేవో, ప్రభుత్వ ఉద్యోగులు లంచాలు తీసుకోకుండా ఉండలేరు" అని పేర్కొనెను.

**2. ఇండికా గురించి తెల్పండి.**

జ. చంద్రగుప్త మౌర్యుని ఆస్థానంలో గ్రీకు రాజైన సెల్యూకస్ రాయబారి మెగస్తనీస్. భారతదేశంలో ఉన్నంతకాలం తాను చూచిన, విన్న విషయాలను 'ఇండికా' అను పేరుతో గ్రంథస్తం చేశాడు. అయితే ఇండికాలోని కొన్ని భాగాలు మాత్రమే నేడు లభ్యమౌతున్నాయి. ఈ గ్రంథం వల్ల నాటి పాలనావిధానం, సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తున్నాయి. భారతదేశంలో బానిసవ్యవస్థ లేదని, భారతీయులలో 7 కులాల వారున్నారని మెగస్తనీస్ ఈ గ్రంథంలో పేర్కొన్నాడు. పాటలీపుత్ర నగర పాలన గురించి, సైనిక మండలాల గురించి మెగస్తనీస్ సవివరంగా వివరించాడు. ఇతడు విదేశీయుడు. ఇతనికి భారతీయ సంస్కృతి పరిజ్ఞానం పూజ్యం కాబట్టి ఇతని రచనను సద్విమర్శతో స్వీకరించవలసి ఉంటుంది.

**3. కళింగ యుద్ధం గురించి వ్రాయండి.**

జ. కళింగ ప్రభావం తగ్గించడానికి అశోకుడు కళింగ యుద్ధం (క్రీ.పూ. 261) లో చేశాడు. అనేక మంది చంపబడటం తీవ్ర రక్తపాతానికి దారితీసింది. చివరికి అశోకుడు యుద్ధంలో గెలిచాడు. కళింగ యుద్ధ వివరాలు అశోకుని 13వ శిలా శాసనంలో ఉన్నాయి.

**4. అజాత శత్రువు గురించి వ్రాయండి.**

జ. అజాత శత్రువు క్రీ.పూ. 493–462 వరకు పరిపాలించాడు. ఇతడు బింబిసారుని కుమారుడు. ఇతను 32 సంవత్సరాల పరిపాలనాకాలంలో తన తండ్రి రాజ్యపాలనా విధానాలు కొనసాగించాడు.

**5. సాంచీ స్తూపం గురించి రాయండి.**

జ. అశోకుడు నిర్మించిన 84,000 ల స్థూపాలలో సాంచీ స్థూపం ప్రముఖమైనది. ఇది మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌కు సమీపంలో ఉన్నది. ఈ స్థూపం చుట్టూ కొలత 36 మీటర్లు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. మౌర్యులకు చెందిన ప్రధాన చారిత్రకాధారాలు తెలపండి.**

జ. మౌర్యవంశ స్థాపకుడు చంద్రగుప్త మౌర్యుడు. భారతదేశ గొప్ప పాలకుల్లో అశోకుడు ఒకడు. అతడు బిందుసారుని కుమారుడు, చంద్రగుప్త మౌర్యుని మనుమడు. భారతదేశంలో మొదటి చారిత్రక వంశం మౌర్యవంశం, మౌర్యుల పాలనలో రాజకీయ, సాంస్కృతిక ఐక్యతకు గల ప్రాముఖ్యతను మొదటిసారిగా భారత ప్రజలు గుర్తించారు.

**మౌర్య చారిత్రకాధారాలు :**

1. కౌటిల్యుని 'అర్థశాస్త్రం', 'మెగస్తనీస్-ఇండికా'.
2. విశాఖదత్తుని 'ముద్రారాక్షసం'.
3. పురాణాలు, బౌద్ధవాఙ్మయం, సింహళ కథనాలు, టిబెట్ ఆధారాలు, జైన గ్రంథాలు.

**2. భారతదేశ ఆర్థిక, సాంస్కృతిక జీవనంలో కుషాణుల కాలానికి గల ప్రాధాన్యత తెలపండి.**

జ. కనిష్కుడి ఆస్థానం ఎంతోమంది పండితులకు ఆశ్రయం కల్పించింది. పార్శ్వుడు, వసుమిత్రుడిలాంటి బౌద్ధ పండితులు నాల్గవ బౌద్ధసంగీతిని నిర్వహించారు. 'బుద్ధచరిత్ర', 'సౌందరనందనం' అనే గ్రంథాలు వ్రాసిన అశ్వఘోషుడు గొప్ప తత్వవేత్త, కవి. మహాయాన మతాన్ని ప్రచారం చేసిన నాగార్జునుడు కూడా కనిష్కుని కాలంవాడే. వీరిరువురు కనిష్కుని ఆదరణ అందుకొన్నారు. కనిష్కుడు మత గ్రంథాలనే కాకుండా లౌకిక గ్రంథాలు, శాస్త్రాలను కూడా ఆదరించాడు. మాతంగుడనే రాజకీయ దురంధరుడు కనిష్కుడి అమాత్యుడు. 'చరక సంహిత'ను రచించిన చరకుడు కనిష్కుని ఆస్థాన వైద్యుడు. ఈ చరక సంహితలో రోగనిర్ధారణ, రకరకాల రోగాలు, అవి రావడానికి కారణాలు, రక్తప్రసరణ-పరీక్ష, మానవ శరీరశాస్త్రం, పిండోత్పత్తి మొదలైనవి విపులీకరించడం వల్ల పారశీకం మొదలైన భాషల్లోకి ఈ గ్రంథం అనువాదాలు వెలువడ్డాయి.

**3. మగధ రాజ్య విజృంభణకు దారితీసిన కారణాలను తెలపండి.**

జ. మగధను పరిపాలించిన మొదటి ప్రముఖరాజు హర్యంక వంశానికి చెందిన బింబిసారుడు (క్రీ.పూ. 544-429). ఇతడు వివిధ రాజ్యాలైన కోసల, వైశాలి, మద్ర (పంజాబ్) రాజకుమార్తెలను వివాహమాడటం వల్ల మగధ రాజ్య పటిష్టతకు పునాదివేశాడు. వైశాలిపై కూడా యుద్ధం ప్రకటించి విజయం సాధించాడు.

**మగధ రాజ్య విజృంభణకు కారణాలు :**

1. బింబిసారుడు, అజాత శత్రువు, మహాపద్మనందునుడు వంటి బలమైన, తెలివైన రాజులు మగధ సామ్రాజ్యాన్ని విస్తరించేందుకు అన్ని రకాల పద్ధతులను అవలంబించారు.
2. మగధ భౌగోళికంగా కీలక ప్రాంతానికి చెందినది. ముఖ్యంగా మగధకు ఇనుప నిక్షేపాలు విస్తారంగా ఉండటం వల్ల నాణ్యమైన ఆయుధ పరికరాలు ఒకవైపు, వ్యవసాయ పనిముట్లు మరొకవైపు తయారు చేసుకోగలిగినది.

3. మగధ రాజ్యం గంగా మైదాన ప్రాంతంలో ఉండటం, ఒండ్రుమట్టినేల, సరైన వర్షపాతం మొదలైన వాటివల్ల వ్యవసాయం అభివృద్ధి చెందింది.
4. సైనిక విషయంలో మగధ తన ప్రత్యేతను చాటుకొంది. మగధ యుద్ధంలో ఏనుగులను వాడిన మొదటి రాజ్యం.

**4. చంద్రగుప్త మౌర్యుడు మొదటి జాతీయ పాలకుడు-చర్చించండి.**

జ. చంద్రగుప్తుడు క్రీ.పూ. 321-297 కాలంలో పరిపాలించాడు. చంద్రగుప్తుడు 25 సం॥రాల ప్రాయంలో చివరి నంద వంశ పాలకుడైన ధననందున్ని తొలగించి క్రీ.పూ. 321 లో పాటలీపుత్రను ఆక్రమించాడు. ఈ క్రమంలో కౌటిల్యుడి సహాయం పొందాడు. కౌటిల్యునికే విష్ణుగుప్తుడు, చాణక్యుడు అనే పేర్లు ఉన్నాయి. క్రీ.పూ. 305 లో గ్రీకు యోధుడైన సెల్యూకస్ నీకెటార్‌ను జయించాడు. అతడు సంధి చేసుకొని, తన కుమార్తె 'హెలెనా'ను చంద్రగుప్తుడికి ఇచ్చి వివాహం చేసి 500 ఏనుగులు బహుమానంగా స్వీకరించాడు. మెగస్తనీసును గ్రీకు రాయబారిగా చంద్రగుప్తుని ఆస్థానంలో ఉంచాడు. జైన సాహిత్యంలో తెలిపినట్లు చంద్రగుప్త మౌర్యుడు తన చివరి రోజుల్లో జైనమతం తీసుకొని రాజ్యాన్ని కుమారుడైన బిందుసారునికి అప్పగించి శ్రావణ బెళగోలకు వెళ్ళి సల్లేఖనం ద్వారా ప్రాణాలు త్యజించాడు.

**5. అశోకుని ధర్మము అంటే ఏమిటి?**

జ. అశోకుని కాలంలో వివిధ మతశాఖలు సామాజిక ఉద్రికత్తను సృష్టించాయి. నగరాల్లో వ్యాపారవర్గాల్లో బలపడటం వల్ల నూతన సామాజిక స్థితి ఏర్పడింది. సామ్రాజ్య సువిశాలత్వం కూడా కొన్ని సమస్యలను సృష్టించింది. ఇటువంటి పరిస్థితులను ఎదుర్కొని, దేశ సమైక్యతను సాధించటానికి ఒక కొత్త విధానం కావలసి వచ్చింది. అందువలనే అశోకుడు తన ధర్మాన్ని ప్రతిపాదించాడు.

అశోకుని ఆదర్శాలు, ఆలోచనలు ఇందులో కనిపిస్తాయి. బౌద్ధధర్మం, అశోకుని ధర్మం ఒకటి కాదు. ప్రజలకు సులభంగా అర్థమయ్యే ప్రాకృత భాషలో అశోకుడు తన ధర్మాన్ని శిలాశాసనాల్లో పొందుపరిచాడు. అన్ని మతాల మహోన్నత ఆదర్శాలకు ఈ ధర్మం అద్దం పడుతుంది. అశోకుని ధర్మం ముఖ్యంగా మానవుల ప్రవర్తన, నీతికి సంబంధించిన నియమావళికి వర్తిస్తుంది. ఈ ధర్మసూత్రాల్లో ప్రధానమైనవి.

1. జీవహింస చేయరాదు.
2. ఇతరుల విశ్వాసాలు, భావాలపట్ల సహనాన్ని చూపాలి.
3. సర్వప్రాణులపట్ల కరుణ, జాలి చూపాలి.
4. బానిసలు, సేవకులపట్ల దయతో మెలగాలి.
5. గృహస్థులను, బ్రాహ్మణులను, సన్యాసులను దయతో సత్కరించాలి. వారికి ధన సహాయాన్ని చేయాలి.
6. మాటలను అదుపులో పెట్టుకొని ఇతరుల మతాన్ని గౌరవించటం ద్వారా తమ మతాన్ని, మత పలుకుబడిన పెంచుకోవాలి.

ఈ సార్వజనీనమైన సూత్రాలను ఆచరించినట్లయితే మానవుడు సత్ప్రవర్తన, నైతికతలను సాధించి మోక్షాన్ని పొందుతాడు. అశోకుడు కర్మకాండను, మూఢాచారాలను ఖండించాడు.

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. మౌర్యుల పరిపాలనపై వ్యాసం రాయండి.**

జ. భారతదేశ చరిత్రలో ఒక నిర్దిష్టమైన సమర్థవంతమైన పరిపాలన విధానాన్ని అందించినవారు మౌర్యులు. వీరి పరిపాలన విధానం తెలుసుకోవడానికి 'కౌటిల్యుని అర్థశాస్త్రం', 'మెగస్తనీస్-ఇండియా' అశోకుని శాసనాలు ముఖ్య ఆధారాలు.

**కేంద్ర పాలన-రాజు :** రాజ్యంలో రాజు అత్యున్నత అధికారి. అతడికి అపరిమిత అధికారాలు గలవు. రాజు మంత్రులను, ఇతర అధికారులను నియమించాడు. అతడే సర్వసైన్యాధికారి. రాజ్య వ్యవహారాల్లో 'మంత్రి పరిషత్' సలహాలు తీసుకోనేవాడు. అతడు ప్రజా సంక్షేమ కోసం రాత్రి పగళ్ళు కృషి చేసేవాడు. కౌటిల్యుడు తాను రచించిన "అర్థశాస్త్రం"లో రాజు లక్షణాలు వివరించాడు. అశోకుడు తన శిలాశాసనంలో పేర్కొన్నట్లు "ప్రజలందరూ నా బిడ్డలు" అనేది మౌర్యులు ప్రజా సంక్షేమాన్నే ప్రధానంగా భావించారని తెలుపుతుంది.

**మంత్రి పరిషత్ :** కౌటిల్యుడు "మంత్రి పరిషత్" రాజు శకటంలో ఒక చక్రం లాంటిది. మంత్రి పరిషత్ లేదా మంత్రివర్గ సభ్యులను రాజు నియమిస్తాడు. రాజ్య పాలనా వ్యవహారాల్లో మంత్రి పరిషత్ రాజుకు సహాయం చేస్తుంది అని పేర్కొన్నాడు. కౌటిల్యుడే స్వయానా ప్రధానమంత్రిగా ఉండగా, ఇతర మంత్రులు, 18 మంది ఉన్నారు. 1. మంత్రి 2. సేనాపతి 3. పురోహితుడు 4. యువరాజు మొదలైనవారు.

**రాష్ట్ర పరిపాలన :** పరిపాలన సౌలభ్యం కోసం మౌర్య చక్రవర్తులు తమ సువిశాల సామ్రాజ్యాన్ని రాష్ట్రాలుగా విభజించారు. తక్షశిల, అవంతి, పాటలీపుత్రం, కళింగ, ఉజ్జయిని, సౌరాష్ట్ర నాటి ముఖ్యమైన రాష్ట్రాలు. రాష్ట్ర పాలకులుగా యువరాజులను, రాజబంధువులను నియమించారు.

**నగర పాలన :** మౌర్యుల పాలనలో స్థానిక పాలన బాగా వృద్ధి చెందింది. అది రెండు రకాలుగా ఏర్పాటు చేశారు. మున్సిపల్ తరహా పాలన, గ్రామ పాలన, భారతదేశ చరిత్రలో మౌర్యుల కాలంలో మున్సిపల్ పాలనకు ప్రధాన స్థానం ఉంది. నగర పాలనాధికారిని "నాగరికుడు" లేదా "నగరాధ్యక్షుడు" అంటారు. 'మెగస్తనీసు', 'ఇండికా', కౌటిల్యుని 'అర్థశాస్త్రం' మౌర్యుల నగరపాలన విధానం గురించి తెలిపాయి. గ్రామణి గ్రామ అధికారి పది గ్రామాలకు పెద్ద గోపుడు.

**న్యాయ పాలన :** మెగస్తనీసు రచన, కౌటిల్యుడి అర్థశాస్త్రం మౌర్యుల న్యాయ పాలనా విధానాన్ని తెలియచేస్తున్నాయి. కౌటిల్యుడు చెప్పినట్లు, రెండు రకాల న్యాయస్థానాలుండేవి. అవి 1. ధర్మస్థీయ - సివిల్ న్యాయ స్థానం 2. కంటకశోధన - క్రిమినల్ న్యాయస్థానం. ధర్మసేయ న్యాయమూర్తులను 'వ్యవహారిక' అని, కంటక శోధన న్యాయ మూర్తులను 'ప్రదేష్ట' అని అంటారు. నగర న్యాయమూర్తులను 'మహామహాత్రులని' జిల్లా స్థాయి న్యాయమూర్తులను 'రజుకట' అని పిలిచేవారు. గ్రామ న్యాయ స్థానాల్లో గ్రామ పెద్దలే తగదాలు పరిష్కరించేవారు. వారిని 'పంచ'లు అంటారు. ఈ న్యాయ స్థానాలు స్వయం సిద్ధంగా ఉంటాయి.

**గూఢాచారి వ్యవస్థ :** మౌర్యుల పాలనలో చాలా ముఖ్యమైన విభాగం గూఢాచారి వ్యవస్థ. చక్రవర్తి దీనికి చాలా ప్రాధాన్యం ఇచ్చాడు. రాజ్యంలో మారుమూల ప్రాంతాల్లో జరిగే సమాచారం తెలుసుకోవడానికి గూఢచారులను నియమించాడు. అధికారుల ప్రవర్తనను రహస్యంగా పరిశీలించి ఎప్పటికప్పుడు ఆ వివరాలను రహస్య నివేదికలో పంపడం వారి విధి. సమర్థ పాలనా స్థాపనకు గూఢాచారి వ్యవస్థ దోహదం చేసింది. 'కౌటిల్యుని' అర్థశాస్త్రం ప్రకారం రెండు రకాల గూఢాచార్యులుండేవారు. 1. సంతక్, 2. సంచార.

**సైనిక పాలన :** మౌర్య చక్రవర్తులు సమర్థవంతమైన సైన్యాన్ని నిర్మించాడు. వారి సైన్యంలో ఆరు లక్షల కాల్బలం ముప్పైదివేల అశ్విక దళం, తొమ్మిది వేల ఏనుగులు, ఎనిమిది వేల రథాలు ఉన్నాయి. మొత్తం సైన్యం చక్రవర్తి నడుపుతాడు. క్రమం తప్పకుండా తగినంత జీతభత్యాలు సైనికులకు ఇవ్వడంతో వారు సుఖమయ జీవితం గడిపేవారు.

**2. అశోకుని గొప్పతనాన్ని సంక్షిప్తంగా వివరించండి.**

జ. భారతీయ చక్రవర్తులలోనే గాక ప్రపంచ చక్రవర్తులలో కూడా ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నవాడు అశోకుడు. అశోకుని కాలంలో మౌర్య సామ్రాజ్యం ఆసేతు హిమాచల పర్యంతం విస్తరించింది.

**తొలి జీవితం :** అశోకుడు బిందుసారుని కుమారుడు. తండ్రి మరణానంతరం క్రీ.పూ. 273 లో మౌర్య సింహాసనాన్ని అధిష్టించాడు. అయితే అశోకుడికి, అతని సోదరులకు మధ్య సింహాసనం కోసం పోరాటం జరగటం వల్ల అశోకుడు తన పట్టాభిషేకాన్ని క్రీ.పూ. 269 లో జరుపుకున్నాడు. సింహళ చరిత్ర గ్రంథాలు అశోకుని స్వభావం క్రూరమైనదని, తండ్రి మరణానంతరం తన 99 మంది సోదరులను వధించి సింహాసనాన్ని ఆక్రమించాడని వివరిస్తున్నాయి. అయితే అశోకుడు ఒక శిలాశాసనంలో తన సోదరుల, బంధువుల సంక్షేమానికి తీసుకున్న శ్రద్ధను ప్రస్తావించాడు. కాబట్టి అశోకుని వ్యక్తిత్వాన్ని మార్చటంలో బౌద్ధమతం యొక్క గొప్పదనాన్ని నొక్కి చెప్పటం కోసం ఈ ఐతిహ్యాన్ని సృష్టించారని, అది వాస్తవం కాదని కొందరు చరిత్రకారుల అభిప్రాయం.

**అశోకుని చరిత్రకు ఆధారాలు :** అశోకుని ఉదాత్త లక్ష్యాలు, ఆదర్శాలు, పరిపాలనా కాలంలోని ముఖ్య సంఘటనలను తెలుసుకోవడానికి అతడు దేశంలో వివిధ ప్రాంతాల్లో వేయించిన శిలాస్తంభ శాసనాలు ఎంతో ఉపకరిస్తాయి. ఈ శాసనాలు బ్రాహ్మీలిపిలో వున్నాయి. బౌద్ధమత గ్రంథాలైన 'మహావంశ', 'దిపవంశ' కూడా అశోకుని చరిత్రకు సంబంధించిన అంశాలను వివరిస్తాయి. అశోకుడు తన శాసనాలలో తనను 'దేవానాంప్రియ' (దేవతలకు ప్రియమైనవాడు), 'ప్రియదర్శి' (చక్కని రూపం కలవాడు) అని చెప్పుకున్నాడు.

**కళింగయుద్ధం :** అశోకుడు మౌర్య సింహాసనాన్ని అధిష్టించక పూర్వం ఉజ్జయిని పాలకుడుగా పనిచేసి పరిపాలన అనుభవాన్ని గడించాడు. పట్టాభిషేకం జరుపుకున్న 9 సంవత్సరాలకు (క్రీ.పూ. 261) సామ్రాజ్య విస్తరణ కాంక్షతో కళింగపై దండెత్తాడు. అందుకు కారణం మగధ సామ్రాజ్యంలో భాగంగా కళింగ, నందరాజుల పతనంతో స్వతంత్రించింది. పైగా దక్షిణ భారతదేశానికి వున్న, భూ, జల మార్గాలు కళింగ ద్వారా వుండటం వల్ల దానిని స్వాధీనం చేసుకోదలిచాడు. క్రీ.పూ. 261 లో జరిగిన కళింగ యుద్ధంలో లక్షమంది హతులైనట్లు, లక్షన్నర మంది ఖైదీలుగా పట్టుబడినట్లు అశోకుడు తన 13వ శిలాశాసనంలో పేర్కొన్నాడు. ఈ విజయంతో కళింగ మౌర్య సామ్రాజ్యంలో అంతర్భాగమైంది. కళింగ యుద్ధం అశోకునిలో వినూత్నమైన హృదయ పరివర్తనను తెచ్చింది. చండాశోకుడు ధర్మశోకుడుగా మారాడు. ఇకముందు యుద్ధాలు చేయకూడదని, ధర్మ ప్రచారం, ప్రజాసంక్షేమలం కోసం పాటుపడాలని నిశ్చయించుకొన్నాడు. ఉపగుప్తుడనే బౌద్ధమతాచార్యుని వద్ద బౌద్ధము దీక్ష తీసుకున్నాడు. రెండు సంవత్సరాల తరువాత బౌద్ధ భిక్షువుగా మారి బుద్ధగయ, లుంబిని, కపిలవస్తు, శ్రావస్తి, కుశి నగరాలను సందర్శించాడు. బౌద్ధభిక్షువుగానే రాజ్యభారాన్ని నిర్వహించాడు.

**సామ్రాజ్య విస్తీర్ణం :** అశోకుని సామ్రాజ్యం సువిశాలమైనది. తమిళనాడు, అస్సాం ప్రాంతాలు మినహా మిగులు భారతదేశమంతా అశోకుని సామ్రాజ్యంలో భాగంగా వుంది. భారతదేశం వెలుపలి ప్రాంతాలైన కాబూల్, కాందహార్, హీరత్, బెలూచిస్థాన్లు ఇతని సామ్రాజ్యంలో చేరివున్నాయి.

**బౌద్ధమత వ్యాప్తి :** బౌద్ధమతాన్ని స్వీకరించిన తరువాత అశోకుడు స్వదేశంలోను, విదేశాల్లోను బౌద్ధధర్మ ప్రచారం కోసం సంఘాలను ఏర్పాటు చేశాడు. బౌద్ధ ధర్మసూత్రాలను శిలలు, స్తంభాలపై చెక్కించి జనసమ్మర్ధ ప్రదేశాలలో యాత్రాస్థలాల్లో వాటిని నెలకొల్పాడు. అహింసా సిద్ధాంతానికి అనుగుణంగా జంతు బలులు, వేటలు, మాంసాహార వంటకాలను నిషేధించాడు. పాటలీపుత్రంలో మూడవ బౌద్ధ సమావేశాన్ని ఏర్పాటు చేశాడు. ధర్మబోధన చేయటానికి ఒక "ధర్మ మహామాత్రులనే" ప్రత్యేక అధికారులను నియమించాడు. మత ప్రచారకులను ఈజిప్టు, మాసిడోనియా, సైప్రస్, ఎపిరస్ మొదలైన దేశాలకు పంపాడు.

**అశోకుని ధర్మం :** తన సామ్రాజ్య పటిష్టత కోసం అశోకుడు ఒక ధర్మాన్ని ప్రవచించాడు. అశోకుని ఆదర్శాలు, ఆలోచనలు అశోకుని ధర్మంలో కనిపిస్తాయి. అన్ని మతాల మహోన్నత ఆదర్శాలకు ఈ ధర్మం అద్దంపడుతుంది. ఈ ధర్మసూత్రాల్లో ప్రధానమైనవి – జీవహింస చేయరాదు. ఇతరుల విశ్వాసాలు, భావాల పట్ల సహనాన్ని చూపాలి. సర్వప్రాణులపట్ల కరుణ, జాలి చూపాలి. బానిసలు, సేవకుల పట్ల దయతో మెలగాలి. గృహస్థులను, బ్రాహ్మణులను, సన్యాసులను దయతో సత్కరించాలి. వారికి ధనసహాయాన్ని చేయాలి. మాటలను అదుపులో పెట్టుకొని ఇతరుల మతాన్ని గౌరవించటం ద్వారానే తమ మతాన్ని, మత పలుకుబడిని పెంచుకోవాలి. ఈ సార్వజనీనమైన సూత్రాలను ఆచరించినట్లయితే మానవుడు సత్ప్రవర్తన, నైతికతలను సాధించి మోక్షాన్ని పొందుతాడు.

**అశోకుని పరిపాలన :** అశోకుడు తన సామ్రాజ్యంలో రాష్ట్రస్థాయిలో పరిపాలనా వికేంద్రీకరణను ప్రవేశపెట్టాడు. పరిపాలనలో అతనికి యువరాజు, రాజకుమారుడు, కుమార, ఆర్యపుత్ర మొదలైనవారు సహాయపడేవారు. తక్షశిల, ఉజ్జయిని, వైశాలిలను రాష్ట్రాలకు కేంద్రాలుగా చేసి వాటికి కుమారులను రాష్ట్ర పాలకులుగా నియమించాడు. రాజ్య వ్యవహారాల్లో రాజుదే తుదినిర్ణయం. న్యాయ విచారణలో అశోకుడు న్యాయమూర్తుల జాగు, అసహనాలను తొలగించి ప్రశంసనీయమైన మార్పులను ప్రవేశపెట్టాడు.

అధ్యాయం **5**

# గుప్తుల యుగం

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. ఫాహియాన్ గురించి రాయండి.**

జ. గుప్త చక్రవర్తి చంద్రగుప్త విక్రమాదిత్యుని కాలంలో భారతదేశాన్ని సందర్శించిన చైనా యాత్రికుడు ఫాహియాన్. బుద్ధుడు జన్మించిన పవిత్ర భూమిని చూడాలని, బుద్ధుని ధాతువులను, బౌద్ధ గ్రంథాలను సేకరించాలని ఇతడు భారతదేశం వచ్చాడు. గుప్తుల కాలంనాటి భారతదేశ స్థితిగతులను తన ఫో-కూ-వో-కి అను గ్రంథంలో వివరించాడు.

**2. అలహాబాద్ స్తంభ శాసనము (హరిసేనుడు) గురించి రాయండి.**

జ. అలహాబాద్ ప్రశస్థిని సముద్రగుప్తుని సేనాని హరిసేనుడు సంస్కృత భాషలో వ్రాయించాడు. ఇది ఒక శాసనం రూపంలో ఉంది. దీనిలో సముద్రగుప్తుని దిగ్విజయాలు విరించబడ్డాయి. దీనిని కావ్యశైలిలో రచించారు. ఇది అలహాబాద్‌లోని అశోక స్తంభంపై వ్రాయబడి ఉంది.

**3. హర్షుని మహామోక్ష పరిషత్‌ను వర్ణించండి.**

జ. హర్షుడు ప్రయాగ వద్ద ప్రతి 5 సంవత్సరములకొకసారి సర్వస్వదాన కార్యక్రమాన్ని నిర్వహించేవాడు. దీనినే మహామోక్ష పరిషత్ అంటారు. ఇటువంటి పరిషత్‌లను హర్షుడు ఆరింటిని జరిపాడు. క్రీ.శ. 643 లో జరిగిన 6వ పరిషత్‌కు హుయాన్‌త్సాంగ్ హాజరయ్యాడు. ఈ పరిషత్తులో హర్షుడు తన సార్వస్వాన్ని బ్రాహ్మణులకు, అనాథలకు పంచి, కట్టుగుడ్డలతో రాజధానికి తిరిగి వచ్చేవాడట.

**4. హూణులు దండయాత్రలను వర్ణించండి.**

జ. హూణులు చైనా పరిసర ప్రాంతాలకు చెందిన అనాగరిక మోటుజాతి ప్రజలు. వీరిలో నల్లహుణులు, తెల్ల హుణులు అను రెండు శాఖలవారున్నారు. తెల్ల హుణులు భారతదేశముపై దాడిచేసి గుప్తుల సామ్రాజ్యంలో శాంతిభద్రతలకు అంతరాయం కలిగించారు. వీరిలో తోరమాణుడు, మిహిరకులుడు ముఖ్యులు. వీరి దండయాత్రల వలన గుప్త సామ్రాజ్యం బలహీనపడింది. గణతంత్ర రాజ్యాలు అంతరించాయి బౌద్ధమతం నాశనమైంది. కాలక్రమంలో హూణులు క్షత్రియులుగా గుర్తింపు పొందారు.

**5. బాణుని 'హర్ష చరిత్ర' గురించి తెల్పండి.**

జ. హర్షచరిత్ర అను గ్రంథాన్ని హర్షుని ఆస్థానకవి బాణుడు రచించాడు. మహాశివభక్తుడైన 'పుష్యభూతి' ఈ వంశానికి మూలపురుషుడైనందువల్ల హర్షుని వంశానికి 'పుష్యభూతి' వంశమని పేరు వచ్చినట్లు ఈ గ్రంథం వల్ల తెలుస్తున్నది. ఈగ్రంథం హర్షుని తండ్రి ప్రభాకరవర్ధనుని 'హూణ హరిణకేసరి' అని వర్ణించింది. ఈ గ్రంథము హర్షుని జీవితమును, అతని పాలనాకాలం నాటి దేశ, కాల పరిస్థితులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. గుప్తుల కాలం నాటి శాస్త్ర, సాంకేతిక, కళలు, శిల్పాభివృద్ధిని విశ్లేషించండి.**

జ. భారతీయ నిర్మాణాలలో గుప్తుల కాలానికి ప్రత్యేకస్థానం ఉంది. గుప్తుల యుగాన్ని 'స్వర్ణయుగం' అంటారు. నగర ద్రావిడ పద్ధతుల్లో గుప్తుల కళ భారతీయ నిర్మాణ చరిత్ర వైభవానికి ప్రతీకగా నిలిచింది. రాతి గుహాలు, అజంతా ఎల్లోరా, మహారాష్ట్ర, బాగ్ మధ్యప్రదేశ్ గుహలు రాతి గుహలకు ప్రతీకలుగా నిలుస్తాయి.

**దేవాలయాల్లో ముఖ్యమైనవి :** చతురస్ర ఆకార చదరపు పై కప్పు దేవాలయం, రెండో అంతస్తు గల చతురస్ర ఆకార చదరపు పైకప్పు దేవాలయం ఒక శిఖరంతో చతురస్ర ఆకార దేవాలయం. వృత్తకార దేవాలయం నచనాకుధార వద్ద గల పార్వతీ దేవాలయం. భూమ్రా వద్ద గల శివాలయం రెండో రకం దేవాలయానికి చెందినవి. మధ్యప్రదేశ్ లోని దేవఘడ్, భీట్టార్‌గాంవ్ దేవాలయాలు మూడో రకానికి చెందినవి. వీటి ప్రాధాన్యత ఏమిటంటే గర్భగుడి పైన శిఖరం ఉంటుంది. ఇది నగర శిల్ప నిర్మాణశైలి.

**విద్యాభివృద్ధి :** గుప్తుల కాలంలో విద్యారంగంలో చాలా అభివృద్ధి జరిగింది. ప్రజలను విద్యావంతులను చేయడానికి పాలకులు చాలా శ్రద్ధ తీసుకొన్నారు. గుప్తుల కాలంలో నలందా విశ్వవిద్యాలయం అభివృద్ధి చెందింది. ఖగోళశాస్త్రం గణితశాస్త్రం గొప్ప ప్రగతి సాధించింది. గుప్తుల కాలంలో దశాంశ 'సున్నా' పద్ధతులకు రూపకల్పన చేశారు.

**గుప్తుల కళలు :** గుప్తుల కాలం శిల్పకళారంగంలో 'స్వర్ణయుగం'గా ప్రసిద్ధి చెందింది. భవనాలు, దేవాలయాలు, స్తంభాలు, స్థూపాలు అనేకం నిర్మించారు. గుప్తుల కాలంలో నిర్మించిన అద్భుతమైన దేవాలయాల్లో హుణులు, ముస్లిం దాడుల తరువాత మిగిలినవి ఝాన్సీ జిల్లాలోని దేవఘడ్ వద్ద గల దశావతార దేవాలయం, మధ్యప్రదేశ్ లోని 'భూమ్రా' వద్ద గల శివాలయం, జబ్బల్పూర్ జిల్లాలోని 'టిగావా' వద్ద గల విష్ణుదేవాలయం, అజంతా, ఎల్లోరా, బాగ్ గుహలలో చిత్రాలు చిత్రకళకు నిదర్శనాలు.

**శిల్ప నిర్మాణం :** రాతి శిల్పం సారనాథ్ బుద్ధ విగ్రహం, ఉదయగిరి వద్ద గల గుహ ప్రవేశ ద్వారం వద్ద గల వరాహ ప్రతిమ చక్కటి ఉదాహరణలు. గ్వాలియర్ వద్ద ఒక నృత్యకారిణితో మహిళా సంగీత విద్వాంసుల చిత్రాలు అద్భుతమైనవి.

లోహ నిర్మాణాలు 18 అడుగుల ఎత్తైన బుద్ధుని రాతి విగ్రహం. క్రీ.శ. 6వ శతాబ్దంలో బీహారులో నలంద వద్ద నిర్మించారు. సుల్తాన్‌గంజ్‌లోని బుద్ధ విగ్రహం $7^1/_2$ అడుగుల ఎత్తు ఉంది. ఢిల్లీలో మెహారోలి వద్ద ఉన్న ఇనుప స్తంభం గుప్తుల సాంకేతిక పరిజ్ఞానానికి మచ్చుతునక.

**గణితం-ఖగోళశాస్త్రం :** గుప్తుల కాలంలో గణితం, ఖగోళశాస్త్రం గొప్ప ప్రగతి సాధించింది. ఈ యుగానికి చెందిన వారే 'సున్నా', దశాంశ పద్ధతులకు రూపకల్పన చేశారు. 'ఆర్యభట్టు', 'వరాహమిహిరుడు', 'బ్రహ్మగుప్తుడు' నాటి ప్రసిద్ధ ఖగోళ శాస్త్రజ్ఞులు, గణితశాస్త్ర పండితులు.

**వరాహమిహిరుడు :** క్రీ.శ. 6వ శతాబ్దంలో 'బృహత్సంహిత' గ్రంథం రాశాడు. అది ఖగోళశాస్త్ర గ్రంథం. భౌతిక భూగోళశాస్త్రం, వృక్షశాస్త్రం సహజ చరిత్ర అందులో కలదు. పంచ సిద్ధాంతిక 'బృహత్‌జాతక' మొదలైన గ్రంథాలు రచించాడు.

**బ్రహ్మగుప్తుడు :** క్రీ.శ. 6-7 శతాబ్దాలు న్యూటన్ చెప్పిన అంశాలను చాలా ముందు కాలంలోనే తెలిపిన గొప్ప ఖగోళ శాస్త్రజ్ఞుడు. 'ప్రకృతి సూత్ర ప్రకారం' అన్ని వస్తువులు భూమిపైన పడాల్సిందే. ఎందుకంటే వస్తువులను ఆకర్షించి దించుకోవడం భూమి సహజ స్వభావం. 'బ్రహ్మస్పుట', 'సిద్దాంత', 'ఖండఖద్యక' అనే గ్రంథాలు రాశాడు.

**2. హర్షవర్ధనుని పరిపాలనా విధానం గురించి రాయండి.**

జ. గుప్త సామ్రాజ్య పతనానంతరం ఉత్తర భారతదేశం అనేక చిన్న చిన్న స్వతంత్ర రాజ్యాలుగా విడిపోయింది. వాటిలో ఒకటి స్థానేశ్వర రాజ్యం. స్థానేశ్వర పాలకులలో హర్షుడు ప్రముఖుడు (క్రీ.శ. 606-647). హర్షుడు తన జైత్రయాత్ర ద్వారా ఉత్తర భారత రాజకీయ ఏకీకరణను సాధించాడు.

**చారిత్రక ఆధారాలు :** హర్షుని చరిత్రను తెలుసుకోవడటానికి బాణుడు రచించిన హర్షచరిత్ర, హుయాన్‌త్సాంగ్ రచించిన సి-యూ-కి, హర్షుడు వేయించిన బన్సీఖేరా, మధుబన్, సోనేపట్ శాసనాలు ముఖ్య ఆధారాలు. హర్షుడు రచించిన నాటకాలు కూడా నాటి సాంఘిక పరిస్థితులను వివరిస్తాయి.

**తొలి జీవితం :** హర్షుడు పుష్యభూతి వంశస్థుడు. ఇతడి తండ్రి ప్రభాకర వర్ధనుడు. ప్రభాకర వర్ధనుడి మరణానంతరం హర్షుని సోదరుడు రాజ్యవర్ధనుడు రాజ్యానికి వచ్చాడు. అయితే గౌడ శశాంకుని కుట్రకు రాజ్యవర్ధనుడు బలైపోయాడు. అంతట క్రీ.శ. 606 లో హర్షుడు తన 16వ ఏట స్థానేశ్వర రాజ్య సింహాసనాన్ని "రాజపుత్ర" అను బిరుదుతో అధిష్టించాడు.

**తొలి ఘనకార్యాలు :** సింహాసనానికి వచ్చిన వెంటనే హర్షుడు కామరూప దేశాధిపతియైన భాస్కరవర్మతో మైత్రిని పొందాడు. తరువాత మాళవ, గౌడాధీశులను ఓడించాడు. వింధ్య అడవులకు పారిపోయి. ఆత్మహత్య చేసుకోవాలనుకున్న తన సోదరి రాజ్యశ్రీని రక్షించాడు. అంతట కనోజ్ మంత్రి పరిషత్ విన్నపం మేరకు స్థానేశ్వర, కనోజ్ రాజ్యాలను కలిపి "శీలాదిత్య" అను బిరుదుతో పరిపాలనను ప్రారంభించాడు. తన రాజధానిని స్థానేశ్వరం నుంచి కనోజ్‌కు మార్చాడు. క్రీ.శ. 606 నుండి 647 వరకు హర్షుడు రాజ్యశ్రీతో కలిసి పాలించినట్లు తెలుస్తున్నది.

**జైత్రయాత్రలు :** శూరుడైన హర్షుడు విశాల సైన్యాన్ని సమకూర్చుకొని 6 సంవత్సరాల పాటు నిరంతరంగా దిగ్విజయ యాత్ర సాగించి సామ్రాజ్యాన్ని విస్తరింపచేసినట్లు హుయాన్‌త్సాంగ్ పేర్కొన్నాడు. మొదట గృహవర్మ మరణానికి కారకుడైన మాళవరాజు దేవగుప్తుడిని తొలగించి అతని తమ్ముడు మాధవగుప్తుడికి సింహాసనాన్ని అప్పగించి తనకు సామంతుడిగా చేసుకున్నాడు. వల్లభిరాజు ధృవ సేనుడిని ఓడించి అతనికి మగధ, గంజామ్ (ఒరిస్సా) ప్రాంతాలను పాలిస్తున్న శశాంకుడిని ఓడించాడు.

**పులకేశి చేతిలో ఓటమి :** ఉత్తరాపథంలో తన అధికారాన్ని సుస్థిరం చేసుకొని దక్షిణాపథాన్ని కూడా జయించాలని హర్షుడు నిర్ణయించుకున్నాడు. ఈ ఆలోచనతో దక్షిణాపథంపై దండయాత్రకు బయలుదేరాడు. కాని పశ్చిమ చాళుక్య ప్రభువైన రెండవ పులకేశి హర్షుని నర్మదానదీ తీర ప్రాంతంలో ఓడించి వెనకకు మళ్ళించాడు. నర్మదానది ఇరువురి రాజ్యాలకు మధ్య సరిహద్దు అయింది. ఈ విషయాన్ని రెండవ పులకేశి తన 'ఐహోల్' శాసనంలో వివరించాడు.

**రాజ్యవిస్తీర్ణం :** హర్షుని సామ్రాజ్యంలో తూర్పు పంజాబ్, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్, గంజామ్ ప్రాంతాలు మాత్రమే చేరాయి. రెండవ పులకేశి తన ఐహోల్ శాసనంలో హర్షుని "సకలోత్తరప్రదేశ్వరుని"గా వర్ణించటాన్ని బట్టి ఉత్తర భారతదేశమంతా హర్షుని ఆధీనంలో ఉన్నట్లుగా తెలుస్తున్నది.

**పాలన :** హర్షుడు సమర్థవంతుడైన పాలకుడు. ప్రజా సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపాడు. ప్రజల స్థితిగతులను కనుగొనుటకు అతడు విస్తృతంగా పర్యటించాడు. హర్షుడు విరామమెరుగక రాజ్యభారాన్ని నిర్వహించేవాడని హుయాన్‌త్సాంగ్ వ్రాశాడు. హర్షుడు తన సామ్రాజ్యాన్ని భుక్తులుగాను, విషయాలుగాను, గ్రామాలుగాను విభజించాడు. పండిన పంటలో 6వ వంతును మాత్రమే పన్నుగా వసూలు చేసేవాడు. హర్షుని శిక్షాస్మృతి కఠినంగా ఉండేది. నేమరలు అధికంగా ఉండేవి. హర్షుని సైన్యంలో 5 వేల ఏనుగులు, 2 వేల గుర్రాలు, 50 వేల కాల్బలము ఉన్నట్లు తెలుస్తున్నది.

**దానధర్మాలు :** బీదలకు దానధర్మములు చేయుటలో హర్షుడు అశోకుని అనుసరించాడు, రోగులకు, బాటసారులకు అనేక సౌకర్యములు కల్పించాడు. ప్రయాగలో మహామోక్షపరిషత్తును ఐదేండ్లకొకసారి జరుపుతూ, సర్వస్వదానము అను మహావ్రతమును చేశాడు. అందు మొదటి రోజు బుద్ధుని, రెండవ రోజు సూర్యుని, మూడవ రోజు శివుని పూజించి 5 లక్షల జనులకు దానధర్మములు చేశాడు.

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. సముద్రగుప్తుని సైనిక విజయాలను తెలపండి.**

జ. గుప్త చక్రవర్తులలో సముద్రగుప్తుడు (క్రీ.శ. 335-380) అగ్రగణ్యుడు. సముద్రగుప్తుని విజయాలను, వ్యక్తిత్వాన్ని అతడు జారీచేసిన శాసనాల ఆధారంగా తెలుసుకోవచ్చు.

**తొలి జీవితం :** సముద్రగుప్తుడు మొదటి చంద్రగుప్తుడు, కుమారదేవీలకు జన్మించాడు. మొదటి చంద్రగుప్తుడు తన వారసుడిగా సముద్రగుప్తుడిని నియమించాడు. కాని సముద్రగుప్తుడు జ్యేష్ఠుడు కానందున వారసత్వ యుద్ధం జరిగిందని, అందులో తన అన్న 'కచుని' సముద్రగుప్తుడు ఓడించాడని కొందరు చరిత్రకారుల అభిప్రాయం. కాని 'కచుడు' అనునది సముద్రగుప్తునికి గల మరియొక పేరని కొందరు చరిత్రకారులు అభిప్రాయపడ్డారు.

**సైనిక విజయాలు :** సముద్రగుప్తుడు గొప్ప విజేత, విదేశీ దాస్యం నుంచి భారతదేశానికి విముక్తిని కలిగించి భారతదేశమంతటిని ఒకే పాలన క్రిందకు తీసుకురావాలని ఇతడు ఆశించాడు. పండితుడు, సేనాపతి అయిన హరిసేనుడు అలహాబాద్‌లో అశోక స్తంభం మీద వ్రాయించిన "అలహాబాద్ ప్రశస్తి" ద్వారా ఇతని సైనిక విజయాలను తెలుసుకోవచ్చు. దీని ప్రకారం సముద్రగుప్తుని విజయాలను మూడు భాగాలుగా విభజించవచ్చు. అవి

1) మొదటి ఆర్యావర్త విజయాలు 2) దక్షిణభారత విజయాలు 3) రెండో ఆర్యావర్త విజయాలు.

1. **మొదటి ఆర్యావర్త విజయాలు :** సింహాసనాన్ని అధిష్టించిన వెంటనే సముద్రగప్తుడు తన అధికారాన్ని ధిక్కరించిన ఉత్తర భారతంలోని రాజులను జయించి పాటలీపుత్రంలో తన అధికారాన్ని సుస్థిరం చేసుకున్నాడు. ఈ యుద్ధాల్లో సముద్రగుప్తుడు ఓడించిన రాజులు : అహిచ్ఛత్రాన్ని పాలిస్తున్న అచ్చుతుడు, గ్వాలియర్ సమీపంలో పద్మావతీపురాన్ని పాలిస్తున్న నాగసేనుడు, మధురాపురాధీశుడైన గణపతి నాగుడు, ఇంకా చంద్రవర్మ, రుద్రదేవ వంటి మొత్తం 9 మంది రాజులను అణచి సముద్రగుప్తుడు తన అధికారాన్ని సుస్థిరం చేసుకున్నాడు. ఇతని పరాక్రమాన్ని గుర్తించి సరిహద్దు రాజ్యాలైన సమతట, కామరూప, నేపాల్, దావక,

కత్రిపుర మొదలైన రాజ్యాపాలకులు సముద్రగుప్తుడితో మైత్రి చేసుకున్నారు. మాళవ, యౌధేయ, అభీర వంటి గణరాజ్యాలు ఇతని ఆధిపత్యాన్ని అంగీకరించాయి. ఈ విజయాల ఫలితంగా ఇతని సామ్రాజ్యం హిమాలయాల నుంచి 'భిల్సా' వరకు, పంజాబ్ నుంచి బెంగాల్ వరకు విస్తరించింది.

2. **దక్షిణ భారత విజయాలు :** మొదటి ఆర్యావర్త యుద్ధాల తరువాత సముద్రగుప్తుడు దక్షిణభారతంపై దండెత్తాడు. ఈ దండయాత్రలో సముద్రగుప్తుడు 12 మంది రాజ్యపాలకులను ఓడించి వారి రాజ్యాలను తిరిగి వారికే అప్పగించాడు. ఆ పాలకులు 1) కోసల పాలకుడైన మహేంద్రరాజు 2) మహాకాంతార పాలకుడైన వ్యాఘ్రరాజు 3) ఏరండపల్లి దమనుడు 4) పిష్టపుర రాజు మహేంద్రుడు 5) కొత్తూరును పాలించే స్వామిదత్తుడు 6) దేవరాష్ట్ర పాలకుడైన కుబేరుడు 7) వేంగి పాలకుడైన హస్తివర్మ 8) పాలక్క రాజైన ఉగ్రసేనుడు 9) కేరళ రాజ్యాన్ని పాలించే మంత్రరాజు 10) కుశస్థలపురం పాలకుడు ధనంజయుడు 11) అవముక్త పాలకుడు నీలరాజు 12) కంచిని పాలించిన విష్ణుగోపుడు.

సముద్రగుప్తుని ఈ దండయాత్ర మార్గాన్ని గురించి చరిత్రకారులలో భిన్నాభిప్రాయాలు వున్నాయి.

3. **రెండో ఆర్యావర్త విజయాలు :** సముద్రగుప్తుడు దక్షిణ భారత విజయాల్లో మునిగివున్న సమయంలో ఉత్తర భారతంలోని రాజులు వాకాటక రాజు రుద్రసేనుని నాయకత్వంలో తిరుగుబాటు చేశారు. సముద్రగుప్తుడు వారిని "కౌశాంబి" యుద్ధంలో ఓడించి, అశ్వమేధయాగాన్ని చేసి సామ్రాట్టుగా ప్రకటించుకున్నాడు. ఈ విజయాలను గుర్తించి మధ్యభారతంలోని అనేక అటవీ రాజ్యాల అధిపతులు ఇతని ఆధిపత్యాన్ని అంగీకరించారు.

ఇట్టి విజయపరంపరల వలన చరిత్రకారులు సముద్రగుప్తుని ఇండియన్ నెపోలియన్ అని కీర్తించారు.

**ఇతర దేశాలతో సంబంధాలు :** విజేతగా సముద్రగుప్తుడి కీర్తి, ప్రతిష్టలు విదేశాలకు కూడా వ్యాపించాయి. అనేక మంది విదేశీ రాజులు ఇతనితో దౌత్య సంబంధాలనేర్పరుచుకొన్నారు. సింహళరాజైన మేఘవర్ణుడు (క్రీ.శ. 351) ఇతని ఆస్థానానికి రాయబారులను, కానుకలను పంపడమే కాకుండా తన దేశం నుంచి భారతదేశం వచ్చే బౌద్ధ యాత్రికుల కోసం బుద్ధగయ సమీపంలో ఒక విహారాన్ని నిర్మింపజేశాడు.

**2. గుప్తుల పరిపాలనా ముఖ్యాంశాలను వెలికితీయండి.**

జ. గుప్త వంశంలో మొదటి చక్రవర్తి మొదటి చంద్రగుప్తుడు. 'మహారాజాధిరాజ' అనే బిరుదు ధరించాడు. ఇతని కాలంలో గుప్త సామ్రాజ్యం విస్తరించింది. గుప్తులకాలంలో సమర్ధవంతమైన పరిపాలన ఏర్పడింది. గుప్త వంశంలో రెండవ గొప్ప పాలకుడు రెండవ చంద్రగుప్తుని పాలనా కాలం నాటి రాజకీయ, సామాజిక, మత, ఆర్థిక పరిస్థితులు ఫాహియాన్ రచనల ద్వారా తెలుస్తున్నది.

**కేంద్రపాలన :** కేంద్ర పాలనలో చక్రవర్తి అత్యున్నత అధికారి. రాజును దైవాంశసంభూతుడిగా భావించేవారు. అలహాబాద్ 'ప్రశస్తి' సముద్ర గుప్తుడిని దేవుడిగా వర్ణించింది. చక్రవర్తికి అపరిమిత అధికారాలు ఉన్నాయి. గవర్నర్లు ఇతర సైనిక పౌర అధికారులను అతడే నియమిస్తాడు. అధికారులందరూ చక్రవర్తికే బాధ్యులు.

**మంత్రులు :** పాలనా వ్యవహారాల్లో మంత్రుల కూటమి చక్రవర్తికి సహాయపడుతుంది. వీరిని 'మంత్రులు' లేదా 'సచివులు' అంటారు. శాసనాలు, నాటి సాహిత్యంలో పరిపాలనా సౌలభ్యం కోసం మంత్రులను నియమించినట్లు చెప్పబడింది. మంత్రులు వారికి కేటాయించిన శాఖలకు బాధ్యులు అవుతారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను పరగణాలకు, జిల్లాలకు ప్రత్యేక దూతల ద్వారా తెలిపే అధికారి సర్వాధ్యక్షుడు. సైన్యంపై అధికారాలు కలిగిన

మంత్రి 'మహాసేనాపతి', మహాదండనాయకుడు, ప్రధాన న్యాయమూర్తి, విదేశీ వ్యవహారాలు 'మహాసంధిగ్రహకుడు' నిర్వహిస్తాడు. 'భండాగారాధికృత' అనే అధికారి ప్రభుత్వ ఖజానాధికారి. వీరే గాక ప్రతీహారులు, రాజసన్యాసులు, కుమారమాత్యుడు, కంచుకులు మొదలైన ఇతర అధికారులు సమర్థవంతంగా తమ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వంలో నిర్వహించారు.

**రాష్ట్రపాలన :** పరిపాలనా సౌలభ్యం కోసం గుప్తులు తమ విశాలమైన రాజ్యాన్ని రాష్ట్రాలుగా విభజించారు. రాష్ట్ర విభాగాలను 'దేశ' లేదా 'భుక్తి' అంటారు. భుక్తి పాలనాధికారిగా 'ఉపరికుడు' నియమించబడతాడు. యువరాజు కాని, రాజ కుటుంబీకులు కాని 'ఉపరికులు'గా నియమించబడతారు. రాష్ట్రాలను జిల్లాలుగా విభజించారు. వాటిని 'విషయాలు అంటారు'. విషయ పాలనాధికారిని 'విషయపతి' అంటారు.

**గ్రామీణ పాలన :** నాటి ప్రధాన నగరాలైన పాటలీపుత్ర, తక్షశిల, 'మాండసోర్' ఉజ్జయినిలలో మున్సిపల్ పాలనను నిర్వహించాడు. పురపాలక సహాయకుడిగా 'పరిషత్' అనే సంస్థ ఏర్పాటైంది. పురపాలనను విషయపతి నిర్వహిస్తాడు. గ్రామం పరిపాలనలో అతి చిన్న విభాగం. గ్రామ పాలన నిర్వహించడానికి 'గ్రామికుడు' లేదా 'గ్రామాధ్యక్షుడు' నియమించబడ్డాడు. గ్రామ రక్షణ, శాంతిభద్రతల నిర్వహణ అతడి ప్రధాన విధులు, అతడికి సహాయంగా 'పంచ మండలం' అనే సభ ఉంటుంది. గ్రామ పెద్దలు ఈ సంఘాన్ని ఏర్పాటు చేశారు.

**న్యాయ పాలన :** చక్రవర్తి అత్యున్నత న్యాయాధికారి. గ్రామస్థాయి నుంచి ఉన్నత న్యాయస్థానం వరకు న్యాయ వ్యవస్థ ఏర్పాటైంది. ప్రధాన న్యాయమూర్తిని 'మహా దండనాయకుడు' అంటారు. ఫాహియాన్ రచనల్లో ఈ న్యాయ వ్యవస్థ వివరాలు ఉన్నాయి. అతడి అభిప్రాయం ప్రకారం ప్రభుత్వం కఠినంగా లేదు. చట్టాలు సరళంగా ఉన్నాయి. శిక్షలు చాలా సాధారణంగా నేరస్థాయిని బట్టి శిక్షలు విధించారు.

**సైనిక పాలన :** గుప్త పాలకులకు బలమైన సైన్యం ఉంది. సైన్యంలో ఏనుగులు, కాల్బలం, అశ్విక దళాలు ఉన్నా రథాలు కూడా కొంత వరకు ఉపయోగించారు. ఎడారి ప్రాంతల్లో ఒంటెలు కూడా వాడారు. సైన్యంలో ప్రధాన అధికారి 'మహాసేనాపతి', 'రణభాండాగారాధికరణ' లేదా సైనిక పద్దులు నిర్వహణాధికారి సైనికులకు అవసరమైన ఏర్పాటు చేస్తారు. అలహాబాదు స్తంభ శాసనం' వారు ఉపయోగించిన ప్రధాన ఆయుధాలు, విల్లంబులు, కత్తులు, ఈటెలు, గొడ్డళ్ళు మొదలైన ఆయుధాలు ఉపయోగించినట్లు చెప్పబడింది.

**కులవ్యవస్థ :** సామాజిక ఏర్పాటుకు కులవ్యవస్థ ఆధారం. సమాజం నాలుగు వర్గాలుగా విభజించబడింది. బ్రాహ్మణులు, క్షత్రియ, వైశ్య, శూద్రులు. బ్రాహ్మణులు సమాజంలో ఉన్నత స్థానంలో గౌరవించబడ్డారు. చక్రవర్తులు కూడ వీరిని సత్కరించేవారు. అనేక విషయాల్లో పురోహితుడే చక్రవర్తికి ప్రధాన సలహాదారుడు. బ్రాహ్మణుల తరువాత క్షత్రియులు, వైశ్యులు గౌరవ స్థానాల్లో ఉన్నారు. 'చండాలుర' గురించి ఫాహియాన్ తెలిపాడు. సాధారణంగా వీరు వేటగాళ్ళు, మత్స్యకారులు, కసాయిదారు అయి ఉండవచ్చని తెలుస్తుంది.

*****

అధ్యాయం **6**

# రాజపుత్రుల యుగం

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. పృథ్వీరాజ్ రాసో గురించి రాయండి.**

జ. రాజపుత్రుల పుట్టుక గురించి మరొక ఆసక్తికరమైన విషయాన్ని "పృథ్వీరాజ్ రాసో" అనే హిందీ కావ్యంలో చాందోబర్దాయ్ అనే కవి తెలియజేసాడు. ఇతడి ప్రకారం అబూ పర్వతం మీద వశిష్టుడు చేసిన హోమాగ్ని నుంచి ఉద్భవించిన వీరుడి సంతతి వారైనందువల్ల వీరు అగ్నికుల క్షత్రియులయ్యారని పేర్కొన్నాడు.

**2. రాజతరంగిణి ప్రాధాన్యత గురించి తెలపండి.**

జ. కల్హణుడు "రాజతరంగిణి" కాశ్మీరును పాలించిన కర్కోటక, ఉత్పాల, లోహార వంశాల రాజుల చరిత్ర గురించి వివరించుచున్నది.

**3. భోజరాజు రచనలు ఏవి?**

జ. భోజరాజును 'కవుల్లో రాకుమారుడు' అంటారు. భోజరాజు కవితలమీద "సరస్వతీ కంఠాభరణం" శృంగార ప్రకాశీ, రాజనీతిపై "యుక్తికల్పతరవు" యోగ సూత్రాలపై వ్యాఖ్యానాలు రాజమార్తాండ అనేవి రాసాడు.

**4. అరబ్ దండయాత్రల ప్రభావం గురించి రాయండి.**

జ. భారతదేశ చరిత్రలో అరబ్ దండయాత్ర ఒక సంఘటన మాత్రమే. అందువల్లనే లేన్‌పూల్ అనే చరిత్రకారుడు అరబ్బుల "సింధు అక్రమాలను సత్ఫలితాలివ్వని ఘన విజయ"మంటూ వర్ణించాడు. రాజకీయంగా ఈ విజయాలు ఎలాంటి ప్రభావాన్ని చూపకపోయినా మత, సాంస్కృతిక, విజ్ఞానరంగాలను మాత్రం ప్రభావితం చేశాయి.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. తరైన్ యుద్ధాలు (స్థానేశ్వర) (పృథ్వీరాజ్ చౌహాన్) ప్రాముఖ్యతను వివరించండి.**

జ. **పరిచయం :** భారతదేశంలో అధికారికంగా ఇస్లాం రాజ్యాన్ని స్థాపించినది మహ్మద్ ఘోరి. మహ్మద్ ఘోరికి, పృథ్వీరాజ్ చౌహాన్‌కి మధ్య జరిగిన యుద్ధాలకి తరాయిన్ యుద్ధాలు అంటారు. భారత దేశ చరిత్రలో ఈ రెండు యుద్ధాలకు చాలా ప్రాముఖ్యత కలదు.

1. **మొదటి తరైన్ యుద్ధం (క్రీ.శ. 1191) :** క్రీ.పూ. ఘోరి సట్లెజ్ నదిని దాటి చౌహాన్ రాజ్య అంతరభాగమైన భటిండాను ఆక్రమించెను. దీనిలో ఢిల్లీ ఆజ్మీర్ ప్రాంతాలను పరిపాలిస్తున్న పృథ్వీరాజ్ చౌహాన్ మేల్కొనెను.

అంతటా పృథ్వీరాజ్ చౌహాన్ రాజపుత్రులందరిని ఏకం చేసి ఒక కూటమిగా ఏర్పాటు చేసి మహ్మద్ ఘోరి సైన్యాలను ఎదుర్కొనెను. క్రీ.శ. 1191 లో ఇరు సైన్యాలు స్థానేశ్వర వద్ద యుద్ధానికి తలపడెను. ఈ యుద్ధంలో ఘోరి చిత్తుగా ఓడిపోయి పారిపోయినాడు. దీనినే మొదటి తరైన్ / స్థానేశ్వర యుద్ధం అంటారు. భటిండాను తిరిగి పృథ్వీరాజు ఆక్రమించెను.

2. **రెండవ తరైన్ యుద్ధం (క్రీ.శ. 1192) :** మొదటి తరైన్ యుద్ధం పరాభవం తరువాత ఘోరి ప్రతీకార వాంఛతో తిరిగి మరుసటి సంవత్సరం రెట్టించిన ఉత్సాహంతో బలమైన సైనిక బలమును సమకూర్చుకొని పృథ్వీరాజ్ సైన్యాలను ఎదుర్కొనెను. అకస్మాత్తుగా జరిగిన ఈ దాడిలో మిగతా రాజపుత్రులు పృథ్వీరాజుకి అండగా ఉండకపోవటంతో చౌహాన్ ఒక్కడే ఘోరితో తలపడినాడు. రాజపుత్ర సైనికులు ఎంతటి ప్రజ్ఞ పాటవాలు ప్రదర్శించిన క్రమశిక్షణ గలిగిన ఘోరి సైన్యము చేతిలో 1192 సంవత్సరంలో స్థానేశ్వర వద్ద జరిగిన యుద్ధంలో ఓడిపోయినాడు. ఈ యుద్ధంలో ఘోరి పృథ్వీరాజ్‌ను బంధించి వధించినాడు. ఢిల్లీ అజ్మీర్లను ఘోరి ఆక్రమించాడు.

**2. అరబ్బుల దండయాత్రకు కారణాలు మరియు ఫలితాలను వివరించండి.**

జ. **ఉపోద్ఘాతం :** భారతదేశంలో అరబ్బుల దండయాత్ర అనేది ఒక చారిత్రక సంఘటనకు దారితీసింది. వీరు క్రీ.శ. 8వ శతాబ్దంలో భారతదేశంపై దండయాత్ర చేసినారు. వీరి దండయాత్రకు ప్రధాన కారణం విగ్రహారాధన నిర్మూలన, ఇస్లాం మత వ్యాప్తి, సిరిసంపదల దోచుకోవడం.

1. **అరబ్బుల మొదటి దండయాత్ర :** అరబ్బులు మొదటి నుంచి భారతీయులతో వర్తక సంబంధాలు కలిగి ఉన్నారు. వీరు ఒక నిస్సారమైన ద్వీపకల్పంలో నివసించేవారు. మహ్మద్ ప్రవక్త ఇస్లాం మతం స్థాపన అనంతరం వీరు ఆ మతాన్ని స్వీకరించి ఇస్లాం మత వ్యాప్తికి పూనుకున్నారు. ఖలీఫా "ఉమర్" కాలంలో మూడుసార్లు భారత్‌పై దాడి చేసినారు. కాని ఈ దాడులు విఫలం అయినవి. మొదటిసారిగా క్రీ.శ. 637 సం.లో బొంబాయిలోని థాణా పై దాడి చేసినారు. కాని అరబ్బులు ఓటమి పొందినారు. తరువాత బ్రోచు, దేబాల్ అరబ్బుల దాడి భారతీయ రాజులు విఫలం చేసినారు. ఖలీఫా ఉస్మాన్ (క్రీ.శ. 644-56) భారత్‌పై దాడి చేయడానికి 'హకింబిన్ జబల్' ను ఆదేశించానాడు. తరువాత ఖలీఫా ముపైయా కాలంలో అరబ్బులు క్రీ.శ. 663 సం.లో సింధూపై దాడి చేసి విఫలం అయినారు.
2. **దేబాల్ వద్ద అరబ్బుల ఓడల దోపిడి :** క్రీ.శ. 708 సం.లో ఇరాక్ గవర్నర్ అయిన అల్ హజ్జజ్‌కు, సింహళం నుండి కొన్ని అరబ్బు ఓడలు కానుకలు తీసుకొస్తుండగా, సింధూ రాష్ట్రంలోని దేబాల్ వద్ద దోపిడికి గురైనవి. అప్పుడు సింధూ పాలకుడు దాహిర్. అల్ హజ్జాజ్ దాహిర్‌ను నష్టపరిహారం చెల్లించమని అడుగగా దాహిర్ తిరస్కరించినాడు.
3. **మహ్మద్ బిన్ ఖాసిం దేబాల్‌పై దాడి :** అల్ హజ్జాజ్ ఆజ్ఞను దాహిర్ తిరస్కరించడంతో దాహిర్‌కు బుద్ధి చెప్పడానికి క్రీ.శ. 711 సం.లో అల్ హజ్జాజ్ తన మేనల్లుడైన మహ్మద్ బిన్ ఖాసింను సింధూపై దాడికి పంపినాడు. ఖాసిం పదివేల సైన్యంతో మక్రాన్, షిరాజ్‌ల మీదుగా దేబాల్‌పై దాడి చేసి ఆక్రమించినాడు. తరువాత ఖాసిం నెరూన్‌పై దాడి చేసినాడు. బౌద్ధులు యుద్ధం చేయకుండానే లొంగిపోయినారు.
4. **మహ్మద్ బిన్ ఖాసిం రోర్/రేవార్ పై దాడి :** క్రీ.శ. 712 జూన్ 20 న సింధూ రాజధాని అయిన రోర్/ రేవార్‌పై దాడిచేసినాడు. దాహిర్ స్వయంగా ఈ యుద్ధంలో పాల్గొని వీరోచితంగా పోరాడినప్పటికి దాహిర్

సేనాధిపతి అయిన 'మోకా' నమ్మక ద్రోహం వలన దాహిర్ ఈ యుద్ధంలో ఓడిపోయి మరణించాడు. తరువాత దాహిర్ భార్య 'రాణి బాయి' కోట రక్షణ భారాన్ని స్వీకరించి మహ్మద్ బిన్ ఖాసింతో వీరోచితంగా యుద్ధం చేసినది కాని విజయం కష్టం అని భావించి రాణి జోహార్ చేసినది. తరువాత ఖాసిం బ్రాహ్మణాబాదుపై దాడిచేసినాడు. దాహిర్ కుమారుడైన జయసింహుడు ఖాసింపై పోరాడినప్పటికి ఫలితం ఖాసింకు అనుకూలంగా వచ్చినది. బ్రాహ్మణాబాదును జయించిన తరువాత ఖాసిం ముల్తాన్ పై దాడి చేసి ఆక్రమించుకున్నాడు. ఇక్కడ బంగారం ఎక్కువగా లభించడం వలన ఈ నగరానికి "కనకపు నగరం" అని, పేరు పెట్టినాడు.

5. **మహ్మద్ బిన్ ఖాసిం మరణం :** ఖలీఫా 1వ వాలిద్ మరణానంతరం క్రీ.శ. 716 సం.లో ఆ పదవిలోకి రెండో ఉమర్ అధికారంలోని వచ్చినాడు. ఇతడు ఖాసింను వెనుకకు పిలిపించి హత్యచేయించినాడు. ఖాసిం లాంటి వీరున్ని ఖలీఫా వధించడంతో భారతదేశంలో అరబ్బుల సామ్రాజ్యం ఎక్కువకాలం మనగడలేకపోయినది. మరియు క్రీ.శ. 712 సం.లో ఖలీఫా ఉమర్ సింధూ ప్రభువులు ఇస్లాం స్వీకరిస్తే స్వాతంత్ర్యం ఇస్తానని వాగ్దానం చేయడంతో అనేక మంది హిందూ చక్రవర్తులు ఇస్లాం స్వీకరించి స్వాతంత్ర్యం పొందినారు. క్రీ.శ. 750 సం.లో ఉమయద్ వంశ స్థానంలో ఖలీఫా పీఠాన్ని పొందిన అబ్బాసిడ్ వంశం వారు మన దేశ వ్యవహారాల పట్ల ఆసక్తి చూపించలేదు. దీని వలన భారతదేశంలో అరబ్బుల పరిపాలన అంతమైయినది.

**3. రాజపుత్ర యుగంనాటి మహిళల స్థితిగతులను వివరించండి.**

జ. ఐదు శతాబ్దాల రాజపుత్రుల పాలనలో సామాజికవ్యవస్థలో చాలా మార్పులు వచ్చాయి. రాజపుత్ర యుగంలో వర్ణవ్యవస్థ కఠినమైంది. స్త్రీలకు సమాజంలో గౌరవం ఉండేది. ఎందరో స్త్రీలు విద్యావంతులై, సాహిత్య, మత చర్చల్లో, లలితకళల్లో, ప్రభుత్వ నిర్వహణలోనే గాక, ఆయుధాలను ఉపయోగించడంలో కూడా ఆరితేరారు. సుగంధ, దిద్ద అనే కాశ్మీర్‌కు చెందిన వితంతురాణులు సైతం విశాల రాజ్యాలను పాలించారు. మండనమిశ్ర ఉదయభారతి భార్య గొప్ప పండితురాలు. మండన మిశ్ర, శంకరాచార్యుల మధ్య జరిగిన సంవాదంలో ఈమే న్యాయనిర్ణేతగా వ్యవహరించింది. రాజశేఖరుడి భార్య అవంతిసుందరి అసాధారణమైన ప్రతిభ కలిగిన మహిళ. మొత్తంమీద ఈ యుగంలో స్త్రీల పరిస్థితి దిగజారింది. వారిని మేధాపరంగా తక్కువగా చూసేవారు. స్త్రీలపై అనేక రకాల ఆంక్షలు విధించబడ్డాయి.

*****

అధ్యాయం **7**

# దక్షిణ భారతదేశ రాజ్యాలు

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. సంగం యుగం నాటి సాహిత్యం గురించి రాయండి.**

జ. సంగం యుగంలో తమిళ సాహిత్య చరిత్ర ప్రారంభమైంది. 'తోలకప్పియం' అనే వ్యాకరణ గ్రంథాన్ని తోలకప్పియార్ రచించాడు. 'కురల్' అనే ప్రసిద్ధ కావ్యాన్ని తిరువళ్ళువార్ రచించాడు. నైతిక విలువలతో కూడిన ఈ కావ్యం తమిళుల జీవితాల్లో ప్రధానపాత్ర పోషించింది. జైన, బౌద్ధ కవులు, రచయితలు కూడా సంగం సాహిత్యాభివృద్ధికి కృషి చేశారు.

**2. ఐహోలు శాసనం ప్రాధాన్యతను వివరించండి.**

జ. ఐహోలు కర్ణాటక రాష్ట్రములో ఉంది. ఈ ప్రదేశంలో పశ్చిమ చాళుక్యరాజు రెండవ పులకేశి యొక్క సేనాని – రవికీర్తి వేయించిన "ఐహోలు" శాసనం ఉంది. ఈ శాసనంలో రెండవ పులకేశి యొక్క దిగ్విజయ యాత్రలు, హర్షునిపై అతని విజయం వర్ణించబడ్డాయి. ఐహోలులో పశ్చిమ చాళుక్యుల నాటి దేవాలయాలున్నాయి.

**3. అమోఘవర్ష సాధించిన విజయాలను చర్చించండి.**

జ. రాష్ట్రకూట పాలకుల్లో మొదటి అమోఘవర్ష (క్రీ.శ. 814–878) గొప్ప పాలకుడు. ఇతడు మూడవ గోవిందుడి కుమారుడు. అతడు స్థానిక పాలకుల, సామంతుల తిరుగుబాట్లను అణచివేశాడు. అతడు వేంగి పాలకుడు విజయాదిత్యుడితో వివాహ సంబంధాలను ఏర్పాటు చేసుకున్నాడు. గంగరాజును ఓడించాడు. అతడు స్వయంగా గొప్పకవి. కవిపండితపోషకుడు. కన్నడంలో "కవిరాజమార్గం" అనే వ్యాకరణ గ్రంథాన్ని రచించాడు.

**4. మహాబలిపురంలోని రాతి ఆలయాలను వివరించండి.**

జ. పల్లవ చక్రవర్తి మొదటి నర్సింహవర్మ తమిళనాడులోని మహాబలిపురంలో గొప్ప ఏక శిలారథాలు నిర్మాణం భారీగా జరిగింది. ఈ మహాబలిపురంలో మొత్తం 8 రాతి రథాలు ఉన్నాయి. వీటిలో శిఖర భాగంలో ఎంతో చక్కగా చెక్కబడింది. దుర్గాదేవికి నిర్మించారు. రథములు 2 రకాలు 1. చతురస్రాకారం 2. చతుర్భుజం. వీటిని ద్రావిడ వాస్తు శిల్పా రీతిలో నిర్మించారు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. రాజరాజ చోళుడు సాధించిన విజయాలను వివరించండి.**

జ. మొదటి రాజరాజు కాలంనుంచి చోళ రాజ్యంలో నూతన శకం ప్రారంభమైంది. రాజరాజు అనేక ఘన విజయాలను సాధించి చోళ రాజ్యాన్ని మహాసామ్రాజ్యంగా విస్తరింపచేశాడు. రాజరాజకు 'జయంగొండ', 'చోళమార్తాండ' మొదలైన బిరుదులున్నాయి. పాండ్యులను చేర రాజులను ఓడించి వారి సామ్రాజ్య భాగాలైన కొడమల్లె, కొళ్ళంలను ఆక్రమించాడు. నౌకాదళంతో దాడి చేసి, మలయా ద్వీపాన్ని ఆక్రమించడమే కాకుండా శ్రీలంక మీద యుద్ధం చేసి అనూరాధపురాన్ని (ఉత్తర సింహళం) నాశనం చేశాడు. ఉత్తర సింహళానికి "ముమ్ముడి చోళమండల" మని నామకరణం చేశాడు. ఇతని కాలంలోనే కళ్యాణి చాళుక్యులకు, వేంగీ చాళుక్యులకు పోరు ప్రారంభమైంది. రాజరాజు వేంగీ చాళుక్యులకు మద్దతునిచ్చి తన ప్రాబల్యాన్ని వేంగీలో నెలకొల్పాడు.

రాజరాజు తన సామ్రాజ్యాన్ని విస్తరింపచేయడమే కాకుండా క్రమబద్ధమైన పాలనా విధానాన్ని ప్రవేశపెట్టాడు. పంటపొలాలను సర్వే చేయించి, న్యాయసమ్మతమైన పన్నులను వసూలు చేశాడు. రాజరాజు శివభక్తుడు. తంజావూర్‌లో 'రాజరాజేశ్వర'మనే పేరున్న బృహదీశ్వరాలయాన్ని నిర్మించాడు. శైవుడైనప్పటికీ రాజరాజు పరమత సహనం ఉన్నవాడు. శైలేంద్ర రాజైన శ్రీమార విజయోత్తుంగవర్మకు నాగపట్టణంలో బౌద్ధ విహారాన్ని నిర్మించడానికి అనుమతినివ్వడమే కాకుండా ఆ విహారానికి ఒక గ్రామాన్ని దానం చేశాడు. ఇతను లలితకళల అభివృద్ధికి కూడా ఎంతో కృషి చేశాడు.

**2. మొదటి రాజేంద్ర చోళుడి విజయాలను చర్చించండి.**

జ. **మొదటి రాజేంద్రుడు (క్రీ.శ. 1014-1044) :** రాజరాజు తరువాత చోళ సింహాసనాన్ని అధిష్టించినవాడు. అతని కుమారుడు రాజేంద్ర చోళుడు. ఇతడు తండ్రిని మించిన శూరుడుగా కీర్తి ప్రతిష్ఠలను పొందాడు. అతడు తండ్రివలెనే దిగ్విజయ యాత్రలు సాగించి సామ్రాజ్య వ్యాప్తికి పాటుపడ్డాడు. మొదట పాండ్య, చేర రాజ్యములను జయించాడు. ఆ తరువాత సింహళముపై నౌకాదండయాత్రలు సాగించి దానినంతటిని జయించి తన ఆధిపత్యము క్రిందకు తెచ్చాడు. చాళుక్య రాజ్యంలో జరిగిన వారసత్వ యుద్ధాల్లో వేంగి చాళుక్యుల పక్షాన నిలిచి రాజరాజ నరేంద్రునకు సహాయం చేశాడు. రాజరాజనరేంద్రునికి తన కుమార్తె అమ్మంగదేవినిచ్చి వివాహం చేశాడు. తరువాత గంగానది వరకు దండయాత్రలు చేసి, బెంగాల్ పాలవంశీయుడైన మహీపాలుని ఓడించి "గంగైకొండచోళ" అను బిరుదు ధరించాడు. ఈ విజయానికి గుర్తుగా "గంగైకొండచోళ" అను నగరాన్ని నిర్మించి దానిని తన రాజధానిగా చేసుకున్నాడు. తరువాత గొప్ప నౌకాబలమును రూపొందించుకొని జావా, సుమత్రా ప్రాంతములను పాలించే శ్రీవిజయ సామ్రాజ్యాధినేతయైన సంగ్రామ విజయోత్తుంగవర్మను ఓడించి, అతని రాజధాని కడారం స్వాధీనం చేసుకొన్నాడు. ఈ విజయమునకు చిహ్నంగా "కడారంకొండ" అనే బిరుదును ధరించాడు. ఇట్టి దిగ్విజయముల వలన రాజేంద్రచోళుడు భారతదేశ సుప్రసిద్ధ పాలకులలో ఒకడుగా కీర్తిని పొందాడు. ఇతడు తన తండ్రివలె గొప్ప పరిపాలనాదక్షుడు. వ్యవసాయాభివృద్ధి కొరకు అనేక నీటివనరులను ఏర్పరచాడు. వైదిక కళాశాలను స్థాపించి, దాని పోషణకు కొంత భూభాగమును దానము చేశాడు. ఇతడు గొప్ప భవన నిర్మాత, ప్రజాసంక్షేమ పాలన సాగించి, "తండ్రిని మించిన తనయుడు" అనే కీర్తిని పొందాడు. ఇతడు శిల్ప కళను ఆదరించాడు. గంగైకొండ చోళపురంలో ఒక శివాలయాన్ని నిర్మించాడు.

**3. చోళుల స్థానిక స్వపరిపాలనలోని గొప్ప అంశాలను తెలియచేయండి.**

జ. చోళుల పాలనా వ్యవస్థలోని ముఖ్య లక్షణం వారి స్థానిక స్వపరిపాలనా విధానం చోళుల గ్రామ పరిపాలననే "స్థానిక స్వపరిపాలన" అని కూడా అంటారు. మొదటి పరాంతకుని ఉత్తరమేరూర్ శాసనంలోనూ, కులోత్తుంగుని శాసనాల్లోను చోళుల గ్రామ పాలనా పద్ధతి వివరించబడింది.

**గ్రామ పాలన :** చోళుల సామ్రాజ్యంలో ప్రతి గ్రామానికి స్వయం పాలనాధికారం ఉంది. ప్రతి గ్రామంలోను గ్రామ పెద్దల సభ ఉండేది. ఈ గ్రామ సభ స్వరూప స్వభావాలను గ్రామ గ్రామానికి మారుతుండేవి.

**గ్రామ సభలు :** చోళుల కాలంలో గ్రామాల్లో మూడు రకాల సభలుండేవి. అవి: 1. ఊర్, 2. సభ, 3. నగరం. ఊర్ అనే సభలో గ్రామంలోని భూస్వాములందరూ సభ్యులే. 'సభ'లో బ్రాహ్మణ అగ్రహారంలోని వారు మాత్రమే సభ్యులుగా ఉండేవారు. 'నగరం' అనేది వర్తకులకు సంబంధించిన సభ. బ్రాహ్మణ అగ్రహారంలోని సభ్యులకు దేవాలయమే సమావేశపు స్థలం. కొన్ని గ్రామాల్లో ప్రత్యేకించి కచేరీలుండేవి.

**సభ్యుల ఎన్నిక :** చోళుల కాలంలో ప్రతి గ్రామాన్ని 30 వార్డులుగా విభజించారు. ప్రతి వార్డు నుండి ఒక సభ్యుడ్ని లాటరీ పద్ధతిపై ఎన్నుకునేవారు. ఈ సభ్యులను గ్రామసభ ఉపసంఘాలుగా నియమించేది. చెరువులు, సత్రాలు, ఆలయాలు, తోటలు, పాఠశాలలు, నేర విచారణ, పన్నుల వసూలు మొదలైన వాటికి ప్రత్యేక ఉప సంఘాలుండేవి. "పంచవార వారియం" అనే ఉపసంఘం మిగిలిన సంఘాల కార్యక్రమాలను పరిశీలించేది.

**అర్హతలు :** గ్రామసభలోని సభ్యుల అర్హతలను గురించి ప్రత్యేక నిబంధనావళిని రూపొందించి అమలు చేశారు. సభ్యులుగా ఎన్నుకోబడుటకు ఒక వ్యక్తికి కొన్ని అర్హతలుండాలి. అతడు

1) 30 నుండి 70 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలి.
2) విద్యావంతుడై వుండాలి.
3) సొంత ఇల్లు కలిగి భూమికి యాజమానై ఉండాలి.

**అనర్హతలు :** గ్రామసభ సభ్యులకు కొన్ని అర్హతలతో పాటు కొన్ని అనర్హతలు కూడా నిర్దేశించారు.

1) గ్రామసభకు ఎన్నుకోబడదచుకున్న వ్యక్తి.
2) పంచ మహాపాపాలు చేసినవాడై ఉండకూడదు.
3) గత మూడు సంవత్సరాలుగా ఏ ఉపసంఘంలోను సభ్యుడిగా ఉండరాదు.
4) ఒకసారి సభ్యుడిగా ఉండి లెక్కలను సరిగా అప్పగించని వాడు కూడా అనర్హుడే.
5) నేరస్తులు వారి బంధువులు కూడా ఈ ఎన్నికల్లో పాల్గొనకూడదు.

**గ్రామ సభ అధికారాలు :** గ్రామంలోని భూములపై యాజమాన్యపు హక్కు సభకు ఉన్నది. పన్నులను విధించుట, అడవులను నరికించి కొత్త భూములను సాగులోకి తీసుకువచ్చుట మొదలగునవి ఈ సభ ముఖ్య విధులు. వీటితోపాటు భూమి, నీటి తగవులను పరిష్కరించుట, నేరాలను విచారించుట కూడా దీని విధులుగా చెప్పుకోవచ్చు. అయితే ఆదాయ వనరులు తక్కువ కావటంతో కేంద్ర ప్రభుత్వమే రహదారులు నిర్మించగా వాటిపై అజమాయిషీని సభ నిర్వహించేది. గ్రామసభలకు సలహాలివ్వటానికి అధికారులుండేవారు. కేంద్ర ప్రభుత్వము యొక్క అనవసర జోక్యము ఈ సభలలో ఉండేది కాదు.

**ముగింపు :** చోళుల గ్రామ పాలన సమర్థవంతమైనది, ఆదర్శవంతమైనది. చోళులు గ్రామ పరిపాలనను ఏర్పరచి అందులో ప్రజలను భాగస్వాములను చేయటం వల్ల పాలనలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సమన్వయం సాధ్యపడింది.

**4. పల్లవ పాలకులైన మహేంద్రవర్మ, మొదటి నరసింహ వర్మ సాధించిన విజయాలను చర్చించండి.**

జ. **మొదటి మహేంద్రవర్మ (క్రీ.శ. 600-630) :** ఇతను సింహవిష్ణువు కుమారుడు, గొప్ప యోధుడు. ఇతను ఉత్తరాన కృష్ణానది వరకు తన అధికారాన్ని విస్తరింపచేశాడు. ఇతని కాలంలోనే పల్లవులకు చాళుక్యులకు మధ్య వైరం ప్రారంభమైనది. మహేంద్రవర్మ బహుముఖ ప్రజ్ఞాశాలి. ఇతను మొదట జైనమతస్థుడైనప్పటికీ తర్వాత అప్పార్ బోధనలవల్ల శైవమతస్థుడయ్యాడు. ఇతను కవి. 'మత్త విలాస ప్రహసన'మనే నాటకాన్ని రచించాడు. సంగీతంలో ఆసక్తి, ప్రవేశమూ ఉన్నవాడు. వాస్తు, శిల్ప, చిత్ర లేఖనాలను పోషించాడు. ఇన్ని విశిష్ట గుణాలున్నవాడటం వల్ల ఇతను 'చిత్రకారపులి' అని, 'విచిత్ర చిత్తుడ'నే ప్రశంసనందుకొన్నాడు.

**మొదటి నరసింహ్మవర్మ (క్రీ.శ. 630-668) :** ఇతను మహేంద్రవర్మ కుమారుడు. పల్లవ రాజులందరిలోనూ అగ్రగణ్యుడు. సింహాసనమెక్కిన వెంటనే నరసింహవర్మ చాళుక్యల దండయాత్రను ఎదుర్కొవలసి వచ్చింది. క్రీ.శ. 641 లో రెండో పులకేశి పల్లవ రాజ్యంపైకి దండెత్తినప్పుడు పల్లవ సేవలు అతన్ని ఓడించి తరమడమేకాక నరసింహవర్మ నాయకత్వంలో బాదామి వరకు నడిచి పులకేశిని వధించి బాదామిని దోచుకొన్నాయి. తర్వాత చోళ, పాండ్య ప్రభువులు నరసింహవర్మకు మంతులయ్యారు. ఈ విజయాలకు నిదర్శనంగా నరసింహవర్మ 'వాతాపికొండ', 'మహామల్ల' బిరుదులను ధరించాడు.

నరసింహవర్మ కూడా తండ్రి మహేంద్రవర్మలాగా సారస్వతాన్నీ, వాస్తు, లలిత కళలను పోషించాడు. ఇతను మహామల్లపురం (మహాబలిపురం)లో ఏకశిలా రథాలనే దేవాలయాలను నిర్మింపచేశాడు. సంస్కృతంలో 'కిరాతార్జునీయం' అనే కావ్యాన్ని రచించిన భారవి కవిని ఇతను ఆదరించినట్లుగా తెలుస్తున్నది. నరసింహవర్మ కాలంలోనే హుయాన్‌త్సాంగ్ సత్యప్రియులని, శ్రమజీవులని, వీరికి విద్యావ్యాసాంగాలలో శ్రద్ధాసక్తులు అధికమని చెప్పాడు. కాంచీపురంలో దాదాపు 100 బౌద్ధారామాలు, 80 దేవాలయాలు ఉన్నట్లుగా కూడా ఇతను తెలిపాడు. నలందా విశ్వవిద్యాలయానికి ఆచార్యుడైన ధర్మపాలుడి జన్మస్థలం కాంచీపురమని ఇతను రాశాడు.

*****

అధ్యాయం **8**

# ఢిల్లీ సుల్తానుల యుగం

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. మహ్మద్ ఘోరి గురించి రాయండి.**

జ. మహ్మద్ ఘోరి భారతదేశంలో ఇస్లాం రాజ్యాన్ని స్థాపించి, ఇస్లాం మత ఆధిపత్యాన్ని నెలకొల్పాలనే లక్ష్యంతో భారతదేశంపై దాడులు నిర్వహించాడు. ఇతడు క్రీ.శ. 1192 లో రెండవ తరైన్ యుద్ధంలో పృధ్వీరాజ్ చౌహాన్‌ను ఓడించడంతో భారతదేశంలో ఇస్లాం రాజ్యస్థాపనకు కారకుడయ్యాడు.

**2. కుతుబుద్దీన్ ఐబక్ గురించి రాయండి.**

జ. కుతుబుద్దీన్ ఐబక్ బానిసవంశ స్థాపకుడు మరియు మొట్టమొదటి ఢిల్లీ సుల్తాన్, భారతదేశంలో ఇస్లాం విజయానికి, ఇస్లాం మత వ్యాప్తికి చిహ్నంగా ఢిల్లీలో కుతుబ్ మినార్ నిర్మాణానికి పునాదులు వేశాడు. దీన్ని పూర్తి చేసినవాడు ఇల్‌టుట్ మిష్.

**3. మొదటి పానిపట్ యుద్ధం గురించి రాయండి.**

జ. మొదటి పానిపట్ యుద్ధం బాబర్‌కు చివరి ఢిల్లీ సుల్తాన్ ఇబ్రహీంలోధికి మధ్య క్రీ.శ. 1526 ఏప్రిల్ 21 న పానిపట్ మైదానంలో జరిగింది. ఈ యుద్ధంలో బాబర్ విజయాన్ని సాధించి ఢిల్లీలో మొగల్ వంశ అధికారాన్ని స్థాపించాడు.

**4. కబీర్ (క్రీ.శ. 1440-1510) బోధనల గురించి రాయండి.**

జ. కబీర్ మధ్యయుగంలో ప్రముఖ సంఘసంస్కకర్త, కుల వ్యవస్థ, విగ్రహారాధాన, కర్మఖండాలను, తీర్థయాత్రలను, 'మహిళల పరదా పద&ధతిని' వ్యతిరేకించాడు. దేవుడు ఒక్కడే అని కబీర్ విశ్వాసం. రాముడు-రహీం ఒక్కరే అని ప్రచారం చేశాడు. హిందు-ముస్లింల మైత్రికి కృషి చేశాడు. కబీర్ శిష్యులను 'కబీర పంథీస్' అంటారు. కబీర్ రచించిన దోహలకు 'బీజక్' అని పేరు.

**5. గురునానక్ (క్రీ.శ. 1469-1538) సూత్రాలు గురించి రాయండి.**

జ. గురునానక్ కాలూరామ్, తృప్తాదేవి దంపతులకు క్రీ.శ. 1469 సం॥లో తల్వండిలో గురునానక్ జన్మించాడు. భార్య సూలాఖని. ఢిల్లీ సుల్తాన్ల కాలంలో సుల్తాన్‌పూర్ రాష్ట్ర ధాన్యాగారంలో పనిచేశాడు. క్రీ.శ. 1494 సం॥లో జ్ఞానోదయం అయింది. ఇతడు గొప్ప పండితుడు. పర్షియా, హింది, పంజాబి భాషలను అధ్యయనం చేశాడు. గురునానక్ బోధనలు అన్నియు 'ఆదిగ్రంథ్' అనే పుస్తకం రూపంలో వెలువడ్డాయి.

**6. రామానుజాచార్యులు (క్రీ.శ. 1017-1137) బోధనల గురించి రాయండి.**

జ. భక్తి ఉద్యమకారులలో శంకరచార్యుని తరువాత రామానుజాచార్యుడు ప్రధానమైన వాడు. మోక్షం సాధించేందుకు శంకరాచార్యుని జ్ఞానా మార్గాన్ని కాదని మోక్షం మార్గాన్ని బోధించాడు. తన గురువు యాదవ్ ప్రకాశ్ బోధించిన ప్రపంచమంతా మయా, సంపూర్ణ ఎకేశ్వరోపాసన వంటి సిద్ధాంతాలను రామానుజాచార్యుడు వ్యతిరేకించాడు. భగవంతుని చేరుకునేందుకు భక్తి ప్రధానమార్గం. అన్ని కులాల వారు వారికి ఇష్టమైన దేవుడిని ఆరాధించేందుకు అర్హులేనని బోధించాడు. ఈయన 120 సం॥ల వయస్సులో సమాధి అయ్యాడు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. రజియా సుల్తానా గురించి వ్రాయండి.**

జ. భారతదేశ చరిత్రలోనే ఢిల్లీ సింహాసనాన్ని అధిష్టించిన మొట్టమొదటి మహిళాపాలకురాలు రజియా సుల్తానా. ఈమె క్రీ.శ. 1236 నుండి 1240 సం॥రం వరకు ఢిల్లీని పాలించింది. ఇల్‌టుట్‌మిష్ కుమారులు సమర్థులు కానందున తన కుమార్తె రజియాను ఢిల్లీ సుల్తాన్‌గా ప్రకటించాడు. ఆమె గొప్ప ధైర్యసాహసాలు ఉన్న స్త్రీ సైన్యాలను నడపడంలోను ప్రభుత్వ నిర్వహణలోను సమర్థురాలు. కాని ఒక స్త్రీ సుల్తాన్ కావడం తురుష్క సర్ధారులు అవమానంగా భావించారు. 40 మంది తురుష్క సర్ధారులు (చిహల్ గనీ) అనే కూటమిగా ఏర్పడి ఆమెకు వ్యతిరేకంగా కుట్రలు పన్నినారు. ఈ సర్ధారులలో ఉన్న విభేదాలను ఉపయోగించుకొని రజియా సుల్తానా మాలిక్ యాకూబ్ అనే అబిసీనియా ముస్లింను అశ్విక దళాధిపతిగా నియమించటంతో తురుష్క సర్ధార్లు తిరుగుబాటు చేశారు. రజియా ఢిల్లీ నుండి పారిపోయి భటిండా పాలకుడు ఆతునియాను వివాహం చేసుకొని, పెద్ద సైన్యాన్ని సమకూర్చుకొని ఢిల్లీ మీద దండెత్తింది. కాని మార్గమధ్యలోనే దంపతులు ఇద్దరు హత్యకు గురి అయ్యారు.

**2. బాల్బన్ రాజధర్మ స్వరూపం గురించి రాయండి.**

జ. బానిసవంశ సుల్తానులందరిలో కెల్ల అగ్రగణ్యుడు బాల్బన్. ప్రభువంశంలో పుట్టిన ఇతడిని మంగోలులు ఎత్తుకపోయి బానిసగా అమ్మేశారు. బాల్బన్ ఇల్‌టుట్‌మిష్ కొలువులో చేరి అతని ప్రేమాభిమానాలు పొంది క్రమంగా 'చిహల్‌గని" కూటమిలో సభ్యుడయ్యాడు. రజియా సుల్తానాకు ముఖ్య వేటగానిగా పనిచేశాడు. నసీరుద్దీన్ మరణానంతరం తానే ఢిల్లీ సుల్తానుగా ప్రకటించుకొని 1287 వరకు పాలించి గొప్ప సంస్కరణలు ప్రవేశపెట్టి, శాంతిభద్రతలను నెలకొల్పాడు. 'రాజరికం దైవదత్తం' అని, 'రాజు భూమండలంపై భగవంతుని ప్రతినిధి, నీడ అని బాల్బన్ భావించి ప్రజల్లో, అధికారుల్లో సుల్తాన్‌ట్ల భయం, గౌరవం పెంపొందేటట్లు కొన్ని నూతన రాజరిక సంప్రదాయాలను తన రాజదర్బార్‌లో ప్రవేశపెట్టాడు.

**నూతన రాజరిక సాంప్రదాయాలు ప్రవేశపెట్టుట**

పర్షియన్ సుల్తాన్ దర్బార్‌లో ఉన్న 'జమిన్ బోస్' 'పాయిబోస్' సుల్తాన్‌కు సాష్టాంగ నమస్కరించడం లేదా సుల్తాన్ పాదాలను గాని సింహాసనాన్ని గాని ముద్దుపెట్టుకోవడం ప్రవేశపెట్టాడు. దర్బార్‌లో విందు, వినోదాలు, తాగుడు, జూదం నిషేధించాడు. పరిహాస ప్రసంగాలను నిషేధించి నిరంతరం రాజుదుస్తుల్లోనే అధికారులకు, ప్రజలకు దర్శనమిచ్చేవాడు.

తాను ముద్రించిన నాణాలపై ఖలీఫా పేరును ముద్రించాడు. గుఢాచారి దళం, సైన్యం సహాయంతో తిరుగుబాట్ల అణిచివేశాడు. మంగోల్ దాడులను ఎదుర్కొవడమే గాక, వారిపట్ల అతిక్రూరంగా వ్యవహరించాడు. వర్తక, వాణిజ్య, వ్యవసాయాల వృద్ధికి కృషి చేస్తాడు.

**3. అల్లావుద్దీన్ ఖిల్జీ మార్కెటింగ్ సంస్కరణలు గురించి రాయండి.**

జ. ఢిల్లీ సింహాసనాన్ని అధిష్టించిన సుల్తానులందరిలో కెల్లా అగ్రగణ్యుడు అల్లావుద్దీన్ ఖిల్జీ. ఇతడు గొప్ప యుద్ధ వీరుడిగా, మంచి పరిపాలనా దక్షుడిగా పేరొందాడు. అల్లావుద్దీన్ ఖిల్జీ ప్రవేశపెట్టిన సంస్కరణలన్నింటిలో కెల్లా అతనికి శాశ్వత కీర్తిని ఆర్జించి పెట్టిన సంస్కరణ మార్కెట్ సంస్కరణలు.

**మార్కెట్ సంస్కరణలు**

అల్లావుద్దీన్ ఖిల్జీ ప్రభుత్వం చెల్లించే జీతంతో (234 టంకాలు) ఒక సాధారణ సైనికుడు సుఖంగా జీవించడానికి వీలుగా నిత్యావసర వస్తువుల ధరలను నిర్ణయించాడు. నిర్ధారిత సైనిక శిబిరాలున్న చోట సైనికులకు అవసరమైన ఆహారధాన్యాలు, వస్త్రాలు, పశువులు, బానిసలు మొదలైనవి విక్రయించే ఏర్పాట్లు చేశాడు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే వ్యాపారులు సరుకులను అమ్మాలి. ఈ నియమాలను ఉల్లంఘించిన, తప్పుడు తూకాలు, కొలతలు వాడిని వారిని కఠినంగా శిక్షించేవాడు. వ్యాపారస్తుడు తాను అమ్మే వస్తువులను పర్యవేక్షించడానికి దీవాన్-ఇ-రియాసత్, పహాన-ఇ-మండీ అనే రెండు శాఖలను స్థాపించాడు. దివాన్-ఇ-రియాసత్ శాఖకు అధిపతిగ "మాలిక్-యాకూబ్" అనే అధికారిని నియమించాడు.

**4. మహ్మద్ బిన్ తుగ్లక్ సంస్కరణలు గురించి రాయండి.**

జ. మహ్మద్ బిన్ తుగ్లక్ ఢిల్లీ సుల్తానత్‌ను క్రీ.శ. 1325 నుంచి 1351 వరకు పాలించాడు. యావత్ ఢిల్లీ సుల్తానుల్లో అత్యంత వివాదస్పద సుల్తానుగా సమకాలీన ఆధునీక చరిత్రకారులు ఇతన్ని వర్ణించారు. ఇతడు బహుభాషా కోవిదుడు. ఇతడు ఎంత దయాగ్రహృదయుడో అంత కోపిష్ఠి అందువల్ల చరిత్రకారులు ఇతన్ని "పిచ్చి తుగ్లక్"గా విరుద్ధ భావాల నిలయుడిగా పేర్కొన్నారు. ఇతడు ప్రవేశపెట్టిన సంస్కరణలు సదుద్దేశంతో అయినప్పటికి అవి వికటించి ప్రజల అప్యాయతకు అతన్ని దూరం చేశాయి.

1. **భూమి శిస్తును దో-అబ్ భూములపై పెంచడం :** మహ్మద్ బిన్ తుగ్లక్ రాజ్య ఆదాయాన్ని పెంచాలనే ఆశయంతో అత్యంత సారవంతమైన గంగా-యమున దో-అబ్ ప్రాంతంపై భూమి శిస్తును పెంచాడు. దురదృష్టవశాత్తు అదే సంవత్సరం (1325-26) అక్కడ కరువు సంభవించింది. అధికారులు అవేమి పట్టించుకోకుండా ఆ ప్రాంత రైతాంగం నుండి బలవంతంగా వసూలుకు పూనుకున్నారు. విషయం తెలుసుకున్న సుల్తాన్ శిస్తు వసూలును నిలిపివేసి 'దివాన్-ఇ-కోహి' అనే వ్యవసాయశాఖను ఏర్పాటు చేసి రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రయత్నం చేశాడు. కాని ఉద్యోగుల అవినీతివల్ల పథకం విఫలమై జరగాల్సిన నష్టం అంతా జరిగిపోయింది.
2. **రాజధాని మార్పిడి :** మహ్మద్ బీన్ తుగ్లక్ చేసిన సంస్కరణలన్నింటిలో తీవ్ర విమర్శకు గురైనది రాజధాని మార్పిడి. మంగోలుల దాడుల నుండి ఢిల్లీని దూరంగా ఉంచాలనే ఉద్దేశంతో రాజధానిని ఢిల్లీ నుండి దౌలతాబాదు 1327 లో మార్పు చేశాడు. కాని సామ్రాజ్య సరిహద్దులపై శత్రువుల దాడులు తీవ్రతరం కావడం, దౌలతాబాద్ వాతావరణం సుల్తాన్‌కు సరిపడనందువల్ల తిరిగి 1335 లో రాజధానిని ఢిల్లీకి మార్చాడు. ఈ సంఘటనతో ప్రభుత్వ ఖజానాపై భారంతో పాటు, ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురైంది.

3. **రాగి నాణాల ముద్రణ (టోకన్ కరెన్సీ) క్రీ.శ. 1329-1330 :** మహ్మద్ బిన్ తుగ్లక్ బంగారు, వెండి లోహాల కొరత మూలంగా తన రాజ్యంలో రాగి, ఇత్తడి నాణాల ముద్రణ పథకాన్ని ప్రవేశపెట్టాడు. ఇతడు స్పష్టమైన మార్గనిర్దేశనాలను జారీ చేయనందున ప్రతి కంసాలి ఇల్లు ఒక టంకశాలగా మారింది. ద్రవ్యం విలువ పడిపోయింది. తప్పును గ్రహించిన సుల్తాన్ పథకాన్ని రద్దు చేశాడు.

పాలన సంస్కరణతో పాటు తుగ్లక్ చేసిన రాజ్యవిస్తరణ దాడులు కూడా విఫలమైనవి. గుజరాత్‌లో చేలరేగిన తిరుగుబాటును అణిచివేయడానికి వెళ్ళి క్రీ.శ. 1351 సం॥లో 'థట్టా' సమీపంలో మరణించాడు. సుప్రసిద్ధ చరిత్రకారుడైన లేనపూల్ సుల్తాన్ మరణంతో 'అతని బాధ ప్రజలకు, ప్రజల బాధ అతనికి తప్పయి' అని పేర్కొన్నాడు.

**5. ఫిరోజ్ షా తుగ్లక్ ఆంతరంగిక విధానం గురించి రాయండి.**

జ. మహ్మద్ బిన్ తుగ్లక్ మరణించిన తరువాత అతని పినతండ్రి జబ్ కుమారుడైన ఫిరోజ్-షా తుగ్లక్ ఢిల్లీ సింహాసనాన్ని అధిష్టించి క్రీ.శ. 1351 నుంచి 1388 వరకు పాలించాడు. ఇస్లాం మత సిద్ధాంతాల పట్ల పూర్తి విశ్వాసం ఉన్నవాడు. సామాన్య ప్రజలు ఇతన్ని తండ్రిగా ఆరాధించారు. ఇతడు గొప్పకవి.

**ఫిరోజ్ షా తుగ్లక్ సంక్షేమ కార్యక్రమాలు :** ఫిరోజ్-షా తుగ్లక్ అంతరంగిక విధాన ముఖ్య లక్ష్యం శాంతియుగ పద్ధతుల ద్వారా ప్రజాసంక్షేమానికి పాటుబడటం.

1. ఫిరోజ్ షా తుగ్లక్ వ్యవసాయాభివృద్ధి కొరకు నీటిపారుదల సౌకర్యాలను కల్పించాడు. నష్టపోయిన రైతుల రుణాలను, పన్నులను రద్దు చేసి 'రైతుబాంధవుడి"గా పేరొందాడు.
2. సైనికులకు జీతాలిచ్చే పద్ధతిని రద్దు చేసి జాగీర్దారీ పద్ధతిని పునరుద్ధరించాడు.
3. "దివాన్-ఇ-ఖైరాత్" అనే శాఖను ఏర్పాటు చేసి అనాథలకు, వితంతువులకు, పేదలకు సహాయం చేసాడు.
4. "దార్-ఉల్-షిఫా" అనే వైద్యశాలను ఢిల్లీలో నిర్మించాడు.
5. యాత్రికుల సౌకర్యార్థం 200 సరాయిలను (ధర్మశాలలు) నిర్మించాడు.
6. బానిసలను పోషించడానికి ప్రత్యేక ఏర్పాట్లను చేశాడు.
7. 'అథా', 'బిఖ్' అనే రెండు కొత్త నాణాలను వెండి, రాగి మిశ్రమ లోహంతో ముద్రించి ప్రవేశపెట్టాడు.
8. ఇతడు పరమత సహనం లేని వాడు. హిందువులపై 'జిజియా' పన్నును వసూలు చేశాడు.
9. ఒరిస్సాపై దండెత్తి "జ్వాలముఖి" దేవాలయాన్ని దోచుకున్నాడు.
10. ఇతని కాలంలోనే ఫిరోజాబాద్, ఫతేబాద్, జానపూర్ మొదలైన నూతన పట్టణాలు నిర్మించబడ్డాయి.

*****

అధ్యాయం **9**

# మొగలుల యుగం

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. తాజ్‌మహల్ కీర్తిని చర్చించండి.**

జ. షాజహాన్ ఆగ్రాలో యమునా నది ఒడ్డున తన పట్టమహిషి ముంతాజ్ బేగం స్మృత్యర్థం తాజ్‌మహల్‌ను పాలరాతితో నిర్మించాడు. దీని రూప శిల్పి "ఉస్తాద్ ఖలీల్ ఇషా". 1631 లో తాజ్‌మహల్ నిర్మాణం ప్రారంభమై 1653 లో పూర్తయింది.

**3. హుమాయూన్ గురించి తెల్పండి.**

జ. బాబర్ తర్వాత మొగల్ సింహాసనాన్ని అధిష్టించినవాడు. అతని కుమారుడు నసీరుద్దీన్ హుమాయూన్ (1530–40, 1555–56). హుమాయూన్ అనగా "అదృష్టవంతుడు" అని అర్థం. కానీ ఇతడు దురదృష్టవంతుడు. హుమాయూన్ 1539 చేసా యుద్ధం, 1540 కనౌజ్ యుద్ధాలలో షేర్షా చేతిలో ఓడిపోయి రాజ్యభ్రష్టుడయ్యాడు. హుమాయూన్ పర్షియా చక్రవర్తి షాతమస్ప సహకారంతో 1555వ సంవత్సరంలో తిరిగి ఢిల్లీని ఆక్రమించుకొన్నప్పటికి ఇతడు కొద్దికాలానికే 1556 సంవత్సరంలో "దిన్‌ఫణ" అనే గ్రంథాలయ మెట్ల మీద నుండి ప్రమాదవశాత్తు కాలుజారిపడి ప్రాణం కోల్పోయాడు.

**4. బాబర్ నామ ప్రాధాన్యతను తెల్పండి.**

జ. మొగల్ సామ్రాజ్య స్థాపకుడైన బాబర్ "బాబర్ నామా" లేక "తుజుక్–ఇ–బాబరి" అనే పేరుతో టర్కీ భాషలో తన స్వీయచరిత్ర గ్రంథాన్ని వ్రాసుకొన్నాడు. తర్వాత కాలంలో ఇది పర్షియన్ భాషలోకి అనువదింపబడినది. ఈ గ్రంథం నాటి సమకాలీన పరిస్థితులకు దర్పణం పడుతుంది. ప్రపంచ శాస్త్రీయ కావ్యాలలో బాబర్ జ్ఞాపకాలను నిక్షిప్తం చేసిన గ్రంథాలలో ఒకటిగా "బాబర్ నామ" పరిగణించబడుచున్నది.

**5. దీన్–ఇ–ఇలాహి ముఖ్య లక్షణాలు తెల్పండి.**

జ. మొగల్ చక్రవర్తి అక్బర్ 1582 లో దిన్–ఇ–ఇలాహి అనే కొత్త మతాన్ని స్థాపించారు. ఇది హేతువాదంపై ఆధారపడి అన్ని మతాలను సమానంగా ఆదరించటం దీని ముఖ్య ఉద్దేశ్యం.

**6. ఇబాదత్ ఖానా గురించి రాయండి.**

జ. మొగల్ చక్రవర్తి అక్బర్ ఏ ఒక్క మత సిద్ధాంతాన్ని విశ్వసించలేదు. తన కొత్త రాజధాని ఫతేపూర్ సిక్రీలో 1575 లో ఇబాదత్ ఖానా అనే ప్రార్థనా మందిరాన్ని నిర్మించాడు. ఇందులో సర్వమత సమ్మేళనం జరిగేది.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. నూర్జహాన్ గురించి వివరించండి.**

జ. 1. **నూర్జహాన్ జన్మ వృత్తాంతం :** నూర్జహాన్ ఢిల్లీ సింహాసనంను పరిపాలించిన ఏకైక మొగల్ పాలకురాలు. ఈమె అసలు పేరు మెహరున్నీసా. ఈమె తల్లిదండ్రులు అస్మత్ బేగం, ఘియాస్ బేగ్. మియాన్ బేగ్ పర్షియా, దేశంలోని ఖొరాసాన్ వాస్తవ్యుడు. జీవనోపాధి కోసం ఇతడు మాలిక్ మసూద్ అనే వర్తకుడు భారతదేశం వస్తుండగా ఘియాస్ బేగ్ భార్య అస్మత్ బేగం మార్గమధ్యలో "నూర్జహాన్" ప్రసవించెను. ఘియాస్ బేగ్ భారతదేశం వచ్చిన తరువాత అక్బర్ ఆస్థానంలో ఉద్యోగం సంపాదించినాడు. తదనంతరం తన తెలివితేటలతో మేధస్సుతో అంచెలంచెలుగా ఎదిగి కాబూల్ సుభాకు దివాన్ అయ్యెను. ఇతని కుమార్తె అయిన మోహర్ ఉన్నిసాను అక్బర్ కుమారుడు అయిన జహంగీరు ప్రేమించినాడు. అక్బరు చక్రవర్తికి ఈమెను జహంగీర్ పెళ్ళి చేసుకోవడం ఇష్టంలేదు కావున అక్బరు మోహర్ ఉన్నిసాను "అలీ ఖులీ బేగ్' లేదా షేర్ ఆఫ్ఘన్‌కి ఇచ్చి పెళ్లి జరిపించినాడు.

2. **జహంగీర్ నూర్జహాన్‌ను పెళ్లి చేసుకొనుట (1611) :** జహంగీర్ మొఘల్ సింహాసనం అధిష్టించగానే మెహర్ ఉన్నిసాను పెళ్లి చేసుకోవాలనే ఉద్దేశ్యంతో బెంగాల్ పాలకుడు మెహర్ ఉన్నీసా భర్త అయిన ఆలీ ఖులీ బేగ్ మీద రాజద్రోహం అనే నేరం మోపి అతనిని హత్య చేయించి మెహరున్నీసాను ఢిల్లీకి రప్పించి క్రీ.శ. 1611 సం.లో ఈమెను వైభవంగా పెళ్లి చేసుకొనెను. జహంగీర్ ఆమెకు నూర్ మహల్ (అంతపుర వెలుగు), నూర్జహాన్ (ప్రపంచ సుందరి) అనే బిరుదులు ప్రసాదించెను.

3. **నూర్జహాన్ పరిపాలన బాధ్యతలను స్వీకరించుట :** నూర్జహాన్ తన అందచందములచే జహంగీర్‌ను తన చేతిలో కీలు బొమ్మగా చేసుకొని రాజ్యపాలన కార్యములను చేపట్టెను. ఆమె సమక్షములో జహంగీర్ సర్వం మునిగి పొయ్యేవాడు. "గిన్నెడు మాంసమునకు గ్లాస్ ద్రాక్ష సారాయికి" బానిస అయినా అధికారమును మొత్తం భార్యకి అప్పగించినాను అని తన స్వీయ చరిత్రలో పేర్కొన్నాడు.

4. **నూర్జహాన్ జుంతా :** నూర్జహాన్ తన అధికారమును వర్ధిల్లడానికి ఒక ముఠాను ఏర్పాటు చేసినది. ఇందులో ఖుర్రం, అసఫ్ ఖాన్, మహబత్ ఖాన్, అస్మత్ బేగమ్, షహర్యార్ అనే సభ్యులు కలరు. వీరి సహకారముతో కోల్పోయిన మొగల్ ప్రాభవాన్ని పునరుద్ధరించడానికి కృషి చేసినది.

5. **నూర్జహాన్ పరిపాలన విధానం :** నూర్జహాన్ అక్బర్ పరిపాలన విధానం అనుసరించి మొగల్ చక్రవర్తుల వలె పాలించెను. ఈమె నాణెములను ముద్రించి వాటిపై భర్త పేరుతో పాటు తన పేరును ముద్రించెను. నూర్జహాన్ దయార్ద్ర హృదయులు బీదలకు దిక్కులేని అనాధలకు దానధర్మములను చేసినది. అనాధలకు ఒక ధర్మాశ్రమమును ఏర్పాటు చేసినది. ఈమె 500 మంది అనాధ ముస్లిం బాలికలకు వివాహం జరిపించినది. ఈమె స్వయంగా అనేక అత్తరులను తయారు చేసినది. నూర్జహాన్ అనవసరపు ఖర్చు తగ్గించి పరిపాలనను పటిష్టపర్చినది. భర్త త్రాగుబోతు అయినపుడు పరిపాలన భారాన్ని స్వీకరించి రాజ్యం ఆన్యుల పరంకాకుండా కాపాడినది. మరియు మహబత్ ఖాన్ బారి నుంచి కూడా మొగల్ సామ్రాజ్యాన్ని కాపాడగలిగినది.

6. **నూర్జహాన్ మరణం :** ఖుర్రంతో జరిగిన వారసత్వ యుద్ధంలో నూర్జహాన్ ఓడిపోయి, క్రీ.శ. 1627 సం.లో మొగల్ సింహాసనం షాజహానుకు అప్పగించి నూర్జహాన్ లాహెూర్‌కు వెళ్ళి, సం.నకు లక్ష రూపాయల భరణంతో తన శేష జీవితం గడిపి క్రీ.శ. 1645 సం.లో "షాద్రా" అనే ప్రాంతంలో మరణించినది.

**2. అక్బర్ అనుసరించిన రాజపుత్ర విధానం గురించి తెలపండి.**

జ. **ఉపోద్ఘాతము :** అక్బర్ పరిపాలన కాలం నాటికి మొఘల్ సామ్రాజ్యం దక్షిణ భారతదేశంలో విస్తరించినది. అక్బర్ తన సామ్రాజ్యం సుస్థిరంగా ఉండాలన్న మొగల్ సామాజ్యం విస్తరించాలన్న రాజపుత్రుల సహకారం చాలా అవసరం అయినందువల్ల వారిని దారిలోకి తెచ్చుకోవడానికి సామ, దాన, దండోపాయాలను ఉపయోగించాడు.

**అక్బర్ రాజపుత్రులను మచ్చిక చేసుకోవడానికి గల కారణములు**

1. అక్బరు సైన్యములో, ఉద్యోగములో, ఆస్థానములో అనేక జాతుల వారు ఉన్నారు. ఉదా : ఇరానీ తురానీ ఆఫ్ఘన్, ఉజ్బేగ్, మంగోలియన్ జాతులు.
2. ఈ వర్గాల మధ్య ఐక్యత లోపించడమే కాకుండా సమయం చిక్కితే చక్రవర్తిని పదవి నుంచి తొలగించి వీరు ఆధిపత్యం చెలాయించాలని చూసేవారు.
3. అక్బరు బంధువులు మిత్రులు ముఖ్యముగా మొహం అంటే, ఆమె కుమారుడు మొఘల్ సింహాసనం అధిష్టించుటకు ప్రయత్నించారు.
4. ఈ కారణం వలన అక్బరు విశ్వాసపాత్రులు, శూరులు అయిన రాజపుత్రుల స్నేహం అంగీకరించక తప్పలేదు.
5. హిందూ దేశమున హిందూ ప్రజలు అందులో యోధాగ్రేసులైన రాజపుత్రుల సహకారం లేనిదే మొగల్ సామ్రాజ్యం మనుగడ సాధించలేదని అక్బరు రాజకీయ వివేకముతో గ్రహించెను.
6. నాడు రాజపుత్రులందరూ ఐక్యతతో లేరు వారంతా సమైక్యతతో తనను ఎదిరించలేరు అని అందులో కొందరైన తనకు సహకరిస్తారు అని అక్బరు ఆశించాడు.

**అక్బరు రాజపుత్రులతో వైవాహిక సంబంధాలు పెట్టుకొనుట**

1. అక్బరు తనకు లొంగిపోయిన రాజపుత్ర పాలకుల కుమార్తెలను వివాహం చేసుకున్నాడు.
2. అక్బరు మొదట అంబరు ప్రభువైన రాజా బిహారీమల్ కుమార్తె మరియు ఉజ్ జమానిని పెళ్ళి చేసుకున్నాడు.
3. అంతేకాకుండా బికనీరు, జైసల్మేరు, జోధుపూర్ రాజా కుమార్తెలను పెండ్లి చేసుకొనేను.
4. తన కుమారుడైన సలీముకు రాజా భగవాన్ దాసు కుమార్తెను ఇచ్చి వివాహం జరిపించినాడు.

**రాజపుత్రులకు ఉద్యోగములు ఇవ్వడం**

1. రాజపుత్రుల మద్ధతును సంపాదించటం కోసం వారికి మిగతా జాతుల కంటే ఉన్నతమైన పదవులను ఇవ్వటం జరిగింది.
2. బిహారీమల్ కుమారుడైన భగవాన్ దాసుకు అతని మానవుడైన మాన్ సింగ్‌కు తన కొలువులో ఉన్నత పదవులు ఇచ్చెను (మున్సబ్‌దారి పదవులు).
3. రాజా తోడర్‌మల్ ఆర్థిక మంత్రిగా నియమించాడు.
4. బీర్బల్‌ను ఆస్థాన విదూషకుడిగా, తాన్‌సేన్‌ను ఆస్థాన సంగీతకారుడిగా నియమించాడు.

**ముగింపు :** ఈ విధముగా అక్బరు చక్రవర్తి రాజపుత్రులతో సంబంధాలు పెట్టుకొని ఉన్నత ఉద్యోగాలలో నియమించడం ద్వారా యోధులైన రాజపుత్రుల అండతో భారతదేశంలో మొఘల్ సామ్రాజ్యాన్ని పటిష్టపరిచినాడు.

అందుకే "కల్నల్ టాడ్" అనే చరిత్రకారుడు రాజపుత్రుల స్వేచ్ఛను హరించిన మొదటి వ్యక్తి అక్బరు అని అన్నాడు.

**3. మొఘల్ చక్రవర్తుల సాంస్కృతిక సేవలను వర్ణింపుము?**

జ. **ఉపోద్ఘాతము :** మొఘల్ చక్రవర్తులు అందరూ సాంస్కృతిక రంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. వారి కాలంలో వాస్తు, శిల్ప, కళలు సంగీతం, సాహిత్యం, చిత్రలేఖనం మొదలైన వాటిని తొలి మొగల్ చక్రవర్తులు షాజహాన్ వరకు బాగా పోషించారు.

**సాంస్కృతిక ఆధారాలు**

1. **బాబర్ (1526–30) :** మొఘల్ చక్రవర్తులలో బాబర్ మొదటివాడు. బాబర్ టర్కీ, పారశీక భాషలలో గొప్ప కవి. అతని స్వీయ చరిత్ర "బాబర్ నామా". అతను టర్కిష్ భాషలో గొప్ప గద్య రచయిత అని తెలుస్తున్నది.
2. **హుమయూన్ (1530–40, 1555–56) :** కవిత్వాన్ని అభిమానించి గణిత, ఖగోళ, జ్యోతిష్య శాస్త్రాలను అభ్యసించాడు. ఈయన పండితులను, తత్త్వవేత్తలను ఆదరించెను. గుల్ బదన్ భేగం "హుమాయూన్ నామా" అనే గ్రంథాన్ని వ్రాసినది.
3. **అక్బర్ (1556–1605) :** సుదీర్ఘమైన అక్బర్ పరిపాలన కాలం సారస్వతాభివృద్ధికి అనుకూలముగా ఉన్నది. అక్షరజ్ఞానం లేని అక్బర్ విద్యాభివృద్ధికి ప్రాధాన్యత కల్పించాడు. అక్బర్ కాలంలో అబుల్ ఫజల్, నిజాముద్దీన్ మొదలగు ప్రముఖ చారిత్రక గ్రంథాలు వ్రాశారు. అబుల్ ఫజల్ వ్రాసిన "ఐనీ–ఇ–అక్బర్", అక్బర్ కాలంనాటి పరిస్థితులను వివరిస్తుంది. రాజతరంగణి, లీలావతి గ్రంథాలు పర్షియా భాషలలోకి అనువదించారు. బదౌని "ముంతకాబ్–ఉల్–ముబాబ్" అనే గ్రంథాన్ని, నిజాముద్దీన్ ఔలియా తబాకత్–ఇ–అక్బర్ వంటి గ్రంథాలు రాశారు.
4. **జహంగీరు (1605–27) :** అక్బర్ అనంతరం సారస్వతాభివృద్ధికి కృషి చేసినది జహంగీరు. ఇతడు తన స్వీయ చరిత్రను "తుజూక్–జహంగీర్"ను పర్షియన్ భాషలో రాశాడు. ఈయన పోషణలో "మీర్జా ఘియాస్ బేగ్", నక్వీబ్ ఖాన్, మూతమీద్ ఖాన్ మొదలైన వారు ఆధారణ పొందారు.
5. **షాజహాన్ (1627–1658) :** షాజహాన్ ఆస్థానంలో పారశీక, సంస్కృత హిందీ మొదలైన భాషలలో ప్రసిద్ధులు అయిన కవులు ఉండేవారు. వీరిలో జగన్నాథ పండితుడు గొప్ప సంస్కృత పండితుడు. ఇతడు రసగంగాధరం, గంగాలహరీ గ్రంథాలను రచించాడు.

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. మొగల్ పరిపాలనలోని ప్రధాన అంశాలను తెలపండి.**

జ. మొగల్ సామ్రాజ్యం సుమారు రెండు వందల సంవత్సరాల పాటు దేదీప్యమానంగా వెలుగొందేందుకు వారు ప్రవేశపెట్టిన పరిపాలనా విధానమే కారణం. పరిపాలనా విధానానికి నిర్మాత అక్బర్, బాబర్ మొదలుకొని షాజహాన్ వరకు ఉన్న మొగల్ పాలకులందరూ ఉదార విధానాన్ని అనుసరించారు. సుల్తానులు స్వయంగా పాలనలో శ్రద్ధవహించడం విశేషం. వీరి పాలనా విధానంలోని ముఖ్యాంశాలు.

1. **కేంద్ర పాలన :** మొగల్ పాలనలో సుల్తాన్ అత్యున్నత అధికారి. పరిపాలన అంతా అతని చేతుల్లోనే కేంద్రీకృతమై ఉండేది. సుల్తాను పరిపాలనలో సహకరించేందుకు మంత్రిమండలి ఉండేది. వారు

| | | |
|---|---|---|
| వకీల్ | - | ప్రధానమంత్రి |
| వజీర్ | - | ఆర్థికమంత్రి |
| మీర భక్షీ | - | యుద్ధ మంత్రి |
| మీర్-ఇ-సదర్ | - | దానధర్మాల మంత్రి |
| చీఫ్ క్వాజీ | - | న్యాయమంత్రి |

మొదలుగువారు ఉండేవారు. వీరు సుల్తాన్ ఆశీస్సులు లభించినంత కాలం పదవిలో కొనసాగేవారు. **పరిపాలన విభాగాలు :** మొగల్ పాలకులు పరిపాలనా సౌలభ్యం కోసం రాజ్యాన్ని సుభాలుగా, సర్కార్లుగా, పరగణాలుగా తిరిగి గ్రామాలుగా విభజించారు. పరిపాలనలో చివరి విభాగం గ్రామం. సుభా పైన అధికారి సుభేదార్. దివాన్, ఖాజీ, భక్షీ, వాక్యానావిస్, కొత్వాల్‌లు సుభేదాలకు సహకరించేవారు. సర్కార్ల పైన అధికారి ఫౌజ్ దార్. బితుక్షి, ఖజానాదార్లు ఫౌజ్‌దారుకు సహకరించేవారు.

పరగణాపైన అధికారి షిక్ దారి గ్రామపంచాయితి గ్రామపాలన నిర్వహించేది.

2. **సైనిక పాలన :** మొగల్ పరిపాలనా కాలం నాటి సైన్యాన్ని మూడు తరగతులుగా విభజించవచ్చు. 1. సిద్ధసైన్యం 2. అమీర్ సైన్యం 3. ఉద్యోగుల పోషణలో ఉన్న సైన్యం (మన్సబ్‌దారి సైన్యం). అక్బర్ మాత్రం రెండు తరగతుల సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఒకటి సిద్ధ సైన్యం. ఇది చక్రవర్తి ఆధీనంలో ఉంటుంది. రెండవది మున్సబ్ దారి సైన్యం. ఉద్యోగుల పోషణలో ఉంటుంది. మన్సబ్ అంటే హోదా లేదా ఉద్యోగం అని అర్థం. సైన్యాన్ని పెంచి పోషించే ఉద్యోగులను మన్నదారులు అని అంటారు. నాడు 10 నుండి 10 వేల వరకు అశ్వికులను పోషించే 33 తరగతుల మన్సబ్‌దారులు ఉన్నారు. అక్బర్ చివరి రోజుల్లో 12 వేల అశ్వికులను నియత్రించే మన్న దారులను కూడా నియమించాడు. రాజామాన్ సింగ్, మీరాఅజీజ్ కోకాలు పెద్ద మన్సబ్‌దారులుగా అక్బర్ కాలంలో నియమింపబడ్డారు.

3. **రెవిన్యూ సంస్కరణలు :** అక్బర్ భూమిశిస్తు విధానంలో షేర్షా యొక్క అడుగుజాడల్లో నడిచాడు. అక్బర్, రెవిన్యూమంత్రి రాజా తోడర్ మాల్ సహకారంతో 'బందోబస్తు విధానం' అనే నూతన భూమిశిస్తు విధానాన్ని శాస్త్రీయ పద్ధతిలో ప్రవేశపెట్టాడు. ఘాజ్-ఇ-ఇలాహి అనే కొలబద్దను ఉపయోగించి భూములను సర్వే చేయించాడు. పోలజ్, పాటి, చాచర్, బంజర్ అనే నాలుగు భాగాలుగా విభజించి వాటిల్లో ఒక్కోదాన్ని తిరిగి ఉత్తమ, మధ్యమ, అధమ అనే భాగాలుగా విభజించాడు. ఫలసాయంలో 1/3వ వంతు భూమి శిస్తుగా నిర్ణయించాడు. రైతులు భూమిశిస్తును ధన రూపంలో గాని లేదా ధాన్యరూపంలోగాని ప్రభుత్వానికి నేరుగా చెల్లించే వసతిని కల్పించాడు. దీనికే 'రైత్వారీ విధానం' అని పేరు. కరువు కాటకాలు సంభవించినపుడు శిస్తు వసూళ్ళను ఆపు చేసి జిజియా, తీర్థ యాత్రికులపై పన్నులు అక్బర్ రద్దు చేశాడు.

4. **ఝరోకా-ఇ-దర్శన్ :** మొగల్ పాలనా కాలంలో సుల్తాన్ అత్యున్నత న్యాయాధికారి. మొగల్ పాలకులు క్రీ.శ. 1605 సంవత్సరం నుంచి ఆగ్రాలోని దివాన్-ఇ-ఖాస్ భవనంపైన న్యాయసింహాసనం అధిష్టించి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేవారు.

5. **మొగల్ కాలం నాటి సామాజిక వ్యవస్థ :** మొగలుల కాలంనాటి సమాజం భూస్వామ్య లక్షణాలు కలిగి ఉండేదని ఆర్.సి. మజుందార్, రాయ్ చౌదరి అభిప్రాయపడ్డారు. సుల్తాన్ తర్వాత ఉన్నతవర్గం, మధ్యతరగతి,

పేదవారు ఉండేవారు. నాటి పేదవారి పరిస్థితి దారుణంగా ఉండేది. నాడు పితృస్వామ్య వ్యవస్థ, వరకట్న ఆచారం, సతీసహగమనం అమల్లో ఉండేది. అక్బర్ సతీసహగమన నిషేధానికి, స్త్రీ విద్య పట్ల శ్రద్ధ కనబరిచాడు.

6. **మొగల్ మత విధానం :** ఔరంగజేబు మినహా ప్రఖ్యాతి చెందిన మొగల్ సుల్తానులందరూ మతసహన విధానాన్ని అనుసరించారు. ఔరంగజేబు అనుసరించిన మతవిధానం మొగల్ సామ్రాజ్య పతనానికి కారణమైంది. అక్బర్ క్రీ.శ. 1528 లో 'దిన్-ఇ-ఇలాహి' మతాన్ని స్థాపించి తన ఉదారమత విధానాన్ని ప్రకటించుకున్నాడు. అంతకుముందే యాత్రికులలో పన్నును, జిజియా పన్నులను రద్దు చేశాడు.

7. **మొగల్ కాలం నాటి కళా, సాంస్కృతిక రంగాలు :** మొగల్ పాలకులు, కళా సాంస్కృతిక రంగాలకు ఎనలేని సేవ చేశారు. ఔరంగజేబు మినహా మిగతావారంతా పండితులు, శిల్పులు, చిత్రకారులను పోషించారు. జహంగీర్ మంచి చిత్రలేఖకుడు. షాజహాన్ కాలంలో శిల్పకళ ఉన్నత స్థితికి చేరి స్వర్ణయుగంగా పేరొందింది. ఇతడు తాజ్‌మహాల్, ఎర్రకోట, మోతీమసీదు మొదలగు అనేక నిర్మాణాలను చేపట్టి "ఇంజనీర్ రాజు"గా పేరొందాడు. అక్బర్ చిత్రకళలో పర్షియన్ విధానాన్ని ప్రవేశపెట్టాడు.

**ముగింపు :** మొగల్ పాలకులు ప్రజా సంక్షేమాన్ని కాంక్షించి సమర్థవంతమైన పాలనను అందించారు. సువిశాల సామ్రాజ్యం. పటిష్ఠమైన సైన్యం, ఆర్థికాభివృద్ధి, సాంస్కృతిక ప్రగతిని సాధించడం ద్వారా మొగలులు భారతీయ సంస్కృతీ ఔన్నత్యానికి దోహదం చేసి సమకాలీన ప్రపంచంలో ప్రత్యేకతను సంతరించుకున్నారు.

**2. షేర్షా పరిపాలన సంస్కరణలు గురించి వివరించండి.**

జ. **ఉపోద్ఘాతం :** షేర్షా ఢిల్లీలో మొఘలులను ఓడించి అధికారులను వశపరచుకొని ఆఫ్ఘనుల అధికారాన్ని నెలకొల్పడమే కాకుండా దానికి అవసరం అయిన పరిపాలన విధానాన్ని అమలు జరిపినాడు. షేర్షా గొప్ప యోధుడు మాత్రమే కాకుండా పరిపాలనవేత్తగా గుర్తింపు పొందాడు. పరిపాలించినది కేవలం ఐదు సంవత్సరములే (1540-1545) అయిన ఈ కాలంలోనే యనేక సంస్కరణలు అమలు జరిపి గుర్తింపు పొందాడు. పరిపాలన విధానంలో ఇతడు అక్బర్ చక్రవర్తికి మార్గదర్శకుడు.

1. **కేంద్ర ప్రభుత్వం :** కానుంగో చరిత్రకారుని అభిప్రాయం ప్రకారం షేర్షా ఆఫ్ఘన్ పాలకులలో కెల్లా గొప్పవాడు. సైనిక సామర్థ్యం గలవాడు. దీనిని బట్టి షేర్షా రాజ్యంలో సర్వోన్నత అధికారి. అతడే శాసనాధికారి. న్యాయాధికారి కార్యనిర్వాహణాధికారి. మొత్తం మీద షేర్షా నిరంకుశ అధికారి. ఈయన ప్రజా సంక్షేమం కాంక్షించి పౌర రాజకీయ అధికారములను నిర్వహించును. దేశమున శాంతి భద్రతలను నెలకొలుపుట, నేరములను అణుచుట, విదేశాల నుండి ప్రజలను రక్షించుట అతని ముఖ్య విధులు. షేర్షా పరిపాలన విధానంలో సహకరించడానికి ఒక మంత్రిమండలి కలదు. వారు

| | |
|---|---|
| వజీరు | - ప్రధానమంత్రి మరియు ఆర్థికమంత్రి. |
| దివాన్-ఇ-అరీజ్ | - సైనికమంత్రి |
| దివాన్-ఇ-రసాలత్ | - విదేశాంగ మంత్రి |
| దివాన్-ఇ-ఇన్ షా | - శాసనములు, రాజు ఉత్తర్వులు పరిశీలించి వాటిని అమలు పరచే మంత్రి. |
| దివాన్-ఇ-ఖాజీ | - న్యాయశాఖ మంత్రి |
| దివాన్-ఇ-బరీద్ | - గూఢచార శాఖామంత్రి |

2. **రాజ్య విభజన :** షేర్షా పరిపాలన సౌలభ్యం కోసం తన రాజ్యమును మొదట సర్కారులుగా, సర్కారులను పరగణాలుగా, పరగణాలను గ్రామాలుగా విభజించాడు.

**సర్కారులు :** షేర్షా తన సామ్రాజ్యములో 47 సర్కారులను ఏర్పాటు చేశాడు. ఇందులో ముఖ్యాధికారిగా షిర్దార్-ఇ-షిక్దారన్, మున్సిఫ్-ఇ-మున్సిఫన్, షిర్దారు శాంతిభద్రతలను, మున్సిఫన్ రెవిన్యూ విధులను పరిష్కరించేవాడు.

**పరగణా :** ఇది కొన్ని వందల గ్రామాల సముదాయం. షేర్షా రాజ్యంలో మొత్తం 180 పరగణాలు కలవు. పరగణాలో ముఖ్యాధికారులు షిర్దార్, మున్సిఫ్, పోతేదార్.

**గ్రామం :** పరిపాలన విభాగంలో చివరి విభాగం గ్రామం. గ్రామ పరిపాలనను గ్రామ పంచాయితీలు నిర్వహించేవి. వీరికి సహాయంగా పట్వారీ, చౌకీదార్ అను ఉద్యోగులు కలరు.

3. **సైనిక సంస్కరణలు :** సైనిక పాలన విషయములో షేర్షా అల్లా ఉద్దీన్ ఖిల్జీ అడుగుజాడలలో నడిచినాడు. సామంతుల సైన్యంపై ఆధారపడక కేంద్ర ప్రభుత్వమునకు శాశ్వత సైన్యం నిర్మించినాడు. వేలాదిమంది ఆఫ్ఘన్ సైనికులను సైన్యంలో చేర్చుకుని సైన్యమును పటిష్టం చేసుకున్నాడు. షేర్షా సైన్యములో లక్షా యాభై వేల అశ్విక దళం, 25000 కాల్బలం, 500 గజదళం వీటితో పాటు ఫిరంగిదళం, తుపాకీ దళం ఉండేవి. సైనికులు చక్రవర్తిని మోసం చేయకుండా ఉండటానికి కొన్ని సంస్కరణలు చేసినాడు. షేర్షా, సైనికులకు నెల నెల జీతాలు ఇచ్చే పద్ధతిని ప్రవేశపెట్టి జాగీరులు ఇచ్చే పద్ధతిని రద్దు చేశాడు. సైనికులు యుద్ధ గుర్రములను మార్చకుండా నిరోధించుటకు వాటికి రాజ ముద్రికలను ముద్రించాడు. సైనికుల వివరములను తెలుపు హాజరు పట్టీని ప్రవేశపెట్టినాడు. సైనికులను ఎంపిక చేసుకునేటప్పుడు మతానికి జాతికి ప్రాధాన్యత ఇవ్వక సామర్థ్యములకే ప్రాధాన్యత ఇచ్చాడు. హిందువులను కూడా పెద్ద సంఖ్యలో సైనికులుగా చేర్చుకున్నాడు.

4. **రెవిన్యూ సంస్కరణలు (భూమి శిస్తు విధానం) :** రైతుల శ్రేయోభివృద్ధి కొరకు షేర్షా అనేక రెవిన్యూ సంస్కరణలు చేసినాడు. భూమిని సర్వే చేయించి భూసారంను బట్టి పండే పంటను బట్టి భూమిని 3 రకాలుగా విభజించినాడు. అవి ఏమనగా 1) ఉత్తమ 2) మధ్యమ 3) అధమ ప్రతి విభాగంలో పండిన పంటలో 1/3 వ వంతును పన్నుగా నిర్ణయించాడు. ఈ పన్నును ధన రూపంలో గాని, ధాన్య రూపంలో గాని చెల్లించవచ్చు. రైతులకు భూమిపై యాజమాన్య హక్కు కల్పించి పట్టాను ప్రసాదించినాడు. అలాగే రైతులకు ప్రభుత్వం పట్ల బాధ్యతలను తెలియచేస్తు వారి వద్ద నుండి 'కాబూలియత్' అనే పత్రమును ఇచ్చినాడు. కరువు కాటక సమయాన ప్రభుత్వం రైతులకు ఋణాలను నొసంగెను. భూమి శిస్తు ప్రభుత్వ అధికారులకు చెల్లించు విధానంను ప్రవేశపెట్టనాడు. ఛిగా అనే కొలత విధానమును ప్రవేశ పెట్టినాడు.

5. **న్యాయపాలన వ్యవస్థ :** దేశమంతటికి అత్యున్నత న్యాయ స్థానం రాజదర్బారు. ఎటువంటి వివక్షత చూపక ప్రజలందరికి సమాన న్యాయం అందించినాడు. న్యాయస్థానం నందు కుల, మత, వర్గ, బంధుప్రీతికి ప్రాధాన్యత ఇవ్వలేదు. న్యాయం నిష్పక్షపాతముగా ఉండేది. అందువలన షేర్షా న్యాయ విధానంలో "న్యాయ సింహుడు" అనే బిరుదును పొందినాడు. గ్రామములందు గ్రామ పంచాయితీలు క్రింది న్యాయస్థానములు యందు ఖాజీలు అమీన్, మున్సిఫ్‌లు న్యాయాధికారులుగా ఉండేవారు.

6. **పోలీస్ పాలన సంస్కరణలు :** షేర్షా తన రాజ్యంలో రక్షక భట వ్యవస్థను పటిష్టం చేసినాడు. సర్కారులలో ప్రధాన షిక్దారు, పరగణలో షిక్దారు గ్రామంలో ముఖద్దము పోలీస్ విధులు నిర్వహించేవారు.

7. **నాణెముల ముద్రణ :** వర్తక వ్యాపారములను పెంపొందించుటకు షేర్షా గందరగోళమునకు కారణం అయిన పాత నాణెములను రద్దు చేసి నూతన నాణెములను ముద్రించి వాటి విలువలను నిర్ణయించినాడు. ఈయన ప్రవేశపెట్టిన నాణములలో "దామ్" అనే వెండి రూపాయ ప్రధానమైనది. ఇది 1835 వరకు అమలులో ఉన్నది.
8. **రహదారుల నిర్మాణం :** ప్రజాహితం కోసం షేర్షా నాలుగు ముఖ్య రహదారులను నిర్మించాడు. అవి. 1) బెంగాల్ లోని సోనార్ గాం నుంచి సింధూ నది వరకు 2) ఆగ్రా నుంచి బుర్హాన్ పూర్ 3) ఆగ్రా నుంచి జోధ్‌పూర్ 4) చిత్తోడ్ నుంచి ముల్తాన్ వరకు.
9. **ప్రజాహిత సౌకర్యాలు :** 1) షేర్షా వ్యాపారం పెంపొందించుటకు దేశంలో రెండు చోట్ల పన్నులు విధించినాడు. 2) హిందూ చక్రవర్తుల వలె బాటలకు ఇరువైపుల చెట్లను నాటించి బావులను త్రవ్వించినాడు. 3) 1700 సత్రములను బాటసారులు విశ్రాంతి తీసుకొనుటకు నిర్మించినాడు. ఇవి తపాలా సర్వీసులుగా, మార్కెట్ కేంద్రాలుగా ఉపయోగపడ్డాయి.
10. **భవన నిర్మాణం :** షేర్షా గొప్ప భవన నిర్మాత. నిర్మాణంలో ఢిల్లీలోని పురాణ ఖిల్లా, జీలం నది ఒడ్డున "రోహటాస్ దుర్గం", ససారాంలోని షేర్షా సమాధి ముఖ్యమైనవిగా చెప్పవచ్చు.
11. **మత విధానం :** షేర్షా సున్నీ మతస్తుడు. అయినను పరమత సహనం ప్రదర్శించాడు. షేర్షా హిందువులను ప్రేమించి వారికి నూతన ప్రభుత్వ యంత్రాంగంలో అనేక పదవులు ఇచ్చినాడు. కానీ జోద్‌పూర్ దండయాత్ర సమయంలో హిందూ దేవాలయమును ధ్వంసము చేసి అనేకమంది హిందువుల అమానుషముగా ప్రవర్తించినాడు. ఇది అతనిలో పరమత ద్వేషం ఉన్నట్లు విధితం అవుతున్నది.

**ముగింపు :** షేర్షా పాలించినది కేవలం 5 సం॥లు మాత్రమే ఐన ఈ కాలంలో గొప్ప సంస్కరణలు జరిపి గొప్ప పాలకుడిగా రైతు బంధవుడుగా, న్యాయసింహుడిగా పేరుగడించాడు.

✻✻✻✻✻

అధ్యాయం **10**

# మరాఠాల విజృంభణ ప్రాంతీయ రాజ్యాలు

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. దాదాజీ కొండదేవ్**

జ. శివాజీ తండ్రి షాజీభాన్‌స్లే శివనేరు దుర్గాన్ని కోల్పోవడంతో శివాజీ దాదాజీ కొండదేవ్ రక్షణలో పెరిగి పెద్దవాడయ్యాడు. సమర్థుడు, ప్రజ్ఞాశాలి, బ్రాహ్మణుడు అయిన దాదాజీ శిక్షణలో శివాజీ యుద్ధ విద్యలలో ఆరితేరిన యోధుడిగా తీర్చిదిద్దబడ్డాడు. శివాజీ తన సంరక్షుకుడైన కొండదేవ్‌కు పూనా జాగీరిచ్చి గౌరవించాడు.

**2. సమర్థ రామదాసు**

జ. భక్తి ఉద్యమ ప్రబోధకుడైన సమర్థరామదాసు శివాజీ యొక్క రాజకీయ గురువు. ఇతడు శివాజీలో హిందూ ధర్మం భారతమాత పట్ల అభిమానాన్ని కలిగించాడు. ఇతడు రచించిన "దశబోధ" గ్రంథం శివాజీనే కాకుండా యావత్ మహారాష్ట్ర జాతిలో ఆత్మగౌరవం కాపాడుకోవడానికి, స్వతంత్ర రాజ్యస్థాపన ఆవశ్యకతను తెలియజేశాడు.

**3. అఫ్జల్‌ఖాన్**

జ. కొంకణ్‌లో శివాజీని అణచడానికి బీజాపూర్ సుల్తాన్ నియమించిన వ్యక్తే అఫ్జల్ ఖాన్. ఇతడు "గుర్రం నుండి దిగకుండానే శివాజీని ఇనుప సంకెళ్ళతో బంధించి బీజాపూర్‌కు తరలిస్తాను" అని ప్రగల్భాలు పలికాడు. విఠోబా దేవాలయంలో విగ్రహాలు ధ్వంసం చేశాడు. చివరకు ఇతనిని శివాజీ "బాగ్ నఖ్" అనే పులిగోళ్ళ ఆయుధంతో అంతం చేశాడు. పురంధర్ సంధి (క్రీ.శ. 1665) శివాజీని అణచడానికి వచ్చిన ఔరంగజేబు ప్రతినిధి రాజా జైసింగ్‌కు మరియు శివాజీకి మధ్య జరిగిన ఒప్పందమే పురంధర్ సంధి. దీని ప్రకారం.

1. శివాజీ తన స్వాధీనంలోని 4 లక్షల రూ॥ల నిచ్చే 23 కోటలు వదులుకొన్నాడు.
2. జాపూర్ యుద్ధంలో మొగల్ సైన్యాలకు సహాయం.
3. తన కుమారుడు శంభాజీని మొగల్ ఆస్థానానికి పంపడం.
4. 13 సం॥లో 40 లక్షల పన్ను చెల్లించేందుకు అంగీకారం.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. మరాఠాల విజృంభణకు దారి తీసిన పరిస్థితులను వివరించండి.**

జ. **ఉపోద్ఘాతం :** క్రీ.శ. 17వ శతాబ్దం ప్రారంభంలో మహారాష్ట్రులు సామ్రాజ్య శక్తిగా ఆవిర్భవించడమనేది భారతదేశ చరిత్రలో చారిత్రాత్మక ఘట్టం. మహారాష్ట్రులు శివాజీ నాయకత్వంలో స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పాటు చేసుకొని,

దాని ప్రభావాన్ని ఢిల్లీ వరకు వృద్ధి చేసుకున్నారు.

1. **భౌగోళిక పరిస్థితులు :** మహారాష్ట్రుల నివాసం తపతి నది నుంచి వార్ధానది ఒడ్డున ఉన్న చందా వరకు వ్యాపించి ఉంది. వింధ్యా, సాత్పుర పర్వతాలు మహారాష్ట్రకు సరిహద్దులు. కొండలు, కోనలలో నిండి ఉన్నందు వలన గెరిల్లీ యుద్ధ తంత్రాన్ని విజయవంతంగా చేపట్టగలిగారు. బండరాళ్ళతో నిర్మించిన కోటలు వారికి సహజ రక్షణనిచ్చాయి.

2. **జీవన విధానం :** మహారాష్ట్రలో వ్యవసాయానికి అనుకూలమైన భూములు లేవు. తక్కువ వర్షపాతం, సారవంతమైన భూమి కానందువలన జీవన భృతికి వీరు కష్టించి పని చేయవలసి వచ్చింది. వీరిలో స్వావలంబన ధైర్యం, పట్టుదల, నిరాడంబర జీవన విధానం అలవరచుకొన్నారు.

3. **సాంఘిక, మత ఉద్యమాలు :** సాంఘిక, మత, సారస్వత ఉద్యమాలు మహారాష్ట్రులను ఉగ్రూతలూగించాయి. దేవుని ముందు అందరూ సమానులే అనే భావన వీరికి ప్రబోధించారు. తామందరూ ఒకే జాతి వారమనే భావన దేశభక్తి వారిలో ప్రజ్వరిల్లింది. భక్తి ఉద్యమం సాంప్రదాయంగా వస్తువు జాతి వైషమ్యాలు, కుల పోరాటాలు, వర్గ వైషమ్మాలను రూపుమాపింది.

4. **మరాఠా సాహిత్యం :** భక్తి ఉద్యమ ప్రబోధకులైన తుకారాం, రామదాసు వామన పండిట్, ఏక్‌నాథ్ బోధనలు మహారాష్ట్రులలో సైనికశక్తి పెంపొందేందుకు కృషి చేశాయి. సమర్థ రామదాసు రచించిన "దేశబోధ" గ్రంథం శివాజీని మాత్రమే ఉత్తేజపరచకుండా, యావత్ మహారాష్ట్ర జాతిలో ఆత్మగౌరవం కాపాడుకోవడానికి, స్వతంత్ర రాజ్యస్థాపన ఆవశ్యకతను తెలియచేసింది.

5. **పరిపాలనా అనుభవం :** మహారాష్ట్రుల వివిధ దక్కన్ సుల్తానుల వద్ద పనిచేసిన అనుభవం గడించడం వలన స్వతంత్ర రాజ్యాన్ని పరిపాలించే కోరికను, పరిపాలించగలమనే శక్తిని పెంపొదించుకొన్నారు.

6. **దక్కన్ సుల్తానుల పతనం :** పరస్పర వైషమ్యాలతో, యుద్ధాలతో దక్కన్ సుల్తానులు బలహీనపడ్డారు. అప్పటికీ కొందరు మహారాష్ట్రులు సైనికాధికారులుగా, పరిపాలనా దక్షులుగా దక్కన్ సుల్తాన్ దర్బార్‌లో ఎదిగి ఉన్నారు. దక్కన్ సుల్తానుల పతనం మహారాష్ట్రుల విజృంభణకు దారితీసింది. దక్కన్ సుల్తానుల క్షీణ దశను ఆసరాగా తీసుకొని, మరాఠీ జాతీయోద్యమాన్ని పెంచి, పోషించినారు.

7. **ఔరంగజేబ్ మత విధానం :** మొగల్ సామ్రాజ్యవాదం మహారాష్ట్రుల జాతీయ రాజకీయ జాగృతికి దోహదం చేసింది. ఔరంగజేబ్ అనుసరించిన 'సున్నీ' సామ్రాజ్య వాదం దక్కన్ సుల్తానులను, మహారాష్ట్రులకు చేరువ చేసింది. ఔరంగజేబ్ అనుసరించిన మత విధానం హిందువుల్లో భయాన్ని కలిగించి స్వతంత్ర హిందూ రాజ్యం అవసరమనే భావాన్ని కలిగించింది. దీనితో మరాఠులు స్వతంత్ర హిందూ రాజ్యస్థాపనకు నడుం బిగించారు.

**2. అష్టప్రధానులు గురించి వ్రాయండి.**

జ. **ఉపోద్ఘాతం :** శివాజీ గొప్ప యోధుడేగాక మంచి పాలనాదక్షుడు. రాబిన్‌సన్ చెప్పినట్లుగా అనేక మంది ప్రపంచ మహావీరులలో ఛత్రపతి శివాజీ ఒకరు. మహాసేనాని హిందూ రాజ్యం స్థాపించడమేకాక గొప్ప పరిపాలనా యంత్రాంగాన్ని నిర్మించిన పాలనా దక్షుడు.

**కేంద్ర ప్రభుత్వం :** శివాజీ పరిపాలనా విధానం సాంప్రదాయ సిద్ధమైన రాచరికం. స్వరాజ్యమునకు, మంత్రిమండలికి శివాజీ అధిపతి. పాలనా నిర్వహణలో సహాయ పడుటకు 8 మంది మంత్రులతో కూడిన "అష్టప్రధానులు" అనే మంత్రిమండలిని ఏర్పాటు చేశాడు.

1. **పీష్వా :** ఇతనికి మరొక పేరు ప్రధానమంత్రి. ఛత్రపతికి కుడిభుజం లాంటివాడు. పర్యవేక్షణ, మంత్రులపై అజమాయిషీ ఇతని అధికారాలు.
2. **అమాత్య :** ఇతనికి మరొక పేరు మజుందారు. ఇతడు ఆర్థికశాఖామంత్రి.
3. **మంత్రి :** ఇతడు స్వదేశీ వ్యవహారాల శాఖామంత్రి, రాజ్య సంబంధాలు నిర్వహించును.
4. **సచివ :** సమాచార శాఖామంత్రి
5. **సుమంత :** విదేశీ వ్యవహారాల మంత్రి
6. **పండితరావు :** దానధర్మాలు, ధర్మాదాయం
7. **సేనాపతి :** సర్వసైనాధ్యక్షుడు
8. **న్యాయాధీశుడు :** అత్యున్నత న్యాయాధికారి.

**3. బాలాజీ విశ్వనాథ్ గురించి వ్రాయండి.**

జ. పీష్వాల వంశ మూలపురుషుడు బాలాజీ విశ్వనాథ్. ఇతడు ఛత్రపతి సాహుచే పీష్వాగా నియమింపబడి భారతీయ చరిత్రలో మహారాష్ట్రులకు విశిష్ట స్థానాన్ని సంపాదించి "మహారాష్ట్ర సామ్రాజ్య ద్వితీయ స్థాపకుడని" చరిత్రలో ప్రసిద్ధి చెందాడు. బాలాజీ విశ్వనాథ్ పాలనలోని అతి ముఖ్య విషయం అతడు సయ్యద్ సోదరులకు సహాయం చేయడం. రాజులను సృష్టించే వారని పేరొందిన సయ్యద్ సోదరులు బాలాజీ విశ్వనాథ్‌ను ఢిల్లీకి సహాయానికి రమ్మని, మొగల్ చక్రవర్తి, ఫరూక్ సియార్‌ను సింహాసన భ్రష్టుడిని చేయడంలో సఫలీకృతులైనారు. దీనివల్ల మహారాష్ట్రులకు దీర్ఘ పరిణామాలు కలిగాయి. ఈ సహాయానికి బదులుగా మహారాష్ట్రులకు దక్కన్‌లోని ఆరురాష్ట్రాల నుంచి 'చౌత్', 'సర్దేశ్ ముఖి' పన్నులను వసూలు చేసుకొనే హక్కులు లభించాయి. దాంతో మహారాష్ట్రుల ప్రభావం దక్కన్ అంతా వ్యాప్తి చెందేటట్లు చేశాడు. బాలాజీ విశ్వనాథ్ రాజ్యఆర్థిక పరిస్థితిని అభివృద్ధి పరిచాడు. తన ఆశయాలు పూర్తిగా నెరవేరకముందే బాలాజీ విశ్వనాథ్ మరణించాడు.

**4. మూడో పానిపట్టు యుద్ధం గురించి వ్రాయండి.**

జ. ఆధునిక భారతదేశ చరిత్ర గతిని తిప్పిన యుద్ధాల్లో మూడో పానిపట్ యుద్ధం ఒకటి. మూడో పీష్వా తమ్ముడైన రఘునాథరావు (రఘోబా), అహ్మద్ షా అబ్దాలీ రాజ్యంలో భాగంగా ఉన్న పంజాబ్‌ను ఆక్రమించి అతని రాజ్య ప్రతినిధిని తరిమివేశాడు. దీంతో అహ్మద్ షా అబ్దాలీ మహారాష్ట్రులపై పెద్ద సైన్యంతో దండెత్తాడు. చారిత్రాత్మకమైన పానిపట్ యుద్ధ భూమిలో 14 జనవరి 1761 తేదీన ఇరు సైన్యాల మధ్య తీవ్ర యుద్ధం జరిగింది.

మహారాష్ట్ర సైన్యాధ్యక్షుడుగా సదాశివరావు (బావో సాహెబ్), మూడో పీష్వా కుమారుడైన విశ్వాసరావు ఉప సైనాధ్యక్షుడుగా వ్యవహరించారు. అబ్దాలీ తెలివిగా మరాఠా సైనిక శిబిరాన్ని చుట్టుముట్టి వారికి ఆహార పదార్థాలు అందకుండా వ్యూహం పన్నాడు. దక్కన్ నుంచి రాకపోకలను పూర్తిగా స్తంభింపచేశాడు. రెండు నెలల పాటు మరాఠా సైన్యాలు తీవ్ర బాధలకు గురి అయ్యాయి. ప్రత్యక్ష యుద్ధంలో అంతగా ప్రావీణ్యం లేని మరాఠా సైన్యం చిత్తుగా ఓడిపోయింది.

*****

అధ్యాయం **11**

# యూరోపియన్ల రాక

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. టిప్పు సుల్తాన్**

జ. ఇతడు హైదర్ అలీ కుమారుడు. టిప్పు సుల్తాన్ మైసూర్ పాలకుడు. రెండవ మైసూర్ యుద్ధ సమయంలో తండ్రి మరణించడంతో బ్రిటీష్ వారితో మంగళూరు సంధి చేసుకొన్నాడు. మూడవ మైసూరు యుద్ధంలో టిప్పు సుల్తాన్ వీరోచితంగా పోరాడినప్పటికి బ్రిటిష్ వారిని ఓడించడంతో విఫలమై "శ్రీరంగపట్టణం" సంధి చేసుకొన్నాడు. 1799 నాల్గవ మైసూర్ యుద్ధంలో లార్డ్ వెల్లస్లీ టిప్పు సుల్తాన్‌ను ఓడించి చంపివేసాడు. ఇతడికి "మైసూర్ పులి" అని బిరుదు కలదు.

**2. రాబర్ట్ క్లైవ్ సేవలు**

జ. భారతదేశంలో బ్రిటీష్ సార్వభౌమాధికారానికి పటిష్టమైన పునాదులు వేసినవాడు రాబర్ట్ క్లైవ్. 1757 ప్లాసీ యుద్ధంలో సిరాజ్-ఉద్-దౌలాపై విజయం సాధించాడు. 1758 బెంగాల్ గవర్నర్‌గా నియమించబడ్డాడు. 1765 మొగల్ చక్రవర్తితో "అలహాబాద్ సంధి" చేసుకొని ద్వంద్వ ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టాడు.

**3. అలహాబాద్ సంధి (1765)**

జ. 1765 అలహాబాద్ సంధి షరతుల ప్రకారం బెంగాల్, బీహార్, ఒరిస్సాలలో శిస్తు వసూలు (దివాని) అధికారం బ్రిటీష్ వారికి పరిపాలన బాధ్యతలు (నిజమత్) సుల్తాన్‌కు అప్పగించబడింది. దీనినే ద్వంద్వ ప్రభుత్వ విధానం అంటారు. దీనిని రాబర్ట్ క్లైవ్ ప్రవేశపెట్టాడు.

**4. చీకటి గది ఉదంతం**

జ. ఈ ఉదంతం క్రీ.శ. 1756 జూన్ 20 న జరిగిన విషాద సంఘటన. బెంగాల్ నవాబు సిరాజుద్దౌలా, బ్రిటిష్ వ్యాపారులు, ప్రజలను 146 మందిని "ఫోర్ట్ విలియం" కోటలో ఒక చీకటి గదిలో బంధించాడు. తెల్లవారేసరికి 123 మంది చనిపోవడంతో ఈ ఉదంతాన్ని చీకటిగది ఉదంతం అంటారు.

**5. శ్రీరంగ పట్టణం సంధి షరతుల గురించి రాయండి.**

జ. క్రీ.శ. 1792 లో లార్డ్ కారన్‌వాలీస్ సేనల చేతిలో ఓడిపోయిన టిప్పు సుల్తాన్ ఈ శ్రీరంగ పట్టణ సంధి షరతులకు అంగీకరించాడు. ఈ సంధి ప్రకారం 1) మైసూర్ రాజ్యంలో సగం విస్తీర్ణం కోల్పోయాడు. 2) టిప్పు సుల్తాన్ 330 కోట్లు నష్టపరిహారం చెల్లించాడు. 3) అతని ఇద్దరు కుమారులను జామీనుగా బ్రిటీష్ వారికి పంపించాడు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. బ్రిటీష్ ఫ్రెంచ్ వారి మధ్య జరిగిన విభేదాలు లేదా కర్ణాటక యుద్ధాలను వివరించండి.**

జ. మొగల్ సామ్రాజ్య పతనానంతరం ఏర్పడిన రాజకీయ పరిస్థితి భారతదేశంలో ఆంగ్లేయులకు ఫ్రెంచి వారికి మధ్య వ్యాపార ఆధిపత్యం కోసం ఎన్నో యుద్ధాలు జరిగాయి. వీటిలో భాగంగా కర్ణాటక యుద్ధాలు జరిగాయి.

1. **మొదటి కర్ణాటక యుద్ధం (1744-1748) :** ఈ యుద్ధంలో కర్ణాటక నవాబు అన్వరుద్దీన్ ఓడిపోయి 'ఎక్స్-లా-చాపెల్" సంధి చేసుకోవడంతో యుద్ధం ముగిసింది. దీనితో ఫ్రెంచి వారి ఆధీనంలో ఉన్న మద్రాస్ ఆంగ్లేయుల స్వాధీనమైంది.
2. **రెండవ కర్ణాటక యుద్ధం (1748-1756) :** నిజాం-ఉల్ ముల్క్ మరణంతో కుమారుడైన నాజర్ జంగ్ మనుమడైన ముజఫర్ జంగ్ మధ్య వారసత్వ యుద్ధం ప్రారంభమైంది. అటు కర్ణాటకలో కూడా దోస్త్ అలీ మరణంతో అధికారం కోసం అన్వరుద్దీన్ చందాసాహెబ్‌ల మధ్య పోరాటంగా మారింది. దీన్ని ఆసరాగా తీసుకొని ఆంగ్లేయులు, ఫ్రెంచివారు స్థానిక ప్రభువులకు మద్దతివ్వడంతో రెండవ కర్ణాటక యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో ఆంగ్లేయులు ఓడిపోయారు.
3. **మూడవ కర్ణాటక యుద్ధం (1756-1763) :** ఐరోపాలో ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌ల మధ్య జరిగిన సప్తవర్ష సంగ్రామంలో భాగంగా భారతదేశంలో 3వ కర్ణాటక యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో ఫ్రెంచి అవమానకరమైన ఓటమిని పొందింది. ప్యారిస్ సంధితో 3వ కర్ణాటక యుద్ధం జరిగింది. ఫ్రెంచివారి ఓటమి భారతదేశంలో వారి అధికార సమాప్తిని తెలియజేస్తుంది.

**2. ఆంగ్లో, మైసూర్ యుద్ధాలను క్లుప్తంగా వివరించండి.**

జ. రాబర్ట్ క్లైవ్ పాలన ముగిసేనాటికి మైసూర్ ఒక స్వతంత్ర రాజ్యం. ఈస్టిండియా కంపెనీ అధికారులు మైసూరును జయించాలని నిశ్చయించారు. ఫలితంగా నాలుగు మైసూరు యుద్ధాలు జరిగాయి..

1. **మొదటి మైసూర్ యుద్ధం (1767-1769) :** మైసూర్ సుల్తాన్ హైదర్ అలీ అతని మిత్ర పక్షమైన ఫ్రెంచి సైన్యాలకు, ఆంగ్లేయులకు మధ్య మొదటి మైసూర్ యుద్ధం జరిగింది. ఈ యుద్ధం "మద్రాస్ సంధి"తో ముగిసింది.
2. **రెండవ మైసూర్ యుద్ధం (1780-1784) :** మద్రాస్ సంధి షరతుల్ని ఇంగ్లీష్ వారు ఉల్లంఘించడంతో రెండవ మైసూర్ యుద్ధం అనివార్యమైంది. ఈ యుద్ధం ముగియక ముందే హైదర్ అలీ మరణించడంతో అతని కుమారుడైన టిప్పుసుల్తాన్ ఇంగ్లీష్ వారితో, 'మంగళూరు సంధి' చేసుకొని యుద్ధాన్ని విరమించాడు.
3. **మూడవ మైసూర్ యుద్ధం :** కారన్‌వాలీస్ టిప్పుసుల్తాన్‌ను అధికారం నుండి తొలగించడానికి చేసిన ప్రయత్న ఫలితంగా మూడవ మైసూర్ యుద్ధం అనివార్యమైంది. వీరోచితమైన టిప్పుసుల్తాన్ పోరాట పటిమ, ఆయన సైన్యం ఇంగ్లీష్ వారిని ఓడించడంలో విఫలమైంది. దీనితో క్రీ.శ. 1792 "శ్రీరంగపట్నం సంధి"తో యుద్ధం ముగిసింది.
4. **నాల్గవ మైసూర్ యుద్ధం (క్రీ.శ. 1798-1799) :** లార్డ్ వెల్లస్లీ మైసూర్ పాలకుడైన టిప్పుసుల్తాన్‌కు మధ్య 1799లో నాల్గవ మైసూర్ యుద్ధం ప్రారంభమైంది. ఈ యుద్ధంలో మైసూర్ సైన్యం పూర్తిగా ఓడిపోవడమేగాకుండా టిప్పుసుల్తాన్ హతుడయ్యాడు. దీనితో మైసూర్ రాజ్యం ఇంగ్లీష్ వారికి స్వాధీనమైంది.

*****

అధ్యాయం **12**

# బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాట్లు

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. విక్టోరియా మహారాణి ప్రకటన గురించి వ్రాయండి.**

జ. 1858 అక్టోబరులో బ్రిటిష్ వారు అతికష్టంగా సిపాయిల తిరుగుబాటును అణచివేశారు. తదనంతరం బ్రిటిష్ వారు భారతీయులను శాంతింపచేసేందుకు బ్రిటన్ రాణిచే ఒక ప్రకటన జారీ చేశారు. దీనినే "విక్టోరియా రాజీ ప్రకటన" అంటారు.

**విక్టోరియా మహారాణి ప్రకటన**

1. అప్పటి భారత గవర్నర్ జనరల్ "లార్డ్ కానింగ్" విక్టోరియా రాణి ప్రకటన1858 నవంబర్ 1న అలహాబాదు దర్బారులో చదివి వినిపించాడు.
2. 1858 అక్టోబరులో ఈస్టిండియా కంపెనీను రద్దు చేయటం జరిగినది.
3. 1858 అక్టోబర్ నుంచి భారత దేశంలో ప్రభుత్వం ప్రత్యక్ష పాలన ప్రారంభించింది.
4. 1858 నుంచి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్, బోర్డ్ ఆఫ్ కంట్రోలును రద్దు చేశారు.
5. రాజ్య సంక్రమణ సిద్ధాంతమును రద్దు చేశారు.

**2. రాణి లక్ష్మీబాయి**

జ. ఆమె అసలు పేరు మణికర్ణిక, ఝాన్సీ పాలకుడైన గంగాధర్‌రావు రెండో భార్య, తన దత్త కుమారున్ని ఝాన్సీ రాజుగా గుర్తించక పోవడంతో మరాఠా యోధుడు తాంతీయా తోపెతో కలిసి సిపాయిల తిరుగుబాటులో పాల్గొన్న గొప్ప వీరనారి రాణీ లక్ష్మీబాయి. బ్రిటీష్‌వారితో పోరాడుతూ 'మా స్వహస్తాలతో మా స్వతంత్రాన్ని సమాధి చేయనీయం" అని పల్కింది. సర్‌హ్యూరోస్ అనే సైనికాధికారి ఆమెను తెలివైన, అందమైన, ధైర్యం గల గొప్ప వీరనారిగా కీర్తించాడు.

**3. ద్వంద్వ ప్రభుత్వ విధానం**

జ. 1765 అలహాబాద్ సంధి షరతుల ప్రకారం బెంగాల్, బీహార్, ఒరిస్సాలలో శిస్తూ వసూలు (దివాని) అధికారం బ్రిటీష్‌వారికి పరిపాలన బాధ్యతలు (నిజమత్) సుల్తాన్‌కు అప్పగించబడింది. దీనినే ద్వంద్వ ప్రభుత్వ విధానం అంటారు. దీనిని రాబర్ట్‌క్లైవ్ ప్రవేశపెట్టాడు.

**4. 1857 తిరుగుబాటుకు తక్షణ కారణం**

జ. ఎన్‌ఫిల్డ్ తుపాకులలో ఉపయోగించే తూటాలకు ఆవు కొవ్వు, పందికొవ్వు పూత పూసినట్లు ఒక వదంతి వ్యాపించింది. ఆవు హిందువులకు పవిత్రం. పంది ముస్లింలకు అపవిత్రం. ఇంగ్లీష్‌వారు తమ మతాలను బుద్ధిపూర్వకముగా అవమానపరచటానికి ఈ విధముగా చేశారని సిపాయిలు భావించారు. ఇది కేవలం వదంతె అని బ్రిటీష్ అధికారులు ఖండించినా సిపాయిలు నమ్మలేదు. మంగళ్‌పాండే అనే సిపాయి బారక్‌పూర్‌లో కొవ్వుతూటాలను ఉపయోగించడానికి నిరాకరించి ఆంగ్ల అధికారిని కాల్చి చంపాడు.

**5. బేగం హజ్రత్ మహల్ గురించి రాయండి.**

జ. 1857 తిరుగుబాటు సమయంలో అవధ్ రాజ్యంలో తొలగించబడిన నవాబు భార్య బేగం హజ్రత్ మహల్ నాయకత్వంలో సిఫాయిల తిరుగుబాటు చేశారు. ఐన బ్రిటిష్ వారు ఈమెను అణచివేశారు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. ఈస్టిండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన గిరిజన రైతాంగ తిరుగుబాట్లు (ఉద్యమాలు)గురించి వివరించండి.**

జ. **ఉపోద్ఘాతం :** ఉత్తర మధ్య భారతదేశంలోని అనేక ప్రాంతాలలో బ్రిటీష్ వారి అధికారం (1757-1857) మధ్య కాలంలో నెలకొల్పబడినది. దీని వలన అన్నీ దేశాలు, వర్గాలు మాదిరిగానే గిరిజనులు కూడా కంపెనీ క్రూరపాలన వల్ల నానావస్థలు అవమానాలు పాలైనారు. బ్రిటిష్ అధికారాన్ని అంతమొందించాలనే లక్ష్యంతో గిరిజనులు హింసాత్మక పద్ధతిలో ధైర్యంగా తిరుగుబాట్లు చేశారు.

1. **గిరిజనుల తిరుగుబాటు (1817-19) :** మార్కస్ హేస్టింగ్ గవర్నర్ జనరల్‌గా పని చేస్తున్న రోజులలో పశ్చిమ కనుమలలో ఖాందేష్ ప్రాంతంలో నివసించే బిల్ తెగ గిరిజనులు ఈస్టిండియా కంపెనీ పాలనను నిరసిస్తూ తిరుగుబాటు చేశారు. కొత్త పాలకుల పరిపాలనలో వ్యవసాయం చేసుకునే బిల్ తెగ గిరిజనుల కష్టాల పాలవుతాం అని భీతిల్లారు. వీరిలో అభద్రతా భావం నెలకొని బిల్‌లు సేవరాం నాయకత్వంలో 1824-25 సం.లో తిరుగుబాటు చేశారు.
2. **రమోసే తెగ తిరుగుబాట్లు (1822) :** భారతదేశంలో పశ్చిమ కనుమలలో నివసించే ఆటవిక గిరిజన తెగలలో రమోసీలు కూడా ముఖ్యులు. వీరు "చిత్తూర్ సింగ్" నాయకత్వంలో రమోసీ తెగవారు 1822 లో తిరుగుబాటు చేశారు. వీరు సతారా పరిసరాలలో దాడులు చేసి భీభత్సం సృష్టించారు. కానీ బ్రిటీష్ వారు వీరి తిరుగుబాటును అణచివేసినారు.
3. **కోల్ గిరిజనుల తిరుగుబాటు (1831-82) :** బ్రిటిష్ పాలకుల చట్టాలను ఆర్థిక దోపిడీని, గిరిజనుల ఆచార వ్యవహార జోక్యాన్ని నిరసిస్తూ గొప్ప తిరుగుబాటును 1831-32 సం.లో బీహారులోని రాంచి సింగ్ భం, హజారీ బాగ్ ప్రాంతాలలో తిరుగుబాటు చేశారు. ఈస్టిండియా కంపెనీ కన్నా ముందు ఈ ప్రాంతంలో భూమిపై హక్కును కోల్ తెగ పెద్దలైన ముండాలు చెలాయించేవారు. కానీ బ్రిటిష్ వారు వీరిని తొలగించి సిక్కు ముస్లిం వర్గాలకు చెందిన వారిని పెత్తందారులుగా నియమించారు. ఇది సహించని కోల్‌లు 1831 తిరగబడ్డారు. 1832 మార్చి నాటికి బ్రిటిష్ వారు ఈ తిరుగుబాటును అణచివేసినారు.

4. **ఒరిస్సాలో ఖోండుల తిరుగుబాటు (1816-48) :** సర్ హెన్రీ హార్డింజ్ భారతదేశంలో గవర్నర్ జనరల్‌గా పనిచేస్తున్న కాలంలో ఒరిస్సాలోని బోద్, దస్ పల్లా రాజ్యాల పరిసరాలలోని ఖోండుమల్ పర్వత శ్రేణుల్లో నివసించే ఖోండు తెగ గిరిజనులు పెద్ద తిరుగుబాటును లేవదీశారు. (1846-48) వీరి తిరుగుబాటుకు కారణం అధికారులు ఖోండు తెగవారి నరబలులు శిశు హత్యలు, ఆచారాలు, సంప్రదాయాలలో జోక్యం చేసుకోవడమే. 1837 లోనే కంపెనీకి వీరు తిరుగుబాటు చేశారు. ఈ దురాచారాలను అణచే ఉద్దేశ్యంతో మేజర్ హిక్స్‌ను కమాండరుగా నియమించినది. ఆయన కూడా వీటిని అణచివేయడంలో విఫలం అయినాడు. తరువాత ఈ దురాచారాలను అణచటం కోసం "మెరియా ఏజన్సీ"ని నెలకొల్పినది. ఖోద్ ప్రాంతానికి మేజర్ "మాక్ ఫర్ సన్" సైనిక పర్యవేక్షణలో ఉంచటం జరిగినది. 1846 లో "చక్ర బిసాయ్" నేతృత్వంలో ఖోండులు తిరుగుబాటు చేశారు. చివరికి "సామ్ విసాయ్"ను ఖోండు సింహాసనం మీద కూర్చోబెట్టినారు.

5. **సంతాల్ గిరిజన తెగ వారి తిరుగుబాటు (1855-56) :** డల్హౌసీ పరిపాలన చివరి కాలంలో సంతాల్‌లు తిరుగుబాటు జరిగినది. బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాట్ల అన్నింటిలో కెల్లా శక్తివంతం అయినది. వీరు బీహారులోని భాగల్పూర్, రాజ్మహల్ కొండల దగ్గర మైదాన ప్రాంతాలలో సంతాల్‌లు అధిక సంఖ్యలో నివసించేవారు సంతాల్ తెగవారిపై గిరిజనేతరులు జరిపే అత్యాచారాలకు వ్యతిరేకంగా ఈ తిరుగుబాటు జరిగినది. అధికారులు, పోలీసులు గిరిజనులపై పెత్తనం చెలాయించే వారు. వడ్డీ వ్యాపారస్తులు కూడా వీరిని అధిక వడ్డీ భారంతో క్రుంగదీశారు. కంపెనీకి వ్యతిరేకంగా సంతాల్‌లు "సిధూ, కన్హూ" నాయకత్వంలో తిరుగుబాటు చేశారు. వీరి నాయకత్వంలో సంతాల్‌లు హింసాత్మక చర్యలకు పాల్పడ్డారు. పరిస్థితులు హద్దు మీరడంతో బీహారులో సైనిక శాసనం అమలు చేశారు. 15 వేల మంది కాల్చబడినారు. 1856 లో ఫిబ్రవరిలో కన్హూను బ్రిటిష్ సైన్యాలు నిర్బంధించాయి.

6. **విశాఖపట్నం గిరిజనుల తిరుగుబాటు :** ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన తొలి గిరిజన తిరుగుబాటు 1832 విశాఖపట్నం జిల్లాలో ప్రారంభమైనది. ఇక్కడి పోడు వ్యవసాయాన్ని నిషేధించి వారికి విశ్వాసపాత్రులైన జమీందారులుగా నియమించారు. కాశీపురం, పాయకరావుపేట, పాలకొండ జమీందారీలలో గిరిజనులు బ్రిటిష్ ప్రభుత్వం నియమించిన దురాగతాలకు వ్యతిరేకముగా తిరుగుబాటు చేశారు. ఈ తిరుగుబాటును అణచడానికి ప్రభుత్వం "జార్జ్ రస్సెల్" అనే అధికారిని నియమించినది. ఇతడు సమస్యకు కారణములు తెలుసుకొని ప్రభుత్వంనకు నివేదిక ఇచ్చాడు. 1917 నాటికి మద్రాస్ ప్రభుత్వం "ది ఏజన్సీ ట్రాక్స్ ఇంటీరెస్ట్ అండ్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ ఆక్ట్" ను రూపొందించినది. దీని ప్రకారం గిరిజనుల భూములను గిరిజనేతరులకు ఇవ్వడం రద్దు చేసినది. దీనితో వీరి పోరాటం పర్లాకిమిడీ, గంజాం జమీందారీలలో ముగిసినది.

7. **రంపా తిరుగుబాటు (1879) :** ఆంధ్రాలో జరిగిన రెండవ తిరుగుబాటు రంపా తిరుగుబాటు. రంపా గ్రామం ఏజన్సీ ప్రాంతంలో కలదు. ఇక్కడి పరిపాలన అధికారి మన్సబ్‌దారీ ఉండేవాడు. వీరికి సహకరించడానికి ముత్తేదారులు ఉండేవారు. ఎ.డి. 1835 సం.లో రంపా మున్సబ్‌దారు అయిన రామ భూపతి దేవ్ మరణించాడు. అక్కడ మున్సబ్‌దారు పదవీ కోసం వారసుల మధ్య తగాద ఏర్పడినది. చివరికి అక్కడి ప్రజలు మాధవతి రామాభూపతిదేవ్ బ్రిటిష్ ప్రభుత్వం అనుమతితో ఈ పదవీని స్వీకరించాడు. ఇతనికి కొన్ని గ్రామాలను "మొకాస" గ్రామాలుగా ఇచ్చినది. కానీ ఇతడు నిరంకుశుడుగా మారి ముత్తేదారులను అందరినీ తొలగించాడు. ఈ చర్య వలన ఇతని పట్ల తీవ్ర వ్యతిరేకత వచ్చినది. ఇవి

ప్రభుత్వానికి తెలియవు. ఇదే సమయంలో మద్రాస్ ప్రభుత్వం కొండ జాతుల. వారికి చెట్ల నుంచి కల్లు'తీసే పన్నులను విధించినది.

**2. 1857 తిరుగుబాటుకు గల ముఖ్య కారణాలు తెల్పండి.**

జ. 1857 లో జరిగిన ఈ తిరుగుబాటును కొందరు చరిత్రకారులు సిపాయిల తిరుగుబాటుగా వర్ణించగా మరికొందరు దీనిని ప్రథమ భారత స్వాతంత్ర సంగ్రామముగా పేర్కొన్నారు.

**సిపాయిల తిరుగుబాటుకు కారణాలు :** 1857 తిరుగుబాటుకు దారితీసిన పరిస్థితులను రాజకీయ, ఆర్థిక, సాంఘిక, మత సైనిక కారణాలని అయిదు రకాలుగా విభజించారు.

1. **రాజకీయ కారణాలు :** బ్రిటిష్ వారు అనుసరించిన పరిపాలన విధానాల ద్వారా స్వదేశీ సంస్థానధీశులలో భయందోళనలు ప్రారంభమైనవి. డల్హౌసి రాజ్య సంక్రమ సిద్ధాంతం ద్వారా అనేక స్వదేశీ రాజ్యాలు బ్రిటిష్ సామ్రాజ్యంలో విలీనమయ్యాయి.
2. **ఆర్థిక కారణాలు :** ఆంగ్లేయులు దురాక్రమణల వల్ల అనేక స్వదేశీ సంస్థానాలు ఆంగ్ల రాజ్యాలలో కలిసిపోవడంతో అక్కడి సైనికులు, ఉద్యోగులు నిరుద్యోగులయ్యారు. బ్రిటిష్ వారు భారతదేశంలో వ్యవసాయాన్ని, పరిశ్రమలను, వ్యాపారాన్ని ప్రోత్సహించలేదు. కుటీర పరిశ్రమలు మూతపడ్డాయి. రైతుల నుండి అధిక పన్నులు. వసూలు చేశారు.
3. **సాంఘిక కారణాలు :** బెంటింగ్ కాలంనాటి సతీసహగమన నిషేధ చట్టం, మతం మార్చుకున్నవారికి ఆస్తిలో హక్కు కలిగించే చట్టం, బాల్యవివాహాల నిషేధ చట్టం మొదలగు సంస్కరణలు హిందూ ధర్మానికి విరుద్ధమని భారతీయులు భావించి సిపాయిల తిరుగుబాటులో పాల్గొన్నారు.
4. **మత కారణాలు :** కంపెనీ ప్రభుత్వ కాలంలో క్రైస్తవ మిషనరీలు మత ప్రచారాన్ని ఉధృతం చేశాయి. క్రైస్తవ పాఠశాలలు, క్రైస్తవ వైద్యశాలలు మత సిద్ధాంతాలను బోధించాయి. హిందూ మతాచారాలలో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం వలన భారతదేశం క్రైస్తవ రాజ్యంగా మారుతుందనే భావం ప్రజలలో ఏర్పడింది.
5. **సైనిక కారణాలు :** బ్రిటీష్ వారు భారతీయ సైనికుల పట్ల పక్షపాత వైఖరిని అవలంభించారు. జీతభత్యాల విషయంలో, ఉన్నత పదవుల విషయంలో ఆంగ్లేయుల కంటే భారతీయ సైనికులకు అవకాశం తక్కువ, సముద్రయానం తమ మత ఆచారానికి విరుద్ధమని భావించిన హిందూ సిపాయిలు దీనిని వ్యతిరేకించారు.

**3. 1857 తిరుగుబాటు విఫలం కావడానికి కారణాలు ఏవి?**

జ.
1. తిరుగుబాటు ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాలను మాత్రమే పరిమితమైంది. ఈ తిరుగుబాటులో దక్షిణ భారతదేశం పాల్గొనలేదు. ఉత్తర భారతదేశంలో పశ్చిమ రాజస్థాన్, మధ్య భారత్, బెంగాల్ తిరుగుబాటులో పాల్గొనలేదు. అందువల్ల తిరుగుబాటు జరిగిన ప్రదేశాల్లో బ్రిటిష్ వారు తమ దృష్టిని కేంద్రీకరించడానికి వీలైంది.
2. బ్రిటిష్ వారు భారతదేశం నుంచి బ్రిటిష్ సామ్రాజ్యంలోని ఇతర ప్రాంతాల నుంచి సైనికులను సమీకరించుకున్నారు.
3. తిరుగుబాటుదారుల కేవలం సంప్రాదాయ ఆయుధాలైన కత్తులతో బల్లేలతో పోరాడాల్సి వచ్చింది. కాని బ్రిటిష్ వారు ఆధునికమైన రైఫిల్స్‌ను ఉపయోగించారు.

4. తిరుగుబాటు నాయకుల్లో రాణి ఝాన్సీ లక్ష్మీబాయి, నానాసాహెబ్, తాంతియాతోపే వంటి కొందిమంది తప్పితే సమర్థులైన నాయకులు లేరు. వీరిలో సమన్వయం కూడా లేదు.

5. 1857 తిరుగుబాటు విఫలం కావడానికి ఇవి కొన్ని కారణాలు. కాని భవిష్యత్తులో సమిష్టికృషి ఐక్యమత్యం అవసరాన్ని ప్రజలు గ్రహించడానికి ఇవి తోడ్పడ్డాయి.

**4. 1857 తిరుగుబాటు ఫలితాలను వివరించండి.**

జ. 1857 తిరుగుబాటు విప్లవాత్మకమైన పరిణామాలకు దారితీసింది. భారతదేశ చరిత్రలో ఒక ముఖ్య సంఘటన మాత్రమే అన్ని వర్గాల ప్రజలు ఏకమై పోరాడేటట్లు చేసింది.

**1857 తిరుగుబాటు ఫలితాలు**

1. 1857 తిరుగుబాటు కంపెనీ పాలనను అంతం చేసింది. 1858 నుంచి కంపెనీ స్థానంలో బ్రిటిష్ రాజరికం భారతదేశ పాలన చేపట్టింది.

2. బ్రిటిష్ ప్రభుత్వం రాజ విస్తరణకు స్వస్తి పలికింది. కొద్దికాలం రాజ్య విస్తరణ ఆపేశారు. స్వదేశీ పాలకులకు సంతానం లేనట్లయితే ఇక ముందు దత్తత తీసుకోవచ్చు.

3. తిరుగుబాటు అనుభవాన్ని పురస్కరించుకొని ఇండియాలోని సైన్యాన్ని పునర్వ్యవస్థీకరించారు. ఇంగ్లీష్ సైనికుల సంఖ్య పెంచారు.

4. భారతీయులపట్ల బ్రిటిష్ వైఖరిలో మార్పు వచ్చింది. భారతీయులను ద్వేషించారు. సాంఘిక, విద్యా సంస్కరణలను పూర్తిగా వదిలేశారు.

5. రాజరికపాలనలో ఆర్థిక దోపిడి యథేచ్ఛగా కొనసాగింది. వారు భారతదేశ వనరులను, సంపదలను దోచుకోవడానికి రవాణా, వ్యవసాయం, నీటిపారుదల సౌకర్యాలను అభివృద్ధి చేశారు.

*****

అధ్యాయం **13**

# భారతదేశంలో సాంఘిక, మత సంస్కరణోద్యమాలు

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. శ్రీరామస్వామి నాయకర్ లేదా ఆత్మగౌరవ ఉద్యమం గురించి వ్రాయండి.**

జ. 19వ శతాబ్ధంలోని ద్వితీయార్ధంలో భారతదేశంలో కొనసాగిన రెండో దశ సంఘ సంస్కరణోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన సంఘ సంస్కర్తలలో శ్రీ ఇ.వి. రామస్వామి నాయకర్ ముఖ్యుడు. ఇతడు రాజా రాంమోహన్‌రాయ్, కందుకూరి వీరేశలంగం, గాంధీజీ భావాలచే ప్రభావితుడై భారతదేశంలో సాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి కృషి చేశాడు.

**2. సత్యశోధక్ సమాజ్ (జ్యోతిరావు పూలే) గురించి వ్రాయండి.**

జ. బ్రహ్మ సమాజం, ఆర్య సమాజం ఉద్యమాలను అగ్రకులాల వారు ఆరంభించినవే. వర్ణ వ్యవస్థను, అస్పృశ్యత వంటి దురాచారాలను ఖండించిన సమాజంలో ఎక్కువ మార్పులు తేలేకపోయినవి.

1. ఈ నేపథ్యములో నిమ్నజాతులు వారి అభివృద్ధి కోసం పాటుపడిన వారిలో ప్రప్రథమంగా చెప్పుకోదగిన వ్యక్తి "జ్యోతిరావు పూలే". ఈయన 1827 లో పూనాలో మాలి కుటుంబంలో జన్మించాడు. ఇతనికి మరో పేరు "జ్యోతిభా"
2. పీష్వా కుటుంబీకులకు పూలు, పూల దండలు సరఫరా చేయడం వలన వీరికి "పూలే" అనే పేరు వచ్చినది.
3. బ్రాహ్మణ కులస్తుల నుంచి అవహేళన దూషణకు గురి అయిన పూలే దళిత సమాజము కోసం, బాలికల కోసం 1848లో ఒక విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పి వారికి చదువు చెప్పటం కోసం మొదట తన భార్యకు చదువు నేర్పించి ఆమె ద్వారా వారికి విద్యను నేర్పినాడు.

**3. రామకృష్ణ మిషన్ కృషి గురించి రాయండి.**

జ. 19వ శతాబ్ధంలో భారతదేశంల్లో జరిగిన పునర్జీవన ఉద్యమం అనేక ప్రముఖుల కృషి ఫలితమే, వారిలో రామకృష్ణ మఠ స్థాపకుడు స్వామి వివేకానంద పేర్కొన్నబడినాడు. ఆనాటి క్రైస్తవ మత వ్యాప్తిని నిరోధిస్తూ హిందూ ధర్మాన్ని వ్యాపింపచేయడమే రామకృష్ణ మఠ ముఖ్య లక్ష్యం. వివేకానందుడు తన గురువైన రామకృష్ణుని బోధనలను ప్రచారం చేయడానికి ఈ మఠాన్ని స్థాపించాడు. వివేకానందుడు తన బోధనలను ఇంతకు ముందున్న మత సంస్కరణల వలె కాకుండా యథార్థ జ్ఞానంపై ఆధారపడెను. పాశ్చాత్య భావాలతో నిజమైన నాగరికతను పెంపొందించాలన్న వారి అభిప్రాయాలను కాకుండా హేతుబద్ధంగా శాశ్వత ఆనందాయకమైన బ్రహ్మ విద్య అవసరం అని తలచెను.

**4. దియోబండ్ ఉద్యమం గురించి రాయండి.**

జ. దియోబండ్ దార్–ఉల్–ఇస్లాం స్థాపనలో ఈ ఉద్యమం ప్రారంభమైంది. ఇది వహాబీ ఉద్యమంలో ఒక శాఖ. ఇది ప్రపంచంలోని చాలా దేశాల విద్యార్థుల దృష్టిని ఆకర్షించింది. దీన్ని 1867 లో మహమ్మద్ నానౌతవి, రషీద్ అహ్మద్ గంగోయ్ ప్రారంభించారు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. బ్రహ్మ సమాజం గురించి (రాజా రాంమోహన్ రాయ్) దాని సిద్ధాంతాలను వివరించండి?**

జ. 19వ శతాబ్దంలో నాటి సంఘ సంస్కర్తలు “రాజా రాంమోహన్‌రాయ్” అగ్రగణ్యుడు. రాయ్ తన సాంఘిక మత సంస్కరణోద్యమం ద్వారా భారతదేశంలో ఆధునిక యుగం వైపు నడిపించాడు.

1. **తొలి జీవితం :** రాజా రాంమోహన్‌రాయ్ క్రీ.శ. 1774 లో బర్వాన్‌లోని రాధ నగరంలో జన్మించాడు. ఇతడు బాహుభాషా కోవిదుడు. పర్షియన్, అరబిక్, సంస్కృతం, ఇంగ్లీష్, ఫ్రెంచ్, లాటిన్, హిబ్రూ భాషలను నేర్చుకున్నాడు. కంపెనీలో ఉద్యోగం చేసి పదవీ విరమణ అనంతరం కలకత్తాలో స్థిరపడినాడు.

2. **బ్రహ్మ సమాజ స్థాపన :** ఆధునిక యుగంలో హిందూ మతాన్ని సమాజాన్ని సంస్కరించడానికి ప్రయత్నించిన మొదటి మహనీయుడు రాజా రాంమోహన్‌రాయ్. క్రీ.శ. 1815 ఆత్మీయ సభను స్థాపించాడు. ఈ సభ 1828 లో బ్రహ్మ సమాజం తారాచందు కార్యదర్శిగా బ్రహ్మ సమాజం ఏర్పడినది. అన్నీ మతాలు ఎటువంటి పూజ ఫలాలు లేకుండా ప్రార్థనలు జరుపుకోవడానికి బ్రహ్మ సమాజ మందిరాన్ని 1830 జనవరి 23న నిర్మించాడు.

3. **బ్రహ్మ సమాజం సూత్రాలు :** 1) భగవంతుడు ఒక్కడే 2) ఆయన విశ్వం అంతటా వ్యాపించి ఉన్న స్వరూపుడు. 3) విగ్రహారాధన చేయరాదు. 4) దేవుని దృష్టిలో అందరూ సమానులే. 5) అన్ని మతాల సారాంశం ఒకటే. 6) హిందూ మతంలో పేరుకుపోయిన మూఢ నమ్మకాలను నిర్మూలించాడు.

4. **రాజా రాంమోహన్‌రాయ్ సంఘ సంస్కరణ :** రాజా రాంమోహన్‌రాయ్ ఈ సంస్థ తరఫున అనేక సంఘ సంస్కరణ కార్యక్రమాలలో పాల్గొన్నాడు. 1) స్త్రీ జనోద్ధరణకు, కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసినాడు. 2) బహు భార్యత్వాన్ని, బాల్య వివాహాలను వ్యతిరేకించాడు. 3) వితంతు వివాహాలను సమర్ధించాడు. 4) స్త్రీకి ఆస్తి హక్కు ఉండాలని ప్రచారం చేసినాడు. 5) ఇతని కృషి ఫలితముగా 1829 లో సతీసహగమనమును నిషేధిస్తూ ఒక చట్టం విలియం బెంటింగ్ చేసినాడు. 6) ఇతడు ఒత్తిడి వలన భారతదేశములో ఇంగ్లీష్ భాషను ప్రవేశపెట్టినారు.

5. **రాజా బిరుదు :** మొఘల్ చక్రవర్తి రెండవ అక్బర్ రాజా రాంమోహన్‌రాయ్‌కి “రాజా” అనే బిరుదును ప్రసాదించి తన సమస్యలను ఇంగ్లాండు రాణికి తెలియచేయడానికి ఇంగ్లాండుకి పంపాడు. ఇతడు ఇంగ్లాండుకి వెళ్ళిన తరువాత అక్కడే 1838 సం.లో బ్రిస్టల్ నగరంలో మరణించాడు.

6. **రచయితగా రాజా రాంమోహన్‌రాయ్ :** వీరు ఆధునిక బెంగాలీ నవ్య రచనకు ఆద్యుడు, సంవాధ కౌముది, మీరత్–ఉల్–అక్బర్ అనే పత్రికలను ప్రారంభించి సంఘ సంస్కరణ భావాలను ప్రచారం చేసినాడు. “వేదాంతసారం” అనే ఇంగ్లీష్, బెంగాలీ భాషలో రచించాడు. “ఏకేశ్వరో పాసులకు కానుక”, జీసస్ బోధనలు (1820), శాంతి సంతోషాలకు మార్గం అనే గ్రంథాలను ప్రచురించినాడు.

**2. బి.ఆర్. అంబేద్కర్ గురించి రాయండి.**

జ. 1. మహారాష్ట్రకు చెందిన ప్రముఖుడూ, దళిత జాతుల ఉద్ధరణకు కృషి చేసిన మహానీయుడు డా॥ భీమ్ రావు అంబేద్కర్ (1891-1956). ఇతడు మహర్ కుటుంబంలో జన్మించాడు.

2. బొంబాయిలోని ఎల్ఫిన్ స్టన్ కళాశాలలో చదివి కొలంబియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించాడు. మరియు ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో లా పట్టాలను పొందినాడు.

3. అంబేద్కర్ 1924 లో బొంబాయిలో "బహిష్కృత హిత కారిణి" అనే సంస్థను నెలకొల్పి అస్పృశ్యులుగా నిరాదరణకు గురైన వారి అభివృద్ధే ఈ సంస్థ ముఖ్య లక్ష్యం.

4. దేవాలయములో అస్పృశ్యుల ప్రవేశం కోసం, మంచినీటి బావుల వినియోగం కోసం సత్యాగ్రహం నిర్వహించాడు.

5. 1930 లో దేశ రాజకీయాలలో ప్రవేశించి రౌండ్ టేబుల్ సమావేశాలలో అంబేద్కర్ పాల్గొని దళితులకు ప్రత్యేక నియోజకవర్గాల కేటాయింపులో విజయం సాధించాడు.

6. 1942 లో షెడ్యూల్ కులాలు సమాఖ్యను నెలకొల్పాడు.

7. జాతీయ కాంగ్రెస్ అంబేద్కర్‌ను రాజ్యాంగ సభకు నామినేట్ చేసినది.

రాజ్యాంగ నిర్మాణంలో హిందూకోడ్ బిల్‌ను రూపొందించటంలో ఆయన ప్రముఖ పాత్ర పోషించాడు.

**3. స్వామి వివేకానంద గురించి వివరించండి.**

జ. 19వ శతాబ్దంలో భారతదేశంలో జరిగిన పునర్జీవన ఉద్యమం అనేక ప్రముఖుల కృషి ఫలితమే. వారిలో రామకృష్ణమఠం స్థాపకుడు స్వామి వివేకానంద పేర్కొనబడినాడు. ఆనాటి క్రైస్తవ మత వ్యాప్తిని నిరోధిస్తూ హిందూ ధర్మాన్ని వ్యాపింపచేయడమే రామకృష్ణ మఠ ముఖ్య లక్ష్యం. వివేకానందుడు తన గురువైన రామకృష్ణుని బోధనలను ప్రచారం చేయడానికి ఈ మఠాన్ని స్థాపించాడు. వివేకానందుడు తన బోధనలను ఇంతకు ముందున్న మత సంస్కర్తల వలె కాకుండా యదార్థ జ్ఞానంపై ఆధారపడెను. పాశ్చాత్య భావాలతో నిజమైన నాగరికతను పెంపొందించాలన్న వారి అభిప్రాయాలను కాకుండా హేతుబద్ధంగా శాశ్వత ఆనందాయకమైన (బ్రహ్మ విద్య అవసరం అని తలచెను.

ఏ పాఠశాలకు పోకుండా ఏ విద్యను అభ్యసించకుండా తన బోధనల ద్వారా విశేషంగా ప్రజలను ఆకర్షించాడు. ప్రజలల్లో జ్ఞానోదయం నూతన వికాసం జాతీయ భావం కలగడానికి అతని బోధనలే కారణం. భక్తి జాతికి చెందినది కాదని జాతులన్నీ భగవంతుని సృష్టి అని ఆత్మ వికాసం ద్వారా జాతీయ భావాలు సమసిపోతాయి అని పేర్కొన్నాడు.

వివేకానందుడు రామకృష్ణ పరమహంస ప్రియమైన శిష్యుడు. ఇతడు రామకృష్ణ పరమహంస బోధనలు వ్యాప్తి చేయడానికి తన జీవితాన్ని హెచ్చించాడు. ఇతని అసలు పేరు నరేంద్రనాథ్ దత్తా, 1863 లో కలకత్తాలో జన్మించాడు. బాల్యం నుండి మేధావి ఏక సంథాగ్రహి. అతడు 1880లో న్యాయ కళాశాలలో చేరినప్పటి సమకాలీన సాంఘిక పరిణామాలు అతనిని ఆకర్షించినవి. బ్రహ్మ సమాజంలో చేరి విగ్రహారాధనను ఖండించెను.

**వివేకానందుని బోధనలు :**

1. వర్ణాలలోని భేదాలను రూపుమాపి, వర్ణాంతర వివాహాలు జరగవలెను.
2. విద్యావ్యాప్తి ద్వారా సామాన్యుల స్థితిని మెరుగుపరచాలని మరియు ఆదర్శముగా ఉండవలెను అని భావించాడు.
3. త్యాగం, సేవా వంటి విషయాలలో భారతీయులు ఆదర్శముగా ఉండవలెను అని భావించాడు.
4. అంతఃకలహాలు మరచి ఐక్యతను అలవర్చుకోవాలని బోధించాడు.

ఇతని బోధనలు రామకృష్ణ మఠం ద్వారా అమలులో పెట్టడానికి దేశాంతరాలలో రామకృష్ణ బోధనలను, వేదాంత తత్త్వాలను వ్యాప్తి చేయడానికి రామకృష్ణ మఠాన్ని స్థాపించాడు. ఈ మఠం ద్వారా వ్యాకరణం, వేదాంతం, సాహిత్యం, ఆంగ్ల భాషలో బోధించబడును. శిక్షణ పూర్తి చేసిన విద్యార్థుల గృహస్థ జీవితం గాని, సన్యాశ్రమం గాని స్వీకరించవచ్చును. ఈ శాఖల్లో దేశ విదేశాలలో స్థాపించి విశ్వ మానవ సేవలకు పాల్పడెను. హిందూ మత ఔన్నత్యమును చాటడం కూడా ఈ సంస్థ యొక్క ముఖ్య లక్ష్యం. 1898 సం.లో అమెరికా చికాగో నగరంలో జరిగిన ప్రపంచ మత మహా సభలల్లో హిందూమత గొప్పదనం, హిందూ మత సంస్కృతి విశిష్టతను వర్ణించి అందరి ప్రశంశలు పొందెను.

*****

అధ్యాయం **14**

# జాతీయ ఉద్యమం - తొలి దశ

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. అభినవ భారత్**

జ. దీనిని 1907 సం.లో గణేష్ సావర్కర్ స్థాపించినారు. దీనిని వీరు తిలక్ ప్రసంగాలచే ప్రభావితులై స్థాపించినారు. ఇది భారతదేశంలోనే మొదటి విప్లవ సంస్థ. ఇతనికి జోసెఫ్ మాజినీ ఆదర్శం. ఈ సంస్థ అసలు పేరు మిత్రమేళ, ఈ సంస్థకు చెందిన అనంత లక్ష్మణ్ కన్హరే నాసిక్ జిల్లా మేజిస్ట్రేట్ జాక్సన్‌ను హత్య చేసినాడు. దీనినే నాసిక్ కుట్ర కేసు అంటారు. ఈ కేసులో వి.డి. సావర్కర్, అనంత లక్ష్మణ్ కన్హరేలకు శిక్షలు విధించబడినవి. వీర తరపున సి.ఆర్. దాస్ వాదించినాడు.

**2. అనుశీలన్ సమితి**

జ. ఈ సంస్థను క్రీ.శ. 1902 సం.లో బరీంద్ర కుమార్ ఘోష్, జితేంద్రనాథ్ బెనర్జీ, భూపేంద్రనాథ్ దత్ మరియు ప్రమోద్ మిట్టర్‌లు కలిసి స్థాపించినారు. దీని ప్రధాన కార్యాలయం కలకత్తాలో కలదు. ఈ సమితి శాఖను పులిన్ దాష్ బిహారీ 1902 సం.లో ఢాకాలో స్థాపించినాడు. భారతదేశంలో అతి ఎక్కువ శాఖలు కలిగిన రహస్య సంఘం ఇది మాత్రమే. ఈ సంఘం ఆధ్వర్యంలో యుగాంతర్ పత్రిక నడిచేది మరియు "భవాని మందిర్" అనే గ్రంథాన్ని కూడా క్రోఢీకరించినది. 1908 సం.లో ఈ సంస్థకు చెందిన తీవ్రవాదులు అలీపూర్ నందు బాంబుల తయారీ కేంద్రాన్ని నెలకొల్పాలని ప్రయత్నించారు. ఈ విషయం ప్రభుత్వానికి తెలవడంతో వీరిని ప్రభుత్వం పట్టుకొని అలీపూర్ కుట్ర కేసు పెట్టినది. ఈ కేసులో హరీంద్ర ఘోషాయన్ అప్రూవర్‌గా మారి వీరిని పట్టించినాడు.

**3. గధర్ పార్టీ**

జ. గధర్ పార్టీ అంటే విప్లవం లేదా తిరుగుబాటు. విద్యార్జన, జీవనోపాధి కోసం భారతీయులు అమెరికా, కెనడా, బ్రిటన్ మొదలగు దేశాలకు వెళ్లారు. అమెరికాలో ఉంటున్న భారతీయులు పోర్ట్‌లాండ్ ప్రాంతంలో హిందీ సంఘంను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సంఘానికి అధ్యక్షుడు "బాబా సోహాన్ సింగ్ భగ్నా", కార్యదర్శిగా "లాలా హరదయాల్" వ్యవహారించారు. 1918 సంవత్సరం నాటికి ఇది గధర్ పార్టీగా మారినది. దీనిని లాలా హరదయాల్ శాన్‌ఫ్రాన్సిస్కోలో స్థాపించినాడు. అమెరికాలోని యుగాంతర్ ఆశ్రమం దీని ప్రధాన కేంద్రం. గదర్ పార్టీ గదర్ లేదా హిందూస్థానీ గదర్ అనే పత్రికను స్థాపించినారు. ఈ పత్రిక ఇంగ్లీష్, ఉర్దు, హిందీ, గురుముఖి, మరాఠి భాషలో ప్రచురితమైనది. గదర్ పార్టీ జర్మనీకి అనుకూలంగా ఉండేవారు. దీని ప్రధాన ఉద్దేశాలు స్వేచ్ఛ, సమానత్వం

మరియు భారత్‌లో బ్రిటిష్ పాలన అంతం. 1915 సం.లో గదర్ పార్టీ యావత్ భారత్ తిరుగుబాటుకు ప్రయత్నించి విఫలం అయినది

**4. సంపద హరణ సిద్ధాంతం (దాదాభాయి నౌరోజీ)**

జ. భారత రాజకీయ, ఆర్థిక రంగాలలో వచ్చిన సహజ హక్కుల భావన మితవాద నాయకుల సహకారం వలనే వచ్చింది. దాదాబాయి తన సంపద హరణ సిద్ధాంతంలో బ్రిటీష్ వారు భారతదేశం నుండి విస్తారమైన సంపదను తరలిస్తున్నారని సూచించారు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. వందేమాతరం ఉద్యమం (స్వదేశీ ఉద్యమం) గురించి వివరించండి.**

జ. **ఉపోద్ఘాతం :** కర్జన్ గవర్నర్ జనరల్‌గా బ్రిటిష్ ప్రభుత్వం పరిరక్షణ కోసం చేసిన చర్యలు వ్యూహాత్మక తప్పిదాలు అవినవి అని చరిత్ర రుజువు చేసినవి. వాటిలో ఘోర తప్పిదం బెంగాల్ విభజన. అతివాదులు నాయకత్వంలో జరిగిన మొదటి జాతీయోద్యమం వందేమాతర ఉద్యమం. ఈ ఉద్యమానికి స్వదేశీ ఉద్యమం అనే పేరు కలదు. భారత జాతీయోద్యమం చరిత్రలో ఒక నూతన శకానికి నాంది పలికిన ఉద్యమం స్వదేశీ ఉద్యమం.

**బెంగాల్ విభజన :** స్వదేశీ ఉద్యమం ఉద్భవించుటకు ప్రధాన కారణం బెంగాల్ విభజన. బెంగాల్ విభజనకు కారకుడు లార్డ్ కర్జన్. విభజనకు పూర్వం బెంగాల్ – బెంగాల్, బీహార్, ఒరిస్సా, అస్సాం కలిసిన పెద్ద రాష్ట్రముగా ఉండేవి. పరిపాలన సౌలభ్యం కోసం 1874 లో అస్సామును వేరుచేసి చీఫ్ కమీషనర్ పాలనలో ఉంచటం జరిగినది. చిట్టగాంగ్, ఢాకా, మైంసింగ్ ప్రాంతాలను కూడా అస్సాంలో కలపాలని ప్రతిపాదనను చిట్టగాంగ్ ప్రతినిధులు వ్యతిరేకించటం వలన ఇది అమలు కాలేదు. 1908 కర్జన్ మళ్ళీ ఈ ప్రతిపాదనను తెరపైకి తీసుకువచ్చాడు. దీనికి వ్యతిరేకముగా 500 నిరసన ప్రదర్శనలు జరిగినవి. 50000 వేల కరపత్రాలు పంచారు. సురేంద్రనాథ్, పృథ్వీశ్ చంద్రరాయ్, కృష్ణకుమార్ మిత్రా విమర్శనా వ్యాసాలు వ్రాసారు. బెంగాలీ, హితవాది, సంజీవని పత్రికలు ఈ వ్యాసాలు ప్రచురించాయి.

1905 జులై 4న బెంగాల్ విభజన అధికారిక ప్రకటన వెలువడినది. బెంగాల్‌ను తూర్పు బెంగాల్ (అస్సాం), పశ్చిమ బెంగాల్ (బీహారు, ఒరిస్సా) విభజించారు. పరిపాలన సౌలభ్యం కోసమే బెంగాల్‌ను రెండు భాగాలుగా విభజించుటకు కారణం చెప్పినప్పటికి వాస్తవంగా అదికాదు. నాడు అవిభక్త బెంగాల్ భారతదేశంలో అతిపెద్ద రాష్ట్రం. దాని యొక్క జనాభా 78 మిలియన్లు. బ్రిటిష్ వారికి వ్యతిరేకముగా ఉద్యమం మొదట పెద్ద ఎత్తున బెంగాల్‌లోనే మొదలవుతున్నది మరియు హిందూ, ముస్లిములు ఇద్దరు కలిసి కట్టుగా పాల్గొంటున్నారు. హిందూ ముస్లిములను వేరు చేయటం కోసమే బెంగాల్‌ను రెండు రాష్ట్రములుగా విభజించారు. ఈ విభజన అధికారికంగా 1905 అక్టోబర్ 16న అమలులోకి వచ్చినది. ఆ రోజున బెంగాలీలు అందరూ కూడా శోక దినముగా పాటించారు. అందరూ కూడా ఆ రోజు ఉపవాసం పాటించారు. హిందూ ముస్లిములు ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ బెంగాల్ విభజనను వ్యతిరేకిస్తూ అమర్ సోనార్ బంగ్లా అనే గీతం వ్రాసినాడు.

**వందేమాతర ఉద్యమం ప్రారంభం :** మొదట ఈ ఉద్యమం మితవాదులైన సురేంద్రనాథ్ బెనర్జీ, ఆనంద మోహన బోస్ నాయకత్వంలో ఉద్యమం ప్రారంభమై క్రమంగా అతివాదులు, సమరశీల నాయకత్వం వైపుకు సాగినది. బకించంద్ర చటర్జీ తన ఆనంద్ మఠ నవలలో ప్రస్తావించిన వందేమాతరం గీతం ప్రజల గొంతులలో

ప్రతిధ్వనించినది. అందువలన ఈ ఉద్యమానికి వందేమాతరం ఉద్యమం అనే పేరు వచ్చినది. ఇది దేశ భక్తికి బ్రిటిష్ ప్రతిఘటనకు సంకేతం అయినది. ఏ ఇద్దరు కలుసుకున్న వందేమాతరం అని సంబోధించుకునేవారు. ఈ ఉద్యమంలో రెండు రకాల కార్యక్రమాలు నిర్వహించారు. 1) బహిష్కృత కార్యక్రమాలు 2) నిర్మాణాత్మక కార్యక్రమాలు.

1. **బహిష్కృత కార్యక్రమాలు :** 1) విదేశీ వస్త్రాలు బహిష్కరించాలి. 2) బ్రిటీష్ యాజామాన్యంలోని పాఠశాలలు, కళాశాలలు బహిష్కరించుట 8) విదేశీ వస్త్రాలను కుప్పలుగా పోసి తగలపెట్టడం, 4) విదేశీ వస్త్రాలను అమ్మే దుకాణాల వద్ద పికెటింగ్ జరపటం.
2. **నిర్మాణాత్మక కార్యక్రమాలు :** 1) స్వదేశీ వస్తువులకు ప్రోత్సహించాలి. 2) స్వదేశీ వస్త్రాలను మాత్రమే భారతీయులు ధరించాలి. 3) స్వదేశీ విద్యాలయాలను, కళాశాలను ప్రోత్సహించాలి.

ఈ ఉద్యమంలో స్వదేశీ భావన మొదట వస్త్ర పరిశ్రమలో వ్యాపించి త్వరిత గతిన విద్యా, వ్యాపారం, పరిశ్రమలు సంస్కృతి అన్నీ రంగాలకు విస్తరించినది. విద్యా రంగంలో జాతీయకళాశాలలు స్థాపించబడ్డాయి. ఉదా: 1906 సం.లో కలకత్తాలో బెంగాల్ జాతీయ కళాశాల. ఈ కళాశాలకు అధ్యక్షుడుగా వ్యవహరించినది అరవింద్ ఘోష్. అదే విధంగా రవీంద్రనాథ్ ఠాగూర్ శాంతినికేతన్ విద్యాలయం కలకత్తాలో స్థాపించాడు. ఆంధ్రప్రదేశ్‌లో మచిలీపట్నంలో, రాజమండ్రిలో జాతీయ కళాశాలలు స్థాపించబడ్డాయి. ఇంగ్లీష్ భాషకు బదులు ప్రాంతీయ భాషలకు ప్రాధాన్యత లభించింది.

ఈ ఉద్యమ కాలంలో చాలామంది యువకులు జపాన్ వెళ్ళి పరిశ్రమల స్థాపనకు, వస్తువుల ఉత్పత్తికి కావలసిన తర్ఫీదు నైపుణ్యం పొంది ఇండియాకు వచ్చి కొత్త పరిశ్రమలు నెలకొల్పారు. ఉదా: స్వదేశీ నూలు మిల్లులు, సబ్బులు, అగ్గిపెట్టెల పరిశ్రమ, బ్యాంకులు, దుకాణాలు మొదలైనవి స్థాపించబడినవి. పి.సి.రే అనే వ్యక్తి బెంగాల్ కెమికల్ కంపెనీని స్థాపించాడు. చిదంబరం పిళ్లై ట్యుటికోరన్‌లో స్వదేశీ నావిగేషన్ కంపెనీని ప్రారంభించాడు. అదేవిధముగా ఆంధ్రాలో గోదావరి స్టోర్స్‌ను కాశీనాథుని నాగేశ్వరరావు. స్థాపించాడు. ఈ ఉద్యమ కాలంలో భాగా వ్యతిరేకించబడ్డ వస్తువులు మాంచెస్టర్ వస్త్రాలు, లివర్ పూల్ ఉప్పు.

**వందేమాతరం ఉద్యమం రద్దు :** 1906 నుంచి 1911 వరకు జాతీయ నాయకులు ఈ ఉద్యమాన్ని ఉధృతముగా నిర్వహించారు. ఈ ఉద్యమం 1908 నాటికి ఉధృత రూపం ధరించగా ప్రభుత్వం దానిని నిరంకుశంగా అణచివేసింది. బెంగాల్‌లో లెఫ్టనెంట్ ఫుల్లర్ ఈ ఉద్యమాన్ని కర్కశంగా అణిచివేసినాడు. వందేమాతరం, సంధ్య, యుగాంతర్, ఉపాధ్యాయ పత్రికలను నిషేధించినవి. ఈ ఉద్యమంలో పాల్గొన్న తిలక్‌ను 1908లో అరెస్ట్ చేసి ఆరు సం.ల కఠిన కారాగార శిక్ష విధించినది. లాలా లజపతిరాయ్ దేశం నుండి బహిష్కరించబడ్డాడు. ప్రజా – ఒత్తిడికి తలొగ్గి ప్రభుత్వం చివరికి 1911 సం.లో లార్డ్ హార్డింజ్ బెంగాల్ విభజనను రద్దు చేసినాడు. ఈ విజయం జాతీయ నాయకులు బ్రిటిష్ వారి మీద సాధించిన మొదటి విజయం.

**2. హెూంరూల్ (స్వపరిపాలన) ఉద్యమం గురించి వ్రాయండి.**

జ. 1. 1914 కన్నా ముందు భారత రాజకీయాలు స్థబ్ధముగా ఉన్నాయి. దీనికి కారణం 1906 తిలక్ అరెస్ట్ కావటం, 1907 లో కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలటం.

2. కానీ 1914 సం.లో భారతదేశంలో ఒక్కసారిగా రాజకీయాలు వేడెక్కెనవి. దీనికి కారణం ఎ) జైలు నుండి తిలక్ విడుదల కావటం బి) మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం కావటం.

3. భారతదేశంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా హోం రూల్ అనే ఉద్యమాన్ని ప్రారంభించినది అనిబీసెంట్, బాలగంగధార్ తిలక్.
4. హోంరూల్ అంటే స్వపరిపాలన అని అర్థం. బ్రిటిష్ పరిపాలనలో ఉంటూ భారతదేశంలో స్వపరిపాలనను తీసుకురావడమే ఈ ఉద్యమ ముఖ్య లక్ష్యం.
5. ఈ భావనను అనిబీ సెంట్ ఐర్లాండ్ దేశం నుండి గ్రహించినది.
6. హోంరూల్ ఉద్యమం మొదట తిలక్ బొంబాయిలో (1916 ఏప్రిల్ 28) అనిబీసెంట్ సెప్టెంబర్ మద్రాసులో ప్రారంభించబడినది.
7. మహారాష్ట్ర కర్ణాటక, మధ్య భారత్ ప్రాంతాలలో తిలక్ ప్రచారాన్ని సాగించగా, అనిబీసెంట్స్ మద్రాసు మిగతా ప్రాంతాలలో ప్రచారం చేసినది.
8. తిలక్ మరాఠీ, కేసరి పత్రికల ద్వారా అనిబీసెంట్ "న్యూ ఇండియా, కామన్ వీల్" పత్రికల ద్వారా తమ భావాలను ప్రచారం చేసినారు. తిలక్ ఈ ఉద్యమంలో స్వపరిపాలనతో ముడిపడి ఉన్న భాషా ప్రయుక్త రాష్ట్రాల గురించి మాతృభాషలో విద్యాబోధనం గురించి ఉపన్యసించాడు.
9. అనిబీసెంట్ ఈ ఉద్యమంలో జాతీయ విద్యకు చాలా ప్రాధాన్యత ఇచ్చినది. ఈ లక్ష్యంతో మదనపల్లి, వారణాసి, అడయార్ మొదలగు చోట్ల విద్యా సంస్థను నెలకొల్పబడినది. వీరి ప్రచారం వలన ప్రజలు అపూర్వంగా ఉద్యమంలో పాల్గొనటముతో భయపడిన బ్రిటిష్ ప్రభుత్వం మొదట అనిబీసెంట్‌ను నిర్బందించినది.
10. తిలక్ దేశ ఉత్తర ప్రాంతంలో పర్యటించడాన్ని నిషేధించినది. ప్రజా ఆందోళనకు తలొగ్గిన ప్రభుత్వం అనిబీసెంట్‌ను ప్రభుత్వం విడుదల చేసినది.
11. అనిబీసెంట్ చేసిన సేవలకు గాను ఆమెను 1917 సం.లో జాతీయ కాంగ్రెసుకు వార్షిక సమావేశానికి అధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు. భారతదేశమునకు స్వాతంత్ర్యం అనంతరం ఆమెకు భారత ప్రభుత్వం ఆమెకు 'భారతరత్న' అవార్డుతో సత్కరించారు.

**3. 1909 మింటో-మార్లే చట్టంలోని నిబంధనలను తెలపండి.**

జ. **ఉపోద్ఘాతం :** వందేమాతరం ఉద్యమాన్ని అణచివేసే ప్రయత్నంలో భాగంగా హిందువులను, ముస్లిములను విభజించాలని బ్రిటిష్ ప్రభుత్వం భావించినది. దానిలో భాగంగా 1909 సం.లో బ్రిటిష్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంస్కరణలను "మింటో-మార్లే" సంస్కరణలు అంటారు. దీనినే 1909 కౌన్సిల్ చట్టం అంటారు. అప్పటి బ్రిటిష్ లార్డ్ మింటో, భారత కార్యదర్శి మార్లేల కృషి ఫలితంగా ఏర్పడిన సంస్కరణల చట్టం కాబట్టి దీనిని మింటో - మార్లే సంస్కరణలు అంటారు.

1. కేంద్ర శాసన సభ్యుల సంఖ్య 15 నుండి 60 కి పెంచబడినది. ఇందులో 28 ఉద్యోగుల కంటే ఎక్కువ ఉండరాదు. 5 గురిని గవర్నర్ జనరల్ నియమిస్తాడు. 27 మంది భూస్వాములు, వర్తకులు, సిక్కులు, ముస్లిములు.
2. రాష్ట్ర శాసనసభ యందు ప్రభుత్వమునకు మెజారిటీ విధానం అవలంభించలేదు. బెంగాల్, బొంబాయి, మద్రాస్ సభ్యుల సంఖ్య 50కి, పంజాబ్, అస్సాం, బర్మా రాష్ట్రాలలో 30 కి పెంచారు.

3. ఈ చట్టం ముస్లిములకు ప్రత్యేక నియోజకవర్గాలను కేటాయించినది. ఇది తరువాత దేశ విభజనకు దారితీసినది.
4. ప్రభుత్వ ఆదాయ వ్యయాలపై ప్రజాభ్యుదయ కార్యాలయాలపై చర్చలు జరిపి తీర్మాణాలు చేయు అధికారం శాసనభ కలిగి ఉంది.
5. ప్రజాప్రతినిధి కార్యాలయంలోకి ఒక భారతీయుణ్ణి మొదటిసారి తీసుకున్నది.
6. దేశ శ్రేయస్సు దృష్ట్యా ఏ సమస్యనైనా శాసనసభలో చర్చించే, విమర్శించే అధికోరం భారతీయులు పొందినారు.

**4. భారత జాతీయ కాంగ్రెస్ సమావేశం గురించి రాయండి.**

జ. 1885 లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన భారత జుతీయోద్యమ చరిత్రలో నూతన ఒరవడిని సృష్టించింది. దీని నిర్మాణం, ఉనికి అలన్ అక్టేనియన్ హ్యూమ్ చొరవతో జరిగింది. ఇతను ఒక విశ్రాంత ఇండియన్ సివిల్ సర్వీస్ ఉద్యోగి, భారతీయులకోసం ఈ సంస్థ ఏర్పాటు అవసరం గురించి చెపుతూ, 'ఏ.ఓ.హ్యూమ్' మన చర్యల వల్ల భారతీయులలో తీవ్రంగా అభివృద్ధి చెందుతున్న అసంతృప్తిని తొలగించడానికి మన భద్రతకు ఒక సంస్థ స్థాపన అత్యవసరం అన్నాడు. ఫలితంగా అఖిల భారత జాతీయకాంగ్రెస్ ఏర్పడింది.

అప్పటి భారత వైస్రాయ్ కూడా ఈ సంస్థ ఆవిర్భావంతో సన్నిహిత సంబంధం కలిగి ఉన్నాడు. అతను ఈ కాంగ్రెస్ ఇంగ్లాండ్‌లో ఘనత వహించిన సామ్రాజ్ఞికి ప్రతిపక్షంగా ఉండాలనుకున్నాడు. ఈ రెండు కారణాల ఫలితంగా 1885 లో భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన జరిగింది. దీని మొదటి సమావేశం బొంబాయిలో డబ్ల్యూ.సి. బెనర్జీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కేవలం 72 మంది సభ్యులు హాజరయ్యారు.

*****

అధ్యాయం **15**

# జాతీయ ఉద్యమం - మలి దశ

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. రౌలట్ చట్టం గురించి రాయండి.**

జ. 1919 మార్చి నెలలో రౌలట్ చట్టం చేయబడినది. దీని ప్రకారం ప్రభుత్వ వ్యతిరేకులను అనుమానం క్రింద ఎటువంటి విచారణ లేకుండా జైలు శిక్ష విధించు అధికారం ఈ చట్టం వల్ల ప్రభుత్వానికి లభించినది. అహిసాయుత ఆందోళన ద్వారా ఈ చట్టమును వ్యతిరేకించవలసినదిగా గాంధీ ప్రజలకు పిలుపునిచ్చాడు. దేశవ్యాప్తంగా సమ్మెలు, ప్రదర్శనల రూపంలో ఉద్యమం ప్రభలినది.

**2. రౌండ్ టేబుల్ సమావేశాలు గురించి వివరించండి.**

జ. భావి భారత రాజ్యాంగాలను చర్చించేందుకు రౌండ్ టేబుల్ సమావేశం జరపాలని సైమన్ కమీషన్ సలహా ఇచ్చినది. 1930 లో మొదట రౌండ్ టేబుల్ సమావేశం లండన్‌లో జరిగినది. దీనిని కాంగ్రెస్ తరపున హాజరు బహిష్కరించినది. గాంధీజీ ఒడంబడిక ప్రకారం రెండవ రౌండ్ టేబుల్ సమావేశానికి కాంగ్రెస్ తరపున హాజరు అయ్యాడు. ముస్లిం లీగ్ తరపున జిన్నా హాజరు అయ్యాడు. మూడవ రౌండ్ టేబుల్ (1932) సమావేశానికి ఎవరు హాజరు కాలేదు. ఈ సమావేశాలు ఎవరికి సంతృప్తిని కలిగించలేదు. మూడు రౌండ్ టేబుల్ సమావేశములకు హాజరు అయిన ఒకే ఒక వ్యక్తి అంబేద్కర్.

**3. చంపారన్ సత్యాగ్రహం**

జ. 1917 గాంధీ బ్రిటిష్ వారు ఏర్పాటు చేసిన నీలిమందు పంటలకు, ఫ్యాక్టరీలకు వ్యతిరేకంగా చంపారన్‌లో వ్యవసాయదారులతో కలిసి సత్యాగ్రహం చేశాడు. దీనినే చరిత్రలో చంపారన్ సత్యాగ్రహం అని పిలుస్తారు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. ఖిలాఫత్ ఉద్యమం గురించి వివరించండి.**

జ. 1. మొదటి ప్రపంచ యుద్ధంలో విజయం సాధించిన బ్రిటన్ టర్కీ సుల్తాన్‌కు ఉన్న ఖలీఫా అనే బిరుదును రద్దు చేసినది.

2. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా భారతదేశంలో ఉన్న ముస్లింములు ఆంగ్ల ప్రభుత్వమునకు వ్యతిరేకంగా ఉద్యమం నడిపినారు. ఈ ఉద్యమానికే ఖిలాఫత్ ఉద్యమం అంటారు.

3. ఖిలాఫత్ ఉద్యమానికి నాయకులు "మహమద్ అలీ", "షౌకత్ అలీ" అనే అన్నదమ్ములు నాయకత్వం వహించినారు.
4. ఖిలాఫత్ కమిటీని 1919 అక్టోబర్‌లో అబుల్ కలామ్ ఆజాద్, హ్రజత్ మే్రహోన్ని, హకీం అజ్మల్ ఖాన్‌లు ఏర్పాటు చేసినారు. దీని మొదటి సమావేశం బొంబాయిలో జరిగినది.
5. అనిబీసెంట్ కోరిక మేరకు గాంధీజీ ఖిలాఫత్ ఉద్యమానికి నాయకత్వం వహించినాడు.
6. 1920 మార్చి 1 ఖిలాఫత్ దినోత్సవం జరుపబడినది. ఈ కమిటీ కోరిక మేరకు 1920 ఆగస్టు 1న అఖిల భారత్ జాతీయ హర్తాళ్ నిర్వహించినారు. ఈ హర్తాళ్‌లో మొదట గాంధీ పాల్గొని అధ్యక్షత వహించినాడు.
7. ఇదే సమయంలో గాంధీజీ నాయకత్వంలో సహాయ నిరాకరణోద్యమం ప్రారంభమైనది. ఈ ఉద్యమానికి ఖిలాఫత్ కమిటీ కూడా మద్ధతు పలికినది. హిందువులు, ముస్లిములు కలిసి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉద్యమించారు.
8. 1922 ఫిబ్రవరి 12 న గాంధీజీ సహాయ నిరాకరణోద్యమంను నిలుపుదల చేయడంతో ముస్లిములు తమను నట్టేట గాంధీజీ ముంచాడు అని ఖిలాఫత్ కమిటీ భావించినది. అప్పటి నుంచి జాతీయ కాంగ్రెస్‌కు ముస్లిములు దూరం కావడం ప్రారంభమైనది. చివరికి ఖిలాఫత్ ఉద్యమం కూడా నిలిచిపోయింది. బ్రిటన్ ఖలీఫా పీఠాన్ని పునరుద్ధరించలేదు.

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. భారత స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ పాత్రను అంచనా వేయండి.**

జ. భారత జాతీయోద్యమ చరిత్రలో నిర్వహించిన పాత్ర అద్వితీయమైనది. 1919 నుంచి 1947 వరకు గల కాలాన్ని "గాంధీయుగం" అని పిలుస్తారు. సత్యాన్ని సాధించడానికి అహింసే ఆయుధంగా చేసే ప్రతిఘటననే సత్యాగ్రహం అన్నాడు గాంధీజీ. బాధలను సంతోషంగా స్వీకరిస్తూ ఎదుటివారిని మార్చడమే సత్యాగ్రహం లక్ష్యం. సత్యాగ్రహి చెడుకు వ్యతిరేకి. కాని చెడు చేసిన వానికి వ్యతిరేకి కాదని ప్రకటించాడు. సత్యాగ్రహం అనే ఆయుధంతో శక్తివంతమైన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించాడు.

**చంపారన్ సత్యాగ్రహం :** దక్షిణాఫ్రికాలో స్థిరపడ్డ ఆసియా ఖండ ప్రజల హక్కుల కోసం గాంధీ తన మానసపుత్రికలైన "అహింస, సత్యాగ్రహం" అనే ఆయుధాలను ఉపయోగించి విజయం సాధించాడు. 1915లో భారత్ తిరుగొచ్చిన గాంధీ తన మొదటి సత్యాగ్రహ ఉద్యమాన్ని బీహార్ రాష్ట్రంలోని చంపారన్‌లోని నీలిమందు తోటల్లో పనిచేసే రైతుల పక్షాన నిలబడి విజయం సాధించాడు.

**అహ్మదాబాద్, ఖేడా సత్యాగ్రహం :** గాంధీ అహ్మదాబాద్ మిల్లు కార్మికుల సమ్మెలో పాల్గొని వారి వేతనాలను 35 శాతం పెంచాలని డిమాండ్ చేస్తూ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించటంతో మిల్లు యాజమాన్యం దిగివచ్చి వారి డిమాండ్లకు అంగీకరించింది. ప్రభుత్వం రైతుల భూమి శిస్తును రద్దు చేసింది.

**రౌలట్ సత్యాగ్రహం :** ఉవ్వెత్తున ఎగసిపడుతున్న జాతీయోద్యమాన్ని అణచివేయాలనే ఉద్దేశంతో బ్రిటిష్ ప్రభుత్వం 1919 సంవత్సరంలో రౌలట్ చట్టం అనే సైనిక చట్టాన్ని చేసింది. గాంధీ 1919 ఏప్రిల్ 6 న ఈ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమానికి పిలుపు ఇచ్చాడు.

**జలియన్ వాలాబాగ్ మారణకాండ :** రౌలట్ చట్ట వ్యతిరేఖ ఉద్యమంలో భాగంగా జరిగిన జలియన్ వాలాబాగ్ మారణకాండ ఒకటి. ఈ మారణకాండకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ప్రజలు తమ నిరసనలు తెలియజేయడంతో బ్రిటిష్ ప్రభుత్వం విచారణకు హంటర్ కమీషన్ నియమించింది.

**ఖిలాఫత్ ఉద్యమం :** మొదటి ప్రపంచయుద్ధ కాలంలో బ్రిటిష్ వారు టర్కీని ఆక్రమించి ఖలీఫా పీఠాన్ని రద్దు చేశారు. దీనికి నిరసనగా భారతీయ ముస్లిం నాయకులైన మహమ్మద్అలీ, షౌకత్ అలీ, మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ల ఖలీఫా పీఠాన్ని తిరిగి పునరుద్ధరించాలని దేశవ్యాప్తంగా ఖిలాఫత్ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమానికి గాంధీ నాయకత్వంలోని జాతీయ కాంగ్రెస్ తన సంపూర్ణ మద్దతును ప్రకటించడంతో హిందూ ముస్లింల మధ్య ఐక్యత బలపడినట్లయింది.

**సహాయ నిరాకరణ ఉద్యమం :** స్వరాజ్యమే అంతిమ లక్ష్యంగా గాంధీజీ భావించి శాంతి, అహింసా మార్గాల ద్వారా సహాయ నిరాకరణ ఉద్యమానికి రూపకల్పన చేశాడు. 1920 లో జరిగిన కలకత్తా, నాగపూర్ సమావేశాల్లో గాంధీ రూపొందించిన చారిత్రాత్మక తీర్మానాన్ని కాంగ్రెస్ ఆమోదించింది. బహిష్కరణ, నిర్మాణాత్మక కార్యక్రమాల ద్వారా ఉద్యమం దేశవ్యాప్తమైంది. చౌరీచౌరా గ్రామంలో జరిగిన హింసాత్మక సంఘటన వలన గాంధీ ఉద్యమాన్ని నిలిపివేసాడు.

**శాసనోల్లంఘన ఉద్యమం :** జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతన 1929 డిసెంబర్‌ను లాహోర్‌లో జరిగిన సమావేశంలో సంపూర్ణ స్వరాజ్యమే అంతిమ లక్ష్యంగా జాతీయ కాంగ్రెస్ ప్రకటించింది. శాసనోల్లంఘన కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించింది. అందులో భాగంగా గాంధీజీ 1930 మార్చి 12 న తన సహచరులతో కలిసి గుజరాత్‌లోని సబర్మతి ఆశ్రమం నుండి "దండి" గ్రామం చేరుకొని బ్రిటిష్ చట్టాలను ఉల్లంఘించి ఏప్రిల్ 6న ఉప్పు తయారు చేశారు. దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో భాగస్వాములయ్యారు. గాంధీ-ఇర్విన్ ఒడంబడిక ప్రకారం గాంధీ లండన్‌లో జరిగే రెండవ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైనప్పటికి ఈ సమావేశం ఎలాంటి ఫలితానివ్వలేదు.

**పూనా ఒడంబడిక :** రౌండ్ టేబుల్ సమావేశాల అనంతరం బ్రిటిష్ ప్రధాన రామ్సేమెక్‌డోనాల్డ్ అణగారిన వర్గాలకు ప్రత్యేక నియోజకవర్గాలను కేటాయిస్తూ "కమ్యూనల్ అవార్డు"ను ప్రకటించడంతో గాంధీ అణగారిన కులాలను హిందూయిజం నుంచి వేరు చేయడానికే ఈ ప్రకటన చేశారని ఆమరణ నిరాహారదీక్షకు దిగాడు. తిరిగి సాధారణ నియోజకవర్గాలుగా ఏర్పడేవరకు తన దీక్షను విరమించనని ప్రకటించినప్పటికి జాతీయ కాంగ్రెస్ విజ్ఞప్తి మేరకు గాంధీ, అంబేద్కర్‌ల మధ్య చర్చలు జరిగి ఇద్దరి మధ్య 1932లో పూనా ఒడంబడిక కుదిరింది. పూనాఒడంబడిక ప్రకారం అణగారిన వర్గాలకు 18 శాతం స్థానాలను కేటాయిస్తారు.

పూనాలో కాంగ్రెస్ నాయకులు అనధికారికంగా సమావేశమై శాసనోల్లంఘన ఉద్యమాన్ని నిలిపివేయాలని నిర్ణయించారు. అందుకు బదులుగా వ్యక్తిగత శాసనోల్లంఘన చేపట్టాలని నిశ్చయించారు.

**2. భారత జాతీయోద్యమంలో సుభాష్ చంద్రబోస్ పాత్రను అంచనా వేయండి.**

జ. భారత జాతీయోద్యమ చరిత్రలో ప్రముఖ స్థానాన్ని పొందిన దేశభక్తుడు సుభాష్ చంద్రబోస్. ఇతని జన్మస్థలం కటక్. విద్యార్థి దశలోనే తిరుగుబాటు తత్త్వం, చదువులో చురుకుదనం కలిగి ఉండేవాడు. I.C.S. పరీక్షల్లో నాలుగో స్థానం సంపాదించి సివిల్ సర్వెంట్‌గా జీవితాన్ని ప్రారంభించాడు. జలియన్ వాలాబాగ్ మారణాకాండకు చలించిపోయి గాంధీజీ ప్రారంభించిన సహాయ నిరాకరణ ఉద్యమానికి ఉత్తేజితుడై శిక్షణలో ఉండగానే అత్యున్నత

I.C.S. ఉద్యోగానికి రాజీనామా చేసి స్వాతంత్రోద్యమ పోరాటంలో పాల్గొని దేశబంధు చిత్తరంజన్‌దాస్‌కు నమ్మకమైన అనుచరుడు అయ్యాడు. నెహ్రూ సమర్థించిన డోమినియన్ స్టేటస్‌కు వ్యతిరేకంగా సంపూర్ణ స్వరాజ్యమే లక్ష్యం అని వాదించాడు. తీవ్రవాద కార్యకలాపాలతో సంబంధం ఉందన్న కారణంగా జైలు జీవితం గడిపాడు. యువ, అతివాదనేతగా చంద్రబోస్ పేరొందాడు. 1938 హరిపూర్, 1939 త్రిపుర జాతీయ కొంగ్రెస్ సమావేశాలకు అధ్యక్షుడయ్యాడు. త్రిపుర జాతీయ కాంగ్రెస్‌లో అధ్యక్షుడిగా దాక్టర్ పట్టాభిసీతారామయ్యను బోస్ ఓడించటం విశేషం.

సుభాష్‌చంద్రబోస్‌కు గాంధీతో కలిగిన అభిప్రాయ భేదాలవల్ల జాతీయకాంగ్రెస్ నుండి వైదొలగి ఫార్వర్డ్‌బ్లాక్ అనే కొత్త పార్టీని స్థాపించాడు. బోస్ "శత్రువు మనకు మిత్రుడు" అనే ఆలోచనతో బ్రిటన్‌కు శత్రుదేశాలైన జపాన్, జర్మనీలతో చేతులు కలపాలని ఆశించాడు. అందువల్ల బ్రిటిష్ ప్రభుత్వం అతనికి గృహనిర్బంధం విధించింది. తప్పించుకొని పారిపోయి జపాన్‌కు చేరుకున్నాడు. యుద్ధ సమయంలో పట్టుబడిన భారతీయ యుద్ధ ఖైదీలతో సైన్యాన్ని రూపొందించాడు. ఆ సైన్యానికే "ఆజాద్ హింద్ ఫౌజ్" అని పేరు. వారి నినాదం "ఛలో ఢిల్లీ". నాటి నుండి బోస్‌ను "నేతాజీ"గా పిలిచేవారు. ఆజాద్ హింద్ ఫౌజ్ సైన్యం అనేక ప్రాంతాలను ఆక్రమించింది. కాని విపరీతమైన ప్రకృతి వైపరీత్యాలు, ఆహార పదార్థాల సరఫరా సరిగ్గా జరగని కారణంగా ఈ సైన్య గమనం ఆగిపోయింది. 1945 నాటికి బ్రిటిష్ ప్రభుత్వం ఆజాద్ హిందూఫౌజ్ దళాన్ని ఓడించింది. 1945 సం.లో జరిగిన విమాన ప్రమాదంలో సుభాష్‌చంద్రబోస్ మరణించాడు అనే వార్తను జపాన్ ప్రకటించింది. అతడు విజయం సాధించకపోయినప్పటికి అతని ధైర్యసాహసాలు, దేశభక్తి, క్రమశిక్షణ, కార్యదీక్ష తరతరాలకు భారతీయులకు ఆదర్శప్రాయం. భారత స్వాంతంత్రోద్యమంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ నడిపించిన ఉద్యమం ఒక వీరగాథ. నేతాజీ సుభాష్‌చంద్రబోస్, అతని అనుచరుల ధీరోదాత్తతతో ఉత్తేజితులైన దేశ ప్రజలు బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఏకమయ్యారు.

**3. 1920-1922 లో జరిగిన సహాయ నిరాకరణ ఉద్యమాన్ని వివరించండి.**

జ. రౌలత్ చట్ట వ్యతిరేక ఉద్యమంలో భాగంగా జరిగిన జలియన్ వాలాబాగ్ మారణకాండను సమర్థిస్తూ హంటర్ కమీషన్ బ్రిటిష్ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వటం, మరణకాండకు ప్రధాన కారకుడైన లెఫ్టినెంట్ గవర్నర్ ఓ. డయ్యర్ చర్యకు బ్రిటిష్ ప్రజలు సంతోషించి అతనికి సన్మానం చేయటం మొదలగు సంఘటనలు "సహాయ నిరాకరణ" ఉద్యమానికి బీజం వేశాయి. "ఈ సైతాను ప్రభుత్వానికి ఏ రూపంలోనైనా సహాయ పడటం పాపం" అని భావించిన గాంధీజీ స్వరాజ్యమే అంతిమ లక్ష్యంగా ప్రజామద్దతుతో శాంతి, అహింసా పద్ధతుల ద్వారా బ్రిటిష్ ప్రభుత్వానికి. వ్యతిరేకంగా సహాయ నిరాకరణ ఉద్యమ తీర్మానాన్ని రూపొందించాడు. ఈ చారిత్రాత్మక తీర్మానాన్ని 1920 లో జరిగిన కలకత్తా, నాగపూర్ సమావేశాల్లో జాతీయ కాంగ్రెస్ ఆమోదించింది. బ్రిటిష్ ప్రభుత్వానికి భారతీయులు అహింసాయుతంగా అన్ని రంగాలలో సహాయాన్ని నిరాకరిస్తే దేశానికి సంవత్సర కాలంలో స్వరాజ్యం సిద్ధిస్తుందని గాంధీ ఆశించాడు.

సహాయ నిరాకరణ ఉద్యమంలో రెండు భాగాలున్నాయి. ఎ) బహిష్కరణ కార్యక్రమాలు బి) నిర్మాణాత్మక కార్యక్రమాలు.

ఎ) **బహిష్కరణ కార్యక్రమాలు :** సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా దేశవ్యాప్తంగా ప్రజలు బహిష్కరణ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

1. ప్రభుత్వ ఉద్యోగాలకు రాజీనామా చేయడం.
2. ప్రభుత్వ న్యాయస్థానాలను బహిష్కరించడం.
3. విద్యార్థులు ప్రభుత్వ విద్యాలయాలను బహిష్కరించడం.
4. విదేశీ వస్తువులను బహిష్కరించడం.
5. బ్రిటిష్ ప్రభుత్వం ఇచ్చిన బిరుదులు, పదవులను త్యజించడం.
6. బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పాటు చేసే సన్మానాలను బహిష్కరించడం.
7. ఎన్నికలను బహిష్కరించడం.
8. యువరాజు (ఇంగ్లాండ్‌దేశపు) పర్యటనను బహిష్కరించడం మొదలగునవి.

బి) **నిర్మాణాత్మక కార్యక్రమాలు :** ఉద్యమంలో భాగంగా దేశవ్యాప్తంగా నిర్మాణాత్మక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అవి

1. జాతీయ విద్యాలయాలను స్థాపించటం.
2. హిందూ-ముస్లిం ఐక్యత కోసం జాతీయ నిధి ఏర్పాటు.
3. అస్పృష్యతను నిర్మూలించుట.
4. మద్యపాన నిషేదానికి అనుకూలంగా ఉద్యమం నడపటం.
5. తిలక్ స్మారకనిధికి విరాళాలు వసూలు చేయటం.

సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా గాంధీజీ పిలుపుమేరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎందరో బీహార్, కాశీ విద్యాపీఠ్, జామియామిలియా ఇస్లామియా వంటి జాతీయవాద విద్యా సంస్థల్లో చేరారు. మోతీలాల్ నెహ్రు, రాజేంద్రప్రసాద్, సర్దార్ వల్లభాయ్‌పటేల్, టంగుటూరి ప్రకాశం, రాజగోపాలాచారి మొదలగువారు ఎందరో తమ న్యాయవాద వృత్తులను బహిష్కరించారు. చీరాల-పేరాల పన్నుల నిరాకరణోద్యమాన్ని విజయవంతం చేశారు. మిడ్నాపూర్‌లో రైతులు బ్రిటీష్ ప్రభుత్వానికి పన్నులను చెల్లించలేదు.

అస్సాం తేయాకు తోటల్లోని కార్మికులు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. స్వదేశీ చర్ఖాలు జాతీయ ప్రతీకలుగా మారాయి. వేల్స్ యువరాజు పర్యటనను దేశంలో పలుచోట్ల బహిష్కరించారు. విజయవాడలో స్థానిక ప్రభుత్వాలు ఏర్పాటు చేసుకున్నారు. చోటనాగపూర్‌లో ఆదివాసీలు చౌకీదారు పన్నును చెల్లించడం నిలిపివేశారు.

ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న ఉద్యమాన్ని బ్రిటిష్ ప్రభుత్వం అణిచివేసేందుకు జాతీయనాకులను జైళ్ళలో పెట్టింది. సమావేశాలను, ర్యాలీలను నిషేధించింది. ప్రజలను సామూహిక అరెస్టులు చేసింది. కాంగ్రెస్, ఖిలాఫత్ సంస్థలను చట్టవ్యతిరేక సంస్థలుగా ప్రకటించింది. కాని ప్రజలు జైళ్ళను ప్రార్ధనా మందిరాలుగా భావించటంతో వారికి జైళ్ళన్న అరెస్టులన్నా భయం పోయింది. చౌరీచౌరా అనే గ్రామంలో 1922 హింసాత్మక సంఘటన జరిగి 22 మంది పోలీసులు సజీవ దహనం కావడంతో గాంధీజీ అర్ధాంతరంగా సహాయనిరాకరణ ఉద్యమాన్ని నిలిపివేశాడు. సహాయ నిరాకరణకు బదులుగా నిర్మాణాత్మక కార్యక్రమాలను చేపట్టాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటి నిర్ణయించింది.

*****